జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

కృష్ణ | శుక్రవారం 30 జనవరి 2026 | సంపుటి : 01 | సంచిక : 6 | పేజీలు : 12 | వెల : 4/- | PRGI No. APTEL/26/A0119,

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్నిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528

## విజయసాయి రెడ్డి సలహా పాటిస్తే

# జగన్‌కే మంచిది

మగవారి అందాల గురించి మాట్లాడే జగన్ మాపై విమర్శలు చేయడమా?

మంత్రి వాసంశెట్టి సుభాష్

ఆడవేషంలో ఉన్న మగ కళాకారుడితో డాన్స్ చేస్తే జైల్లో పెడతారా అని జగన్‌పై మంత్రి సుభాష్ ఫైర్

చీకటి గది నుంచి బయటకొచ్చి వాస్తవాలు తెలుసుకోవాలని జగన్‌కు హితవు

బడుగు వర్గాల నేతలను వాడు, వీడు అనడంపై తీవ్ర అభ్యంతరం

వచ్చే ఏడాది సంక్రాంతి సంబరాలు మరింత ఘనంగా చేసి చూపిస్తామని సవాల్



**అమరావతి**

ఏపీ కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ వైసీపీ అధినేత జగన్ పై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ఒక కళాకారుడితో కలిసి తాను డాన్స్ చేస్తే జైల్లో వేస్తానని జగన్ వ్యాఖ్యానించడం దుర్మార్గమని, అసలు ఆయనకు ఆడ, మగ తేడా కూడా తెలియకపోవడం హాస్యాస్పదమని ఎద్దేవా చేశారు. మగవారి అందాల గురించి మాట్లాడే జగన్, మంత్రులపై - మిగతా3లో



## ఈయూ ఒప్పందంతో

# లక్ష్యాలు సాకారం

- కొత్తగా తెరుచుకుంటున్న అంతర్జాతీయ మార్కెట్లను అందిపుచ్చుకోవాలని దేశీయ తయారీదారులకు పిలుపు
- రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము చేసిన ప్రసంగంపై ప్రధాని హర్షం
- అది కేవలం అధికారిక ప్రసంగం మాత్రమే కాదు
- 140 కోట్ల భారతీయుల నమ్మకానికి, సామర్థ్యానికి ముఖ్యంగా యువత ఆకాంక్షలకు అద్దం పడుతోంది
- ప్రధానమంత్రి నరేంద్ర మోదీ

## ఏపీ బెంచ్‌మార్క్‌గా

# ప్రాజెక్టుల అమలు

- ఏపీలో 2 లేన్ల జాతీయ రహదారులను 4 లేన్లుగా మార్చండి
- సీఎం చంద్రబాబు ఆదేశం
- ఏపీలో జాతీయ రహదారుల ప్రాజెక్టులపై సీఎం చంద్రబాబు సమీక్ష
- రోడ్ నెట్‌వర్క్ విస్తరణ, రోడ్ డెన్సిటీ పెంపుపై కీలక చర్చ
- 2-లేన్ల రహదారులను 4-లేన్లుగా మార్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచన



**అమరావతి**

రాష్ట్రంలో రోడ్ నెట్‌వర్క్‌ను మరింత బలోపేతం చేయడంపై ప్రభుత్వం దృష్టి సారించింది. ఇందులో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు అమరావతిలోని తన క్యాంప్ కార్యాలయంలో జాతీయ రహదారుల ప్రాజెక్టులపై ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ప్రస్తుతం 2 లేన్లుగా ఉన్న జాతీయ రహదారులను 4 లేన్లుగా విస్తరించేందుకు తక్షణమే ప్రణాళికలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో రాష్ట్రంలో జాతీయ రహదారుల నెట్‌వర్క్ విస్తరణ, రాష్ట్ర రహదారుల అభివృద్ధి, రోడ్ డెన్సిటీ పెంపుదల వంటి కీలక అంశాలపై చర్చించారు. - మిగతా3లో



# 'దాదా'కు కన్నీటి వీడ్కోలు

- అశ్రునయనాల మధ్య అజిత్ పవార్ అంత్యక్రియలు
- తమ అభిమాన నేత దాదాకు తుది వీడ్కోలు పలికేందుకు వేలాది మంది అంత్యక్రియలు జరిగే ప్రాంతానికి తరలివచ్చారు
- మరఠ్వాడా నలుమూలల నుంచి వచ్చిన ప్రజలతో విద్యా ప్రతిష్ఠాన్ పరిసరాలు కిక్కిరిసిపోయాయి.

## జగన్‌కు దమ్ముంటే 11వ తేదీన అసెంబ్లీకి

# 11మంది సభ్యులతో రావాలి



- మంత్రి కొల్లు రవీంద్ర సవాల్
- తిరుమల లడ్డూ నెయ్యిలో కల్తీ జరిగిందన్న మంత్రి కొల్లు రవీంద్ర
- ఈ అంశంపై చర్చకు అసెంబ్లీకి రావాలని జగన్‌కు సవాల్
- నిబంధనలు సడలించి పాలు లేని నెయ్యిని కొనుగోలు చేశారని ఆరోపణ
- నెయ్యిలో జంతు కొవ్వు అవశేషాలు, రసాయనాలు ఉన్నాయని వెల్లడి

**తిరుమల**

తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీకి వాడే నెయ్యి విషయంలో గత వైసీపీ ప్రభుత్వం భారీ అక్రమాలకు పాల్పడిందని రాష్ట్ర ఎక్సైజ్, గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ధ్వజమెత్తారు. కల్తీ నెయ్యి అంశంపై చర్చించేందుకు దమ్ము, ధైర్యం ఉంటే ఈ నెల 11న జరిగే అసెంబ్లీ సమావేశాలకు 11 మంది సభ్యులతో రావాలని వైసీపీ అధినేత జగన్ కు సవాల్ విసిరారు. ఇవాళ అమరావతిలో మీడియాతో మాట్లాడిన కొల్లు రవీంద్ర, జగన్ ఐదేళ్ల పాలనలో శ్రీవారి ప్రసాదాన్ని కూడా కల్తీ చేసే అపవిత్ర కార్యానికి తెరలేపారని తీవ్రంగా విమర్శించారు. కేవలం దోపిడీ - మిగతా3లో

## రసాయనాలతో తిరుమల లడ్డూ..

# అసెంబ్లీలో చర్చిద్దాం

- ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కీలక వ్యాఖ్యలు
- రసాయనాలతో లడ్డూ చేసి భక్తుల మనోభావాలను దెబ్బతీశారు
- భక్తుల ఆరోగ్యాన్ని దెబ్బతీసిన వైకాపా అరాచకాలను ప్రజలకు చెబుదాం
- రాష్ట్రాభివృద్ధి, ప్రజా క్షేమమే ధ్యేయంగా బడ్జెట్ సమావేశాల్లో పాల్గొనాలి



**అమరావతి**

జనసేన ఎమ్మెల్యేలతో సమావేశంలో ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కీలక వ్యాఖ్యలు చేశారు. గత పాలకులు నెయ్యే లేకుండా రసాయనాల మిశ్రమాన్ని తిరుమలకు సరఫరా చేశారని పవన్ వ్యాఖ్యానించారు. రసాయనాలతో లడ్డూ చేసి భక్తుల మనోభావాలను దెబ్బతీశారని చెప్పారు. భక్తుల ఆరోగ్యాన్ని దెబ్బతీసిన వైకాపా అరాచకాలను ప్రజలకు చెబుదామన్నారు. శ్రీవారి లడ్డూ కల్తీ వ్యవహారంపై శాసనసభలో చర్చిద్దామని తెలిపారు. రాష్ట్రాభివృద్ధి, ప్రజా క్షేమమే ధ్యేయంగా బడ్జెట్ సమావేశాల్లో పాల్గొనాలని సూచించారు.

**రైల్వేకోడూరు ఎమ్మెల్యే వ్యవహారంపై..**

రైల్వేకోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్‌పై వచ్చిన ఆరోపణలపై సమావేశంలో చర్చ జరిగింది. త్రిసభ్య కమిటీ విచారణకు వచ్చి అరవ శ్రీధర్ వివరణ ఇవ్వాలని శాసన సభ్యులు తెలిపారు. కమిటీ నివేదిక ప్రకారం పవన్ కల్యాణ్ చర్యలు తీసుకోవాలని చెప్పారు. అభివృద్ధిని చూసి ఓర్వలేకే జనసేన లక్ష్యంగా వైకాపా తప్పుడు ప్రచారం చేయిస్తోందని పవన్ దృష్టికి సభ్యులు తీసుకెళ్లారు.



# మహారాష్ట్ర డిప్యూటీ సీఎంగా పవార్ భార్య

- ఎన్సీపీ కొత్త బాస్ ఆయనేనా..!
- 'సునేత్రను రాష్ట్ర మంత్రివర్గంలోకి తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు
- అజిత్ దాదా వారసత్వాన్ని కొనసాగించేందుకు సునేత్రనే సరైన వ్యక్తి
- రాబోయే మహారాష్ట్ర మున్సిపల్ ఎన్నికల్లో కలిసి పోటీ చేసేలా ఎన్సీపీ(ఎస్పీ)తో అజిత్ పవార్ సంప్రదింపులు

## గతంలో అధికారం ఇస్తే ఏం చేశారు జగన్?

ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

అధికారం కోసమే జగన్ పాట్లు.. గతంలో అధికారం ఇస్తే ఏం చేశారు

మహాత్మాగాంధీ ఉపాధి హామీ చట్టం పరిరక్షణ లక్ష్యంతో రాష్ట్రవ్యాప్తంగా ఫిబ్రవరి 2 నుంచి యాత్ర చేపట్టనున్నట్లు షర్మిల వెల్లడి



# మౌలిక సదుపాయాల్లో దూసుకెళుతున్న భారత్

- ఆర్థిక సర్వే 2026లో కీలక విషయాలు
- మౌలిక రంగంలో భారత్ దూకుడును వెల్లడించిన ఆర్థిక సర్వే 2025-26
- పదేళ్లలో మూడు రెట్లు పెరిగిన పునరుత్పాదక ఇంధన సామర్థ్యం
- 2014 నుంచి రెట్టింపునకు పైగా పెరిగిన విమానాశ్రయాల సంఖ్య
- జాతీయ రహదారుల నెట్‌వర్క్‌లో 60 శాతం వృద్ధి
- ప్రభుత్వ మూలధన వ్యయం 4.2 రెట్లు పెరిగిందని వెల్లడి



# పీలా బ్రదర్స్ పొలిటికల్ వార్



**విశాఖపట్టణం :** ఉమ్మడి విశాఖ జిల్లాలో పీలా ఫ్యామిలీ టీడీపీకి నమ్మిన బంటు వంటిది. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి టీడీపీనే నమ్ముకుని రాజకీయాల్లో చక్రం తిప్పుతున్నారు. పీలా మహలక్ష్మీ నాయుడు దగ్గరి నుంచి టీడీపీ అధిష్టానం కూడా ఆ ఫ్యామిలీకి చాలా ఇంపార్టెన్స్ ఇస్తూ వస్తోంది. విశాఖ జిల్లాలో గవర సామాజికవర్గం నుంచి అత్యంత బలమైన నాయకత్వంగా ఉన్నారు పీలా ఫ్యామిలీ. మహలక్ష్మీ నాయుడు తర్వాత ఆయన కుమారులు రాజకీయాల్లోకి వచ్చారు. వ్యాపార వ్యవహారాలు సాగిస్తూ పాలిటిక్స్‌లో యాక్టీవ్‌గా ఉంటున్నారు. పీలా శ్రీనివాసరావు ప్రస్తుతం గ్రేటర్ విశాఖ కార్పొరేషన్ మేయర్‌గా ఉన్నారు. పీలా గోవింద్ అనకాపల్లి ఎమ్మెల్యేగా గతంలో పని చేసి ప్రస్తుతం అర్బన్ ఫైనాన్స్, ఇన్ ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ పోస్ట్‌లో కొనసాగుతున్నారు.అయితే విశాఖ పాలిటిక్స్‌లో పీలా బ్రదర్స్ ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారిపోయారు. క్యాడర్ మీద, కిందిస్థాయి నేతలపై చిర్రుబుర్రులాడుతూ..పెద్ద పెద్ద బహిరంగ వేదికలపై రచ్చ చేస్తూ టాక్ ఆఫ్ ది కాంట్రవర్సీగా ఉంటున్నారట. ఈ మధ్యే హోంమంత్రి అనిత అనకాపల్లి జిల్లాలో పర్యటించారు. ఆమె తిరుగు ప్రయాణమైన సమయంలో తన అనుచరులుతో కలిసి అనితతో మాట్లాడేందుకు పీలా గోవింద్ ప్రయత్నాలు చేశారు. అయితే తన బిజీ షెడ్యూల్ కారణంగా పీలా గోవింద్‌ను గమనించకుండా హోంమంత్రి కారెక్కి వెళ్లిపోయారుతాను పిలిచినా సరే కనీసం ఖాతరు చేయకుండా కారెక్కి వెళ్లిపోవడమేంటని పీలా గోవింద్ హోంమంత్రి అనితకు నేరుగా ఫోన్ కాల్ చేశారు. తన క్యాడర్ ముందు స్పీకర్ పెట్టి మాట్లాడారు. తాను మాజీ ఎమ్మెల్యేనని, లెక్క చేయకుండా వెళ్లిపోవడం ఏంటని రుసరుసలాడారు. దీంతో అనిత పరిస్థితిని వివరించి సర్ది చెప్పుకోవాల్సి వచ్చింది. తన అనుచరుల ముందు తనకు అవమానం జరిగిందంటూ పీలా గోవింద్ నానా యాగీ చేయడం చర్చనీయాంశంగా మారింది.ఇగో విషయంలో సోదరుడు పీలా గోవింద్‌కు తానేం తక్కువ కాదంటూ మేయర్ పీలా శ్రీనివాసరావు కూడా రెచ్చిపోయారు. విశాఖ ఉత్సవ్ ప్రారంభోత్సవ వేడుకలకు రాష్ట్ర మంత్రులు, జిల్లా ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. అయితే ప్రారంభోత్సవ సమయంలో వేదికపై సీట్ల సర్దుబాటులో భాగంగా కలెక్టర్ హరేందిర ప్రసాద్..జోక్యం చేసుకుని మేయర్ పీలా శ్రీనివాసరావును మరో చోటకు మారాలని సూచించారు. అంతే వెంటనే మేయర్ ఒంటికాలిపై లేచి కలెక్టర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు.గ్రేటర్ విశాఖ కార్పొరేషన్ మేయర్ అంటే కనీసం గౌరవం లేదా.? నన్నే సీటు మారమంటారా.? ప్రొటోకాల్ తెలియదా.? నీ సంగతి చూస్తా అంటూ వార్నింగ్ ఇచ్చారు. కలెక్టర్ సర్ది చెప్పబోయినా సరే పీలా శ్రీనివాసారవు ఏమాత్రం పట్టించుకోలేదు. వేదికపై నుంచి కిందకు వెళ్లిపోయారు. ఉత్సవ్ ఓపెనింగ్‌కు వచ్చిన ప్రజలు, అటు ప్రజాప్రతినిధులు మేయర్ గారి దూకుడును చూసి విస్తుపోయారట.పీలా సోదరులు ఇలా చిందులేయడం ఇదేం కొత్త కాదంట. ఎన్నికల టైమ్‌లో టీడీపీ అధిష్టానం అనకాపల్లి ఎమ్మెల్యే సీటును జనసేనకు కేటాయించడంతో అప్పటి టికెట్ ఆశావహుడు పీలా గోవింద్ చేసిన రచ్చ అంతా ఇంతా కాదంటున్నారు. ఏకంగా చంద్రబాబును వ్యతిరేకిస్తూ తన క్యాడర్‌ను రంగంలోకి దించి దిష్టిబొమ్మలు తగుల పెట్టడం, ఫ్లెక్సీలు చించడం, చంద్రబాబు, లోకేశ్‌పై దూషణలకు దిగారంటూ గుర్తు చేస్తున్నారు.అలాగే పీలా శ్రీనివాసరావు కూడా గత కార్పొరేషన్ ఎన్నికలకు ముందు పలువురు కార్పొరేటర్లకు ఫండింగ్ చేసి చీటికి మాటికి రెచ్చిపోయేవారట. అప్పట్లో పార్టీ పరిస్థితుల దృష్ట్యా నేతలంతా సర్దుకుపోయారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. టీడీపీ అధికారంలో ఉన్నా, విపక్షంలో ఉన్నా సరే పీలా సోదరులు ఏ మాత్రం మారడం లేదని తెలుగు తమ్ముళ్లు తలలు పట్టుకుంటున్నారట. చీటికి..మాటికి అలక పాన్పు ఎక్కడం..లేకుంటే, సహనం కొల్పోయి, కోపంతో పక్కవారిపై అరవడం వీళ్లకు అలవాటుగా మారిందని గుసగుసలు పెట్టుకుంటున్నారట.తండ్రి మహలక్ష్మీ నాయుడు పార్టీకి వీర విధేయుడని..కుమారులకు అవకాశాలు ఇస్తే ఇలా రోడ్ల మీద వీరంగం వేసి పార్టీని బజారుకు ఈడుస్తున్నారని మండిపడుతున్నారు పలువురు తెలుగు తమ్ముళ్లు. ఈ అన్నదమ్ముల వ్యవహార తీరు ఎప్పుడు మారుతుందో..తమకు ఎప్పుడు ఈ తలపోటు తప్పుతుందోనని రగిలిపోతున్నారట టీడీపీ లీడర్లు.

# జూన్ 26న భోగాపురం ఎయిర్ పోర్ట్ రెడీ



**విజయనగరం :** ఏపీ ప్రజలకు గుడ్ న్యూస్. ఏపీలో ఇప్పటికే చాలా ఎయిర్‌పోర్టులు అందుబాటలో ఉన్నాయి. విజయవాడ, విశాఖపట్నం, తిరుపతి, కడప, కర్నూలు, రాజమండ్రి వంటి జిల్లాల్లో ఎయిర్‌పోర్టులు ప్రజలకు సేవలు అందిస్తున్నాయి. త్వరలో మరో కొత్త ఎయిర్‌పోర్ట్ ఏపీ ప్రజలకు అందుబాటులోకి రానుంది. దీని వల్ల ప్రధానంగా ఉత్తరాంధ్ర ప్రజలకు భారీ లబ్ధి చేకూరనుంది. ప్రయాణ సౌకర్యంతో పాటు ఎయిర్‌పోర్ట్ వల్ల రవాణా సౌకర్యాలు పెరగడం వల్ల కొత్త కంపెనీలు రానున్నాయి. దీంతో హోటళ్లు, లాజిస్టిక్ వ్యాపారం పెరిగి స్థానికులకు ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. ఇప్పటికే ఈ ఎయిర్‌పోర్ట్ పనులు పూర్తవ్వగా.. ఏప్రిల్‌లో ప్రారంభించనున్నారు. ఇప్పటికే ట్రయల్ రన్స్ పూర్తయ్యాయి. భోగాపురం ఎయిర్‌పోర్ట్ ఎప్పుడు ప్రారంభం అవుతుందనే దానిపై కేంద్ర పౌర విమానయానశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు క్లారిటీ ఇచ్చారు. జూన్ 26న భోగాపురం ఎయిర్‌పోర్ట్‌ను ప్రారంభించనున్నట్లు తెలిపారు. జనవరి 1వ తేదీన ట్రయల్ రన్ కింద తొలి విమానం ల్యాండ్ అయినట్లు తెలిపారు. ఈ ట్రయల్ రన్‌లో భాగంగా ఢిల్లీ నుంచి ఇండిగో విమానం భోగాపురంకు చేరుకుంది. ఈ విమానంలో రామ్మోహన్ నాయుడితో పాటు ఎంపీలు, విమానయాన సంస్థ ఉన్నతాధికారులు ప్రయాణించారు. ఈ ఎయిర్‌పోర్ట్ పనులు దాదాపు అన్నీ పూర్తయ్యాయని, ప్రారంభించేందుకు పనులు వేగంగా జరుగుతున్నాయని తాజాగా రామ్మోహన్ నాయుడు అన్నారు. అటు భారత్‌లో విమానాల తయారీకి బ్రెజిల్ విమాన తయారీ సంస్థ ఎంబ్రాయర్ సిద్ధమవుతోంది. ఇందులో భాగంగా ఏపీ, గుజరాత్‌లో తయారీ యూనిట్లను ఏర్పాటు చేయనుంది. ఈ క్రమంలో భోగాపురంలో చేత యూనిట్‌ను ఎంబ్రాయ్ సంస్థ ఏర్పాటు చేసేలా ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. భూమి కేటాయించడంతో పాటు మౌలిక సదుపాయాల కోసం వసతులు కల్పిస్తామని ప్రభుత్వం ఆఫర్ ఇచ్చిందిఎంబ్రాయర్ సంస్థ చిన్న, మధ్యస్థ, సైనిక, ట్రాన్స్‌పోర్ట్ విమానాలను తయారు చేయనుంది. దీంతో భోగాపురంలో మెయింటనెన్స్ రిపేర్ అండ్ ఓవర్ హాల్, ఏరోస్పేస్ కస్టర్లు ఏర్పాటు చేసేలా ఏపీ ప్రభుత్వం చర్చలు జరుపుతోంది. భోగాపురంలో ఇది ఏర్పాటు చేస్తే మరింత ప్రయోజనం జరగనుంది. భారత్‌లో ఎంబ్రాయర్ సంస్థ విమాన తయారీ యూనిట్లను ఏర్పాటు చేయనుండంపై రామ్మోహన్ నాయుడు హర్షం వ్యక్తం చేశారు. భారత్‌తో ఒప్పందం కుదుర్చుకోవడం శుభపరిణామమని తెలిపారు. భారత్ విమానయాన రంగంలో ఇదొక కీలక మైలురాయిగా పేర్కొన్నారు.ఈ భూముల్లో విమానాల తయారీ ప్రాజెక్టును కూడా ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. ఈ పారిశ్రామిక పార్కుకు భూములు చాలా అనుకూలమైన ప్రదేశంలో ఉన్నాయి. ఇవి జాతీయ రహదారికి దగ్గరగా ఉన్నాయి.. అలాగే బెంగళూరు దేవనహల్లి అంతర్జాతీయ విమానాశ్రయానికి కూడా సమీపంలోనే ఉన్నాయి. ఈ కారణాల వల్ల రవాణా సౌకర్యం చాలా బాగుంటుందని చెబుతున్నారు. మొత్తం మీద విమానాల తయారీ కేంద్రాలు కనుక ఏర్పాటు చేస్తే.. అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాలకు దశ తిరిగినట్లే.

## సిద్ధార్థలూద్రాకు కాసులే.. కాసులు

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అత్యున్నత స్థాయి చట్టపరమైన పోరాటాల కోసం భారీగా ఖర్చు చేస్తోంది. రాష్ట్రంలో సంచలనం సృష్టించిన మద్యం కుంభకోణం కేసులో ప్రభుత్వం తరపున వాదించిన సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది సిద్ధార్థ్ లూత్రాకు తాజాగా రూ. 1,15,50,000 ఫీజుగా చెల్లిస్తూ హోం శాఖ రెండు వేర్వేరు జీవోలను విడుదల చేసింది. క్రైమ్ నెం. 21/2024 కు సంబంధించిన ఈ కేసులో నిందితులకు బెయిల్ రాకుండా అడ్డుకోవడంలో లూత్రా కీలక పాత్ర పోషించారు.ప్రభుత్వం జారీ చేసిన జీవో నెం. 104 ప్రకారం, సెప్టెంబర్ 2025లో ఐదు రోజుల పాటు (19, 22, 23, 24, 26 తేదీల్లో) హైకోర్టులో జరిగిన విచారణకు సిద్ధార్థ్ లూత్రా హాజరయ్యారు. ఈ ఐదు రోజులకు గానూ ఆయనకు కోటి రూపాయల ప్రొఫెషనల్ ఫీజును ప్రభుత్వం ఖరారు చేసింది. ఇందులో విశేషమేమిటంటే, సెప్టెంబర్ 24న ఒక్క రోజు హాజరీకే ఆయనకు రూ. 40 లక్షలు చెల్లించారు. మిగిలిన నాలుగు రోజులకు రోజుకు రూ. 10 లక్షల చొప్పున ఫీజు లెక్కించారు. దీనికి అదనంగా 10 శాతం క్లర్కేజీ (రూ. 10 లక్షలు) కలిపి మొత్తం రూ. 1.10 కోట్లు మంజూరు చేశారు.మరోవైపు, నవంబర్ 18, 2025న జరిగిన ఒకే ఒక్క విచారణ కోసం ప్రభుత్వం మరో రూ. 5.50 లక్షలను (రూ. 5 లక్షల ఫీజు + రూ. 50 వేల క్లర్కేజీ) జీవో నెం. 103 ద్వారా విడుదల చేసింది.సిద్ధార్థ్ లూత్రా వంటి టాప్ రేటెడ్ లాయర్లను రంగంలోకి దించారంటేనే ఈ కేసు ఎంత సీరియస్సో అర్థం చేసుకోవచ్చు. గత ప్రభుత్వ హయాంలో ఆంధ్రప్రదేశ్ స్టేట్ బెవరేజెస్ కార్పొరేషన్ వేదికగా వేల కోట్ల రూపాయల అవినీతి జరిగిందని ప్రస్తుత ప్రభుత్వం ఆరోపిస్తోంది. నిబంధనలకు విరుద్ధంగా మద్యం పాలసీని మార్చడం ద్వారా ప్రభుత్వ ఖజానాకు సుమారు రూ. 3,500 కోట్ల నుండి రూ. 5,000 కోట్ల వరకు నష్టం వాటిల్లిందని సీఐడీ అభియోగం మోపింది. కొన్ని ప్రత్యేక డిస్టిలరీలకే మేలు చేసేలా టెండర్లు కట్టబెట్టడం, ప్రముఖ బ్రాండ్లను రాష్ట్రం నుండి తప్పించి నాణ్యత లేని లోకల్ బ్రాండ్లను ప్రోత్సహించడం ద్వారా భారీగా ముడుపులు అందాయని కేసు నమోదైంది. ఈ కేసులో గత ప్రభుత్వంలోని కీలక నేతలు, కొందరు ఐఏఎస్ అధికారులు నిందితులుగా ఉండటంతో ఇది రాజకీయంగా పెను దుమారం రేపుతోంది.ఈ కేసు కేవలం ఒక అవినీతి కేసు మాత్రమే కాదు, రాజకీయంగా కూడా ప్రభుత్వానికి అత్యంత ప్రతిష్టాత్మకం. మద్యం కుంభకోణం ద్వారా సామాన్య ప్రజల ఆరోగ్యం దెబ్బతినడమే కాకుండా, రాష్ట్ర ఆదాయానికి పెద్ద ఎత్తున గండి పడిందని ప్రభుత్వం భావిస్తోంది. ఈ కేసులో నిందితులు చాలా బలవంతులు కావడంతో, హైకోర్టులో వారికి బెయిల్ రాకుండా చూడటం, క్వాష్ పిటిషన్లను ఎదుర్కోవడానికి సిద్ధార్థ్ లూత్రా వంటి నిపుణుల అవసరం ఏర్పడింది.సాధారణంగా ప్రభుత్వం నిర్దేశించిన ఫీజు పరిమితుల కంటే సిద్ధార్థ్ లూత్రా ఫీజు ఎక్కువగా ఉన్నప్పటికీ, కేసు ప్రాముఖ్యత దృష్ట్యా నిబంధనలను సడలించి మరీ ఈ నిధులను మంజూరు చేసింది. సిద్ధార్థ్ లూత్రా గతంలోనూ రాష్ట్రానికి సంబంధించిన అనేక హై-ప్రొఫైల్ కేసులను డీల్ చేసిన అనుభవం ఉండటంతో, ప్రభుత్వం ఆయనపైనే పూర్తి నమ్మకం ఉంచింది.ఈ ఫీజులను చెల్లించడానికి ప్రభుత్వం ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్ నుండి ప్రత్యేక అనుమతులు తీసుకుంది.

## గతంలో అధికారం ఇస్తే ఏం చేశారు జగన్?

విజయవాడ: వైకాపా అధినేత జగన్ పాదయాత్ర చేయనున్నట్లు ప్రకటించడంపై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల స్పందించారు. అధికారం కోసమే జగన్ పాట్లు అని ఎద్దేవా చేశారు. గతంలో అధికారం ఇస్తే ఏం చేశారని ప్రశ్నించారు. జలయజ్ఞం పూర్తి చేయగలిగారా? నవరత్నాల్లో పెట్టిన హామీలను అమలు చేశారా? మద్యనిషేధం అమలు చేశారా? అని నిలదీశారు. అధికారం ఇస్తే ఒక్క రోజు కూడా బయటకు రాలేదని, ఆ పార్టీ వాళ్లకే అందుబాటులో లేరని విమర్శించారు. ఏడాది తర్వాత చేసే పాదయాత్ర గురించి ఇప్పుడు ఎందుకు ప్రకటన చేశారని ప్రశ్నించారు. విజయవాడలోని ఆంధ్రరత్న భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో షర్మిల మాట్లాడారు. మహాత్మాగాంధీ ఉపాధి హామీ చట్టం పరిరక్షణ లక్ష్యంతో రాష్ట్రవ్యాప్తంగా ఫిబ్రవరి 2 నుంచి యాత్ర చేపట్టనున్నట్లు షర్మిల వెల్లడించారు. అప్పట్లో పథకం ప్రారంభమైన శింగనమల నియోజకవర్గం బండ్లపల్లి నుంచి మళ్లీ యాత్రను ప్రారంభిస్తున్నామని చెప్పారు. తానే స్వయంగా అన్ని జిల్లాల్లో పర్యటిస్తానని తెలిపారు. మహాత్మా గాంధీ ఉపాధి హామీ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం కొనసాగించాలని, కూలీల రోజువారీ వేతనాన్ని రూ.400కు పెంచాలని డిమాండ్ చేశారు

## జగన్‌కు దమ్ముంటే 11వ తేదీన అసెంబ్లీకి 11మంది సభ్యులతో రావాలి

-మొదటిపేజీ తరువాయి

కోసమే తనకు అనుకూలమైన డెయిరీలకు లబ్ధి చేకూర్చేందుకు నిబంధనలు సడలించారని ఆరోపించారు. “4 లక్షల లీటర్ల ఆవుపాలు కావాలనే నిబంధనను ఎందుకు ఎత్తివేశారు? పాలే లేని డెయిరీలకు నెయ్యి ఆర్డర్లు ఇచ్చి, హవాలా రూపంలో ముడుపులు అందుకున్నారు“ అని దుయ్యబట్టారు. రసాయనాలతో తయారు చేసిన ఈ నెయ్యిలో జంతు కొవ్వు అవశేషాలు కూడా ఉన్నట్లు ప్రాథమికంగా తెలిసిందని మంత్రి తెలిపారు. లడ్డూ కోసం వాడిన నకిలీ పదార్థాల్లో మోనో గ్లిజరైట్, మీటా క్యారటిన్, ఎసిడిక్ యాసిడ్, లాక్టిక్ యాసిడ్ వంటి రసాయనాలు వెలుగు చూశాయని వివరించారు. మోనో గ్లిజరైట్‌లో జంతు లేదా వెజిటేబుల్ కొవ్వు ఉండే అవకాశం ఉందని నిపుణులు అంటున్నారని పేర్కొన్నారు. “జగనే ఒక కల్తీ. కల్తీ నాయకులతో గత ఐదేళ్లు కల్తీ ప్రభుత్వాన్ని నడిపారు. దైవంపై నమ్మకం లేకపోవడం వల్లే తిరుమలపై ఇలాంటి అపవిత్ర కుట్రలకు పాల్పడ్డారు. దేవుడితో ఆటలాడిన జగన్ అందుకు తగ్గ ఫలితం అనుభవించి తీరుతారు“ అని కొల్లు రవీంద్ర హెచ్చరించారు. ఈ వ్యవహారంపై పూర్తిస్థాయి నివేదిక వచ్చాక మరిన్ని వాస్తవాలు బయటకు వస్తాయని ఆయన స్పష్టం చేశారు.

## ఏపీ బెంచ్‌మార్క్‌గా ప్రాజెక్టుల అమలు

-మొదటిపేజీ తరువాయి

ప్రస్తుతం కొనసాగుతున్న ఎన్‌హెచ్ ప్రాజెక్టుల పురోగతిని, కొత్తగా చేపట్టాల్సిన రహదారుల నిర్మాణం గురించి అధికారులతో సమీక్షించారు. ప్రాజెక్టుల అమలులో ఆంధ్రప్రదేశ్ దేశానికే ఒక బెంచ్‌మార్క్‌గా నిలవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. పనుల్లో నాణ్యత, వేగం పాటించాలని స్పష్టం చేశారు. ఈ సమీక్షా సమావేశంలో రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి, ఆ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కృష్ణబాబు, జాతీయ రహదారుల సంస్థ (చీనాూ×)కు చెందిన పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## విజయసాయి రెడ్డి సలహా పాటిస్తే జగన్‌కే మంచిది

-మొదటిపేజీ తరువాయి

విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందని ఎత్తిపొడిచారు. అమరావతిలో మీడియాతో మాట్లాడిన సుభాష్, జగన్ వ్యాఖ్యలపై ఘాటుగా స్పందించారు. శాంతి స్వరూప్ అనే కళాకారుడు ఆడవేషం ధరించిన పురుషుడనే కనీస విషయం కూడా జగన్‌కు తెలియకపోవడం విచారకరమన్నారు. ఈ విషయంపై కనీసం వారి పార్టీలోని మాజీ మంత్రి రోజాను అడిగినా తెలిసిపోయేదని చురక అంటించారు. ఇంట్లో సెట్టింగులు వేసుకునే జగన్‌కు తమ జిల్లాలో జరిగే సంక్రాంతి సంబరాల సంస్కృతి ఎలా తెలుస్తుందని ప్రశ్నించారు. పోలీసుల బట్టలిప్పి చూస్తానంటూ జగన్ చేసే విచిత్ర వ్యాఖ్యల అర్థం ఆయనకే తెలియాలని అన్నారు. బడుగు, బలహీన వర్గాల నాయకులను ‘వాడు‘, ‘వీడు‘ అంటూ జగన్ అవమానించడం సరికాదన్నారు. తమ నాయకుడు సంస్కారం నేర్పారు కాబట్టే తాము జగన్‌ను వ్యక్తిగతంగా దూషించడం లేదని స్పష్టం చేశారు. సంక్రాంతికి, గణతంత్ర దినోత్సవానికి కనీసం జెండా ఎగరేయడానికి కూడా బయటకు రాని జగన్, వేడుకలను విమర్శించడం విడ్డూరంగా ఉందన్నారు. వచ్చే ఏడాది కూడా తమ సంస్కృతిని చాటేలా ఘనంగా సంక్రాంతి వేడుకలు నిర్వహిస్తామని సవాల్ విసిరారు. జగన్ తన కోటలో ఉండే చీకటి గది నుంచి బయటకు వచ్చి, వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలని మంత్రి సుభాష్ హితవు పలికారు. కోటరీని మార్చుకోమని విజయసాయి రెడ్డి ఇస్తున్న సలహాను పాటిస్తే జగన్‌కే మంచిదని సూచించారు.

## నిధుల కోసం ఢిల్లీకి జనసేనాని

**కాకినాడ :** ఏపీ ఉప ముఖ్యమంత్రి గా బాధ్యతలు చేపట్టిన తర్వాత జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఎక్కువగా రాష్ట్రంలోనే ఉండి తన శాఖల పనులను పర్యవేక్షిస్తున్న విషయం తెలిసిందే. దాదాపు గత ఇరవై నెలల కాలంలో ఒకటి రెండు సందర్భాలు తప్ప ఆయన ఢిల్లీ వెళ్లలేదు. పరిపాలనపై పూర్తి పట్టు సాధించాలనే ఉద్దేశంతో శాఖల పనితీరును దగ్గరుండి చూసుకుంటూ నిర్ణయాలు తీసుకుంటూ ముందుకు వెళ్తున్నారు. ఇదిలా ఉండగా, మరోవైపు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తో పాటు మంత్రి నారా లోకేష్ తరచూ ఢిల్లీ పర్యటనలు చేస్తూ కేంద్ర మంత్రులతో సమావేశమై రాష్ట్రానికి అవసరమైన నిధుల కోసం ప్రయత్నాలు చేస్తున్నారు.ఈ నేపథ్యంలో ఈసారి పవన్ కళ్యాణ్ కూడా ఢిల్లీ పర్యటనకు వెళ్లనున్నారనే వార్త రాజకీయ వర్గాల్లో ఆసక్తిని కలిగిస్తోంది. కేంద్ర బడ్జెట్ సమావేశాల మధ్యలో ఆయన పర్యటన ఉండబోతుందని జనసేన లోక్‌సభాపక్ష నేత బాలశౌరి వెల్లడించారు. ఈ పర్యటనలో పవన్ కేంద్ర ప్రభుత్వంలోని వివిధ శాఖల మంత్రులతో విడిగా భేటీ అయ్యి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి అవసరమైన నిధులపై చర్చించనున్నారని తెలిపారు. ముఖ్యంగా రాష్ట్ర రాజధానిగా నిర్ణయించిన అమరావతి నిర్మాణానికి అవసరమైన ఆర్థిక సహాయాన్ని కేంద్రం నుంచి రాబట్టడం ఆయన ప్రధాన లక్ష్యంగా ఉండనుందని చెప్పారు.అమరావతితో పాటు గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి అదనపు నిధులు అవసరమని పవన్ కేంద్రం దృష్టికి తీసుకెళ్లనున్నారని జనసేన వర్గాలు పేర్కొంటున్నాయి. దేశ ప్రధాని నరేంద్ర మోడీ కేంద్ర హోంమంత్రి అమిత్ షా తో పవన్‌కు ఉన్న సాన్నిహిత్యాన్ని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రయోజనాల కోసం వినియోగించుకుంటారని పార్టీ నేతలు భావిస్తున్నారు. రాష్ట్రానికి పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేపట్టాల్సిన అవసరం ఉన్నందున ఈ పర్యటన ప్రత్యేక ప్రాధాన్యం సంతరించుకుంటోంది.ఇటీవల కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన ఢిల్లీలో జరిగిన అఖిలపక్ష సమావేశంలో కూడా జనసేన తన అభిప్రాయాలను స్పష్టంగా వ్యక్తం చేసింది. ఆ సమావేశంలో బాలశౌరి మాట్లాడుతూ అమరావతికి చట్టబద్ధత కల్పించేలా కేంద్రం తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే యువతలో పెరుగుతున్న డ్రగ్స్ సమస్యపై తల్లిదండ్రుల్లో ఉన్న ఆందోళనను కేంద్రం దృష్టికి తీసుకెళ్లారు. డ్రగ్స్ నియంత్రణతో పాటు సోషల్ మీడియా దుర్వినియోగంపై కఠిన చట్టాలు అవసరమని, వీటిపై పార్లమెంట్‌లో చర్చ జరగాలని జనసేన అభిప్రాయపడింది.అదేవిధంగా జల జీవన్ మిషన్ కింద ప్రతి గ్రామానికి తాగునీరు అందించే లక్ష్యంతో అన్ని జిల్లాలకు సరిపడా నిధులు కేటాయించాలని కోరింది. ఆక్వా కల్చర్ రంగంపై అమెరికా విధిస్తున్న పన్నుల ప్రభావం తీవ్రంగా ఉందని, ఆక్వా రైతుల సమస్యలపై పార్లమెంట్‌లో విస్తృత చర్చ జరిపి పరిష్కారం చూపాలని జనసేన కేంద్రాన్ని అభ్యర్థిస్తోంది. ఈ అన్ని అంశాలతో పవన్ కళ్యాణ్ ఢిల్లీ పర్యటన రాష్ట్ర భవిష్యత్తుకు కీలకంగా మారనుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

పిఠాపురం స్టేషన్ కు మహర్దశ

కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్‌తో ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సమావేశమయ్యారు. రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాల గురించి అశ్వినీ వైష్ణవ్‌తో చర్చించిన పవన్ కళ్యాణ్ పిఠాపురంలో రైల్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని కోరారు. రైల్ ఓవర్ బ్రిడ్జి లేని కారణంగా అనేక ఇబ్బందులు ప్రజలు పడుతున్నారని పవన్ కళ్యాణ్ కేంద్ర మంత్రికి తెలిపారు. మరొకవైపు పిఠాపురం రైల్వేస్టేషన్‌ను మోడల్ రైల్వేస్టేషన్‌గా అభివృద్ధి చేయాలని వినతి పత్రాన్ని అందచేశారు. కాకినాడ-పిఠాపురం మధ్య రైల్వే అనుసంధానం పెంచాలని కోరిన పవన్ కళ్యాణ్ దీనివల్ల పిఠాపురం నియోజకవర్గం కనెక్టివిటీ పెరుగుతుందని చెప్పారు. దీంతో పాటు రాష్ట్రానికి సంబంధించిన పలు ప్రాజెక్టుల గురించి కూడా చర్చించారు.సేతు బంధన్ పథకం కింద మంజూరు చేసిన రోడ్డు ఓవర్ బ్రిడ్జిని పీఎం గతిశక్తి పథకం పరిధిలోకి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు.

# నేడు సోమశిలలో మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పర్యటన.



**అనంతసాగరం జనవరి 29,ప్రజా జ్యోతి:**నేడు అనంతసాగరం మండలం సోమశిలలో మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పర్యటించిననున్నారు..ఈ సందర్భంగా సోమశిల ప్రాజెక్ట్ గెస్ట్ హౌస్ వద్ద"శంకర నేత్రాలయ"వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కంటి శస్త్ర చికిత్స శిబిరాన్ని సందర్శిస్తారు.. అనంతరండాక్టర్ గుండ్రా సతీష్ రెడ్డి సహకారంతో నిర్వహించే హెల్పింగ్ హార్ట్స్ సామాజిక సేవా సంస్థ ఏర్పాటు చేసిన సభలో పాల్గొననున్నారు.

# రక్తదానం ప్రాణదానంతో సమానం

టౌన్ సీఐ యుగంధర్



**ఆళ్లగడ్డ జనవరి 29 ప్రజా జ్యోతి న్యూస్ :** ఆళ్లగడ్డ మండలం పడకండ్ల గ్రామంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి పార్వేట తిరుణాల సందర్భంగా గ్రామ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఆళ్లగడ్డ పట్టణ సీఐ యుగంధర్ , డాక్టర్ రామ గోపాల్ రెడ్డి సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ రక్తదానం చేయడం ప్రాణదానంతో సమానమని, యువత స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. ఈ రత్తాలు శిబిరంలో దాదాపుగా 40 మంది యువకులు స్వచ్ఛందంగా వచ్చి రక్తదానం చేశారు. సేకరించిన రక్తాన్ని నంద్యాల బ్లడ్ సెంటర్ నిర్వాహకులు బ్లడ్ అచ్చు అందజేశారు. కార్యక్రమంలో బ్లడ్ అచ్చు,మనోహర్ ఆచారి, చంద్రసేన, చిరంజీవి, శ్రీకాంత్, రమణ గ్రామ యువకులు, పాల్గొన్నారు.

# టీవీ9 రిపోర్టర్ నాగిరెడ్డి తండ్రి మృతి





నివాళులర్పించిన: బుగ్గన

**ప్యాపిలి (ప్రజా జ్యోతి) జనవరి 29:**–ప్యాపిలి మండలం చంద్రపల్లె గ్రామానికి చెందిన కర్నూలు జిల్లా టీవీ9 రిపోర్టర్ నాగిరెడ్డి తండ్రి గ్రామ సర్పంచ్ సరోజమ్మ భర్త జొన్నగిరి వెంకట నాగిరెడ్డి (80) అనారోగ్యంతో గురువారం మృతి చెందారు.విషయం తెలుసుకున్న రాష్ట్ర మాజీ మంత్రివర్యులు బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి, పత్తికొండ మాజీ ఎమ్మెల్యే శ్రీమతి కంగాటి శ్రీదేవమ్మ చంద్రపల్లెకు చేరుకుని మృతుని మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెంకట నాగిరెడ్డి మృతి తీరని లోటని, ఆయన కుటుంబానికి పార్టీ శ్రేణులు ఎల్లప్పుడూ అండగా ఉంటాయని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బేతంచెర్ల ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, మున్సిపల్ చైర్మన్ సిహెచ్ చలం రెడ్డి, రాష్ట్ర మీట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ శ్రీరాములు, డోన్ ఎంపీపీ రాజశేఖర్ రెడ్డి, డోన్ జడ్పిటిసి బద్దెల రాజ్ కుమార్, లాయర్ నాగభూషణం రెడ్డి, రైతు సంఘం అధ్యక్షులు మెట్టుపల్లె వెంకటేశ్వర రెడ్డి, దినేష్ గౌడ్, సోమేశ్ యాదవ్, బోరెడ్డి పుల్లారెడ్డి, కమతం భాస్కర్ రెడ్డి, బోరెడ్డి రామ్మోహన్ రెడ్డి, వైస్ సర్పంచ్ చిట్టి రెడ్డి, సిద్ధనగట్టు చంద్రశేఖర్ రెడ్డి, గజేంద్ర రెడ్డి, లాయర్ విశ్వనాథరెడ్డి, నేరేడుచర్ల చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కనిగిరి పట్టణంలో డ్రైనేజీ కాలువల పనులను పరిశీలించినమున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్



**కనిగిరి జనవరి 29 ప్రజాజ్యోతి:** కనిగిరి మున్సిపాలిటీ అభివృద్ధియే ముఖ్య ద్యేయమని మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు.కనిగిరి పట్టణంలోని కాశిరెడ్డి కాలనీ 11వ వార్డులో బీపీస్ఈ నా=హా స్కీమ్ ద్వారా 14లక్షల నిధులుతో డ్రైనేజీ కాలువల నిర్మాణ పనులను గురువారం మున్సిపాలిటీ చైర్మన్ అబ్దుల్ గఫార్ పరిశీలన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రైనేజ్ కాలువలు మౌళిక వసతులు కల్పించి మున్సిపాలిటీని అభివృద్ధి చేయనున్నట్లు ఆయన తెలిపారు.డ్రైనేజీ కాలువలు నిర్మాణ పనులను పొందిన కాంట్రాక్టర్లు నాణ్యతా ప్రమాణాలను పాటించి త్వరతిగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్ కు సూచించారు.ఎమ్మెల్యే ఉగ్ర నరసింహ రెడ్డి సహకారంతో మున్సిపాలిటీని సుందరీకరణ చేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంట్రాక్టర్ మన్సూర్ సచివాలయం ఎమినిటీస్ సెక్రటరీ శంశీర్, షరీఫ్ ఉద్దీన్, మున్సిపల్ సిబ్బంది స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నరు.

# ఆళ్లగడ్డకు ఫుట్బాల్ క్లబ్ -ఏ పీ ఎఫ్ ఏ ప్రెసిడెంట్ కోటగిరి శ్రీధర్

**ఆళ్లగడ్డ డిసెంబర్ 29 ప్రజా జ్యోతి న్యూస్:** అనంతపురం ఆ ర్ డి టి లో ఆంధ్రప్రదేశ్ ఫుట్బాల్ అసోసియేషన్ వారి ఆధ్వ ర్యంలో సూపర్ కప్ లీగ్ మ్యాచ్ ల కు ముఖ్య అతిథులుగా ఇండియన్ ఫుట్బాల్ కోచ్ లు ఆంధ్రప్రదేశ్ ఫుట్బాల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కోటగిరి శ్రీధర్, ఎంపీ,( మాజీ నెంబర్ ఆఫ్ పార్లమెంట్ ఏలూరు ) నీలాద్రి, శేషు, చక్రవర్తి, సాయి కృష్ణ ఆర్డిటి ఈసీ మెంబర్స్ మరియు ఆంధ్రప్రదేశ్ ఫుట్బాల్ అసోసియేషన్ స్పోర్ట్స్ కోఆర్డినేటర్ శ్రీనివాసులు పాల్గొన్నారు.ఈ సూపర్ లింక్ మ్యాచ్లకు ఆళ్లగడ్డ ఆర్ ఆర్ అకాడమీ క్రీడాకారులు క్రీడాకారినులు కోచ్ సుబ్బరాయుడు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమం అనంతరం ఆంధ్రప్రదేశ్ ఫుట్బాల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కోటగిరి శ్రీధర్ ఎంపీ ఆళ్లగడ్డ క్రీడాకారులను పరిచయం చేసుకొని గ్రామీణ ప్రాంతం నుండి క్రీడాకారులను తీర్చిదిద్దాలని సంకల్పంతో ఆర్ ఆర్ అకాడమీ నిర్వాహకులు మద్రెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఎస్ వి ఎన్ హరి ప్రసాద్ రెడ్డి డాక్టర్ ఎం, సుజాత రెడ్డి కి అభినందనలు తెలుపుతూ క్రీడల అభివృద్ధి చెందాలి అంటే గ్రామీణ ప్రాంతాల నుండి 6 సంవత్సరాల నుండి సాధన చేస్తే మంచి ఫలితాలు వస్తాయని అత్యున్నతమైన వంటి




క్రీడాకారులు కూడా తయారవుతారు . వారు దేశానికి కూడా ప్రాతినిధ్యం వహించే అవకాశాలు మెండుగా ఉంటాయని అందుకుగాను ఆళ్లగడ్డలో ఆర్ ఆర్ అకాడమీ వారికి ఆంధ్రప్రదేశ్ ఫుట్బాల్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఆళ్లగడ్డలో ఆర్ ఆర్ అకాడమీ వారికి ఫుట్బాల్ క్లబ్ ను అవకాశం కల్పిస్తూ రానున్న రోజుల్లో ఆళ్లగడ్డలో రాష్ట్రస్థాయి ఫుట్బాల్ టోర్నమెంట్ నిర్వహించేందుకు అవకాశాలు ఇస్తామని కోటగిరి శ్రీధర్ తెలిపారు.

# మడకశిరలో రాజకీయ వేడి--వైఎస్సార్సీపీ టౌన్

ఉపాధ్యక్షుడు మధుసూధన్ ప్రశ్నల దాడి

**మడకశిర (ప్రజా జ్యోతి) జనవరి 29:** మడకశిర ఇంచార్జ్ మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు నిన్నటి ప్రెస్ మీట్లో చేసిన వ్యాఖ్యలపై వైఎస్సార్సీపీ మడకశిర టౌన్ ఉపాధ్యక్షుడు పి. మధుసూధన్ తీవ్రంగా స్పందించారు. ఆయన ఒక ప్రెస్ రిలీజ్ ద్వారా ఎమ్మెల్యే రాజుని పలు ప్రశ్నలతో నిలదీశారు. ప్రధాన ప్రశ్నలు:నీటి సమస్య: 6వ, 18వ వార్డుల ప్రజలు నీటి కోసం నిరసనలు చేస్తున్నప్పుడు, వాటిని వైసీపీ ప్రేరేపించిందని ఆరోపించడం తప్పు అని మధుసూధన్ అన్నారు.హైదరాబాద్ రాజధాని: 2014లో చంద్రబాబు హైదరాబాదును వదిలి ఆంధ్రప్రదేశ్కు ఎందుకు తొందరగా వచ్చారో వివరించాలని కోరారు. ఎన్టీఆర్ చరిత్ర: ఎన్టీఆర్ ని అవమానపరిచి గద్దె





దించిన ఘటనను గుర్తుచేస్తూ, చంద్రబాబు పాత్రపై ప్రశ్నించారు.ప్రత్యేక విమానాలు: గత 18 నెలల్లో ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, మంత్రులు హైదరాబాదులో గడిపిన రోజులు ఎన్ని అన్న వివరాలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ క్యాలెండర్: ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం జనవరి 1న జాబ్ క్యాలెండర్ విడుదల కాలేదని విమర్శించారు.అప్పులు: కూటమి ప్రభుత్వం 18 నెలల్లో మూడు లక్షల కోట్ల అప్పు చేసిందని ఆరోపిస్తూ, శ్వేతపత్రం విడుదల చేయాలని కోరారు.సూపర్ సిక్స్: ప్రకటించిన సంక్షేమ పథకాలు అమలు కాలేదని, ప్రజలు వాటిని "సూపర్ ఫట్" అని పిలుస్తున్నారని ఎద్దేవా చేశారు. హంద్రీనీవా నీరు: వైసీపీ హయాంలో మడకశిర చెరువులకు నీరు వచ్చిందని నిరూపించగలమని సవాల్ విసిరారు. కుల రాజకీయాలు: ప్రజల్లో తారతమ్యాలు సృష్టించేలా కుల ప్రస్తావనలు చేయడం సమంజసం కాదని హెచ్చరించారు.మధుసూధన్ వ్యాఖ్యలు: "ప్రతిపక్షంలా విమర్శలు చేయడం ఆపి, అధికార పక్ష ఎమ్మెల్యేగా హుందాగా వ్యవహరిస్తే మీ పదవికి వన్నె వస్తుంది" అని ఎమ్మెల్యే రాజు సూచించారు.

# సర్పంచ్ సుధాకర్ ఆదేశాల తో పారిశుద్ధ్య చర్యలు





**కాట్రేనికోన ప్రజాజ్యోతి :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గం కాట్రేనికోన మండలం కాట్రేనికోన గ్రామ పంచాయతీ పరిధిలోని బ్రహ్మన్న చెరువు గ్రామంలో పలువురు చిన్నారులు అనారోగ్యంతో జ్వరం, వాంతులు, విరేచనాలకు గురై కోలుకుంటుండగా ఈ విషయం తెలుసు కున్న సర్పంచ్ గంటి వెంకట సుధాకర్ పంచాయతీ సిబ్బందిచే వెంటనే శానిటేషన్ చేయించారు.అలాగే కాట్రేనికోన వేట్లపాలెం ప్రధాన రహదారిపై బ్రహ్మన్న చెరువు గ్రామం వద్ద మురుగునీరు కొద్ది రోజులుగా ప్రవహిస్తుండడంతో ఆ నీటిని సెప్టిక్ ట్యాంకర్ ద్వారా తోడించి పారిశుద్ధ్య చర్యలు చేపట్టారు. అయన చేస్తున్న సేవలను పలువురు గ్రామస్తులు కొనియాడారు.

# టిటిడి లడ్డూ కల్తినెయ్యి వ్యవహారంలో దోషులను కటినంగా శిక్షించాలని ముమ్మిడివరం టిడిపి నాయకులు డిమాండ్..



**ముమ్మిడివరం ప్రజాజ్యోతి :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గం ముమ్మిడివరం రాష్ట్ర ఎస్సీ కార్పోరేషన్ డైరెక్టర్ చెల్లి అశోక్, మాజీ మార్కెట్ కమిటీ అధ్యక్షులు గొలకోటి దొరబాబు, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు తాడి నరశింహరావుల ఆధ్వర్యంలో ముమ్మిడివరం శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయాన్ని శుభ్రపరచి, ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారుపవిత్రమైన లడ్డూ నెయ్యిని కల్తీ చేసిన దోషులను కటినంగా శిక్షించాలని ర్యాలీ నిర్వహించారు..ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వ్యవస్థలంటే విలువలేని వైకాపా ప్రభుత్వం హద్దులేని దోపిడీలు చేసిందని, అనేక అవకతవకలతో పరమపవిత్రమైన టిటిడి ఆలయం పవిత్ర దెబ్బతీసేలా వ్యవహారం చేసారని, నేడు కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రస్తుత టిటిడి చైర్మన్ బి. ఆర్. నాయిడు ఆధ్వర్యంలో టిటిడి లో అన్ని వ్యవస్థలను సరిచెస్తూ, భక్తుల మనోభావాలకు పెద్ద పీట వేస్తూ పర్యవేక్షణ జరుగుందని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దొమ్మేటి రమణ కుమార్, టౌన్ టిడిపి అధ్యక్షులు కట్ట సత్తిబాబు, పొద్దోకు నారాయణరావు,ములపర్తి బాలకృష్ణ, సరిపెల్ల శ్రీను రాజు, సరిపెల్ల నాగరాజు,గొల్లపల్లి గోపి, యాళ్ల ఉదయ్, దివి మహాలక్ష్మి, మెండి కమల,అడబాల సతీష్ తాడి జానకిరామ్, గోదాసి గణేష్, నిమ్మకాయల విష్,కుమార్, విల్ల వీరాస్వామి నాయుడు, జాగు సత్తిబాబు, సురేష్ దంగేటి, రామలింగేశ్వరరావు,శ్రీను,నరసింహమూర్తి, కాశి లాజర్, నీతి పూడి వంశీ, దాట్ల బాబు, కొత్తలంక ఎంపీటీసీ, బూరుగు కళ్యాణ్, పండు ,మొదలగువారు పాల్గొన్నారు

# పవర్ లిఫ్టింగ్లో సత్తా చాటిన విద్యార్థులు



**నందవరం జనవరి 29 (ప్రజాజ్యోతి ):** ఉమ్మడి కర్నూలు జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లాస్థాయి ఎంపిక పోటీల్లో నందవరం జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు జగన్, పవన్ కుమార్ అద్భుత ప్రతిభ కనబరిచారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల హెచ్ఎం రామకృష్ణరాజు తెలిపారు. కఠినమైన పోటీ మధ్య తమ శక్తి సామర్థ్యాలను చాటుతూ ఈ విజయం సాధించారన్నారు. విద్యార్థులను హెచ్ఎంతో పాటు పాఠశాల సిబ్బంది అభినందించారు.ఈ కార్యక్రమం లో పాఠశాల ఉపాధ్యాయులు, టీచర్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

# అంతర్వేది శ్రీ లక్ష్మి నరసింహ స్వామి తిరునాళ్లలో ఐ ఈ సి స్టాల్ దొర హెచ్ఐవి / ఎయిడ్స్ పై అవగాహనా కల్పిస్తున్న జనకళ్యాణ్ ప్రివేన్షన్ యూనిట్ సిబ్బంది.




**అంతర్వేది ప్రజా జ్యోతి :** డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వైద్యాధికారి ఆదేశాల మేంకు మరియు జిల్లా ఎయిడ్స్ ఉ లెప్రసీ మరియు టీ బి ఆఫీసర్ డాక్టర్ భరత్ లక్ష్మి పర్యవేక్షణ లో జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ వారి డైరెక్షన్స్ ప్రకారం జాతరకు తరలి వచ్చే ప్రజానీకానికి హెచ్ఐవి / ఎయిడ్స్ వ్యాధిపై అవగా హన కలిపించటానికి ఏర్పాటు చేసిన ఐ ఈ సి స్టాల్ ద్వర శ్రీ లక్ష్మి నరసింహ స్వామి జాతరకు వస్తున్న ప్రజానీకానికి జనకళ్యాణ్ ప్రీవెన్షన్ యూనిట్ టీ ఐ సిబ్బంది తో హెచ్ఐవి/ ఎయిడ్స్ పట్ల అవగాహనా కల్పించటఓ జరిగింది కంపత్రాలు పంపినిచెయ్యటఓ, పోస్టర్లు ప్రెసెంటేషన్ చెయ్యటం ఐ ఈ సి స్టాల్ ను సందర్శించిన ప్రజానీకానికి హెచ్ ఐ వి/ ఎయిడ్స్ ఏ విధంగా వ్యాపిస్తుంది, నివారణ మార్గాలు ఏంటి, ఈ వ్యాధి సోకాకుండా ఎట్లాంటి జాగర్తలు తీసుకోవాలి మరియు హెచ్ ఐ వి / ఎయిడ్స్ పట్ల అనుమానలా నివృత్తి కొరకు సంప్రదించవలసిన జాతీయ టోల్ ఫ్రీ నెంబర్ 1097 గురించి కుడా ప్రజలకు అవగాహనా కల్పించటం జరుగుతుంది అని ఈ స్టాల్ ఫిబ్రవరి 2 వ తారీకు వరకూ అనిర్వహించడం జరుగుతుంది అని జిల్లా అదనపు వైద్యధికారి ఎయిడ్స్ / లెప్రసీ ఆఫీసర్ డాక్టర్ భరత్ లక్ష్మి తెలియచేయ్యటం జరిగింద 3 వ రోజు ఐ ఈ సి స్టాల్ నిర్వహణలో అమలాపురం జనకళ్యాణ్ వెల్ఫేర్ సొసైటీ ప్రీవెన్షన్ యూనిట్ సిబ్బంది ఏ ఎన్ ఏం కౌన్సిలర్ ఖ. వెంకట రమణి, ఔట్రీచ్ వర్కర్ చిన్నం శాంతి, పీర్ ఎడ్యుకేటర్స్ గుర్రాల అమల, పోతుల రామలష్మి,, గుత్తుల లక్ష్మి మొదలగు వారు పాల్గొనటం జరిగింది ఈ ఐ ఈ సి స్టాల్ నుహెల్త్ క్యాంపు ఇంచార్జ్ రామేశ్వరం ప్రాథమిక ఆరోగ్యకేంద్రం మెడికల్ ఆఫీసర్ అయినా సూరజ్ పర్యవేక్షణ లో నిర్వహించటం జరుగుతుంది అని తెలిపారు

# కోనసీమ జిల్లాలో మిగిలిన 5 బార్లకు నోటిఫికేషన్ విడుదల

**ముమ్మిడివరం ప్రజాజ్యోతి :** డా. బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో మిగిలి ఉన్న 5 బార్లకు సంబంధించి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ అధికారులు గెజిట్ నోటిఫికేషన్ (నెం. 2/2026) విడుదల చేశారు. ఈ నోటిఫికేషన్ ప్రకారం అమలాపురం, ముమ్మిడివరం, రామచంద్రాపురం ప్రాంతాల్లోని బార్లకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నారు.
ముఖ్య వివరాలు:మొత్తం బార్ల సంఖ్య: 5 (ఐదు)ప్రాంతాల వారీగా ఖాళీలు:అమలాపురం పట్టణం: 2రామచంద్రాపురం: 2ముమ్మిడివరం: 1దరఖాస్తుల స్వీకరణ: ఆసక్తి గల ఔత్సాహి కులు ఈ రోజు (28-01-2026) నుండి వచ్చే నెల 4వ తేదీ (04-02-2026) సాయంత్రం 5.00 గంటల వరకు దరఖాస్తులు సమర్పించవచ్చు.స్వీకరించే స్థలం: జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ కార్యాలయం, AIMS కాలేజ్ (2వ అంతస్తు), ముమ్మిడివరం.లాటరీ (డ్రా) వివరాలు: దరఖాస్తు చేసుకున్న వారికి ఫిబ్రవరి 5వ తేదీ (05-02-2026) ఉదయం 8.00 గంటలకు జిల్లా కలెక్టర్ వారి ఆధ్వర్యంలో 'డ్రా' నిర్వహించబడుతుంది. అమలాపురంలోని కలెక్టరేట్ కార్యాలయ ప్రాంగణంలో ఉన్న 'గోదావరి భవన్'లో జరుగుతుందని జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారి ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు.

# గొల్లగూడెం శివాలయాన్ని సందర్శించిన చింతూరు ఐటీడీఏ పీఓ శుభం నోక్వాల్

### కాకతీయుల కాలం నాటి శివాలయ అభివృద్ధికి ఐటీడీఏ పీఓ హామీ

### గోదావరి పుష్కరాల నేపథ్యంలో ఘాట్ల పరిశీలన

### పురాతన ఆలయంలో ప్రత్యేక పూజలు





**ఎటపాక, జనవరి 29 (ప్రజాజ్యోతి):** 2027 సంవత్సరంలో నిర్వహించనున్న గోదావరి పుష్కరాలను దృష్టిలో పెట్టుకొని, ఎటపాక మండలంలో పుష్కర ఘాట్ల పరిశీలన నిమిత్తం చింతూరు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి శుభం నోక్వాల్ గురువారం మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వల్లభనేని చందు అభ్యర్థన మేరకు, త్రిపురపెంటవీడు పంచాయతీ పరిధిలోని గొల్లగూడెం గ్రామంలో గోదావరి నది ఒడ్డున ఉన్న కాకతీయుల కాలానికి చెందిన పురాతన శివాలయాన్ని సంబంధిత అధికారులతో కలిసి సందర్శించారు. ఆలయ ప్రాముఖ్యత, భక్తుల రద్దీ, గొల్లగూడెం ప్రధాన రహదారి నిర్మాణం, నూతన పుష్కర ఘాట్ ఏర్పాటు అవసరం వంటి అంశాలను స్థానిక నాయకులు బాచినేని మల్లేశ్వరరావు, దుద్దుకూరి సతీష్, బలుసు సునీల్, రావి విజయ్, అలాగే స్థానిక మత్స్యకారులు ప్రాజెక్టు అధికారికి వివరించారు. ఈ విషయాలపై సానుకూలంగా స్పందించిన పీఓ శుభం నోక్వాల్, భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకునే ఈ పురాతన శివాలయాన్ని సమగ్రంగా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే నూతన పుష్కర ఘాట్ ఏర్పాటు దిశగా అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం బ్రహ్మసూత్రం కలిగిన శివలింగానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎటపాక మండల ఎమ్మార్వో శ్రీనివాసరావు, ఎంపీడీవో, స్థానిక నాయకులు నలజాల శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొని సంతృప్తి వ్యక్తం చేశారు.

## ఎమ్మెల్యే వసంత ఆదేశాలతో రెడ్డిగూడెంలో దివ్యంగునికి ట్రై సైకిల్ అందజేత...!!





**జి.కొండూరు:( జనవరి 29,ప్రజా జ్యోతి రిపోర్టర్ బి.నాగేశ్వరరావు):** మైలవరం నియోజక వర్గం ఎమ్మెల్యే వసంత గురువారం రెడ్డిగూడెంలో పలు అభివృద్ధి పనుల శంకుస్థాపనలో పాల్గొన్నారు. అక్కడికి వచ్చిన మల్లాది కార్తీక్ అనే దివ్యంగుడిని గుర్తించిన ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు ఆయన్ని పలుకరించగా తన అవసరం గురించి ఎమ్మెల్యే కి తెలిపారు. దీనిపై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు తక్షణమే అతనికి ట్రై సైకిల్ ఇవ్వాలని ఆదేశించారు. ఈ సందర్భంగానే ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు అదేశాలతో కదిలిన కూటమి నేతలు, అధికార యంత్రాంగం రెండు రోజుల్లోనే అతనికి రూ. 70 వేలు విలువైన మూడు చక్రాల ఎలక్ట్రిక్ సైకిలును అందజేశారు. స్థానిక నాయకులు గురువారం మల్లాది కార్తీక్ కు ట్రై సైకిల్ అందజేయగా, అతని ఆనందానికి అవధులు లేకుండా పోయింది. తన అవసరం తీర్చిన ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు గారికి, కూటమి నేతలకు కార్తీక్ కృతజ్ఞతలు తెలిపాడు.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ సంక్షేమం వస్త్ర పరిశ్రమశాఖ మంత్రి సవిత మేడం వస్తున్న సందర్భంగా పిలుపునిచ్చిన సాగే గోవిందు



**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు :** గుత్తికి విచ్చేయు చున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ సంక్షేమం, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల సంక్షేమం, జౌళి ఓ వస్త్ర పరిశ్రమ శాఖ మంత్రి సవిత మేడంలివస్తున్న సందర్భంగా విజయవంతం చేయాల్సిందిగా పిలుపునిచ్చిన సాకే గోవింద్ గౌరవనీయులైన అనంతపురం జిల్లా ప్రజలకు... గుత్తి ప్రజలకు...ప్రజా సంక్షేమమే లక్ష్యంగా, రాష్ట్ర అభివృద్ధే ధ్యేయంగా, కూటమి ప్రభుత్వాన్ని విజయపథంలో ముందుకు నడిపిస్తున్న మా గౌరవ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మరియు గుత్తి--పామిడి నియోజకవర్గ ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ అన్న ఆదేశాల మేరకు...ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి భద్రతకు ప్రతీకగా నిలిచిన, ప్రజల కోసం పోరాడే ధైర్యవంతమైన నాయకురాలు, గౌరవ సవిత మేడం బీసీ సంక్షేమం, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల సంక్షేమం, జౌళి ఓ వస్త్ర పరిశ్రమ శాఖ మంత్రి మేడం గుత్తి పట్టణానికి అడుగుపెడుతున్నారు!ఇది ఒక సాధారణ పర్యటన కాదు...ఇది ప్రజల పాలనకు దిశానిర్దేశం చేసే పర్యటన!ఇది కూటమి ప్రభుత్వ విజయయాత్రలో ఒక చరిత్రాత్మక ఘట్టం!కావున...టీడీపీనాయకులారా...కార్యకర్తలారా...అభిమానులారా...గుత్తి పజలారా...ప్రతి ఒక్కరూ కులాలు, వర్గాలు, భేదాలు మరిచి, భారీ సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని జనసంద్రంగా మార్చి, మా నాయకత్వానికి మన శక్తిని, ఐక్యతను చాటుదాం!ప్రజా పాలనలో కొత్త అధ్యాయాన్ని రాస్తున్నప్రతి ఎమ్మెల్యేకు...ప్రతి మంత్రికి...ప్రజల కోసం రాత్రింబవళ్ళు కష్టపడుతున్న కూటమి ప్రభుత్వానికిమా హృదయపూర్వక శుభాకాంక్షలు... జై హో...గుంతకల్లు రెవిన్యూ డివిజన్ఎస్సీ ఓ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు సాకే గోవింద్మరియుచాకలి రవిమల్లికార్జునడా. హరిబాబు

## కెరీర్ ఫెస్ట్‌లో జిల్లాస్థాయిలో ద్వితీయ బహుమతి సాధించిన రుద్రవరం ఆదర్శ పాఠశాల విద్యార్థులు




**రుద్రవరం ప్రజా జ్యోతి న్యూస్ జనవరి 28 :** నంద్యాల జిల్లాలో డిపార్ట్మెంట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్, సమగ్ర శిక్షా ఆధ్వర్యంలో ఈ రోజు నంద్యాల జిల్లా లో జిల్లా స్థాయిలో నిర్వహించిన కెరీర్ ఫెస్ట్ ఓ ఎక్స్పో కార్యక్రమంలోరుద్రవరం ఆదర్శ పాఠశాల విద్యార్థులు జిల్లాస్థాయిలో ద్వితీయ బహుమతి (2వ ప్రైజ్) సాధించడం గర్వకారణంగా నిలిచింది అని ప్రిన్సిపాల్ సంగెపు నాగేశ్వర రావు అన్నారు. జిల్లా అధికారి ఏపీసి నిత్యానంద రాజు , జి.సీ డీ.ఓ సువర్చల చేతుల మీదుగా బహుమతి అందుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో 9 వ తరగతి విద్యార్థులు కృప వర్ధన్, చరణ్ కుమార్, సలీం, భార్గవ, సంతోష్, అభిషేక్ అనే విద్యార్థులు తమ నవీన ఆలోచనలు, సృజనాత్మకత, నైపుణ్యాలను ప్రదర్శిస్తూ జడ్జీల ప్రశంసలు అందుకుని ఈ ఘన విజయం సాధించారు. జిల్లాలోని అనేక పాఠశాలల మధ్య జరిగిన పోటీలో రుద్రవరం ఆదర్శ పాఠశాల విద్యార్థులు తమ ప్రతిభను నిరూపించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీ సంగెపు నాగేశ్వర రావు మాట్లాడుతూ,"విద్యార్థుల విజయంలో మా ఉపాధ్యాయుల అంకితభావం, అదేవిధంగా గౌరవ జే . డీ తెహారా సుల్తానా , ఏ. ఎం. ఓ లో,జిల్లా విద్యా శాఖ అధికారులు, మండల విద్యా శాఖ అధికారులు,తల్లి తండ్రులు ,పెద్దలు, నాయకులు కార్యకర్తలు అభిమానులు అందరూ సహాయంతో విజయం సాధించింది అని అన్నారు. ఇదే మా పాఠశాల విద్యార్థుల ప్రతిభకు నిదర్శనం" అని తెలిపారు. ఈ విజయానికి విద్యార్థులకు మార్గదర్శకత్వం అందించిన అగ్రికల్చర్ ట్రైనర్ జ్యోతి ప్రియ, ఐటీ ట్రైనర్ హరి కృషిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ ఘన విజయంపై పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ రజినీ, నాజియా మున్నిస బేగం మరియు ఉపాధ్యాయ బృందం, సిబ్బంది, తల్లిదండ్రులు విద్యార్థులను హృదయపూర్వకంగా అభినందించారు.

## వ్యాపారస్తులకు ట్రేడ్ లైసెన్స్ తప్పనిసరి

### మున్సిపల్ కమిషనర్ శ్రీధర్




**కనిగిరి జనవరి 29 ప్రజాజ్యోతి :** కనిగిరి పట్టణంలో హోటళ్లు, కిరాణ, వ్యాపార సముదాయాల యజమానులు తప్పని సరిగా మున్సిపాలిటి నుంచి ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలని మునిసిపల్ కమీషనర్ పర్వతనేని శ్రీధర్ అన్నారు. గురువారం కనిగిరి పురపాలకసంఘము కార్యాలయంలో ఇంటిపన్నులు, బిల్డింగ్ ప్లాన్, ట్రేడ్ లైసెన్సుల జారీ, పునరుద్ధరణలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషనర్ పి. శ్రీధర్ మాట్లాడుతూ ట్రేడ్ లైసెన్సుల ఫీజుల రూపంలో పురపాలకసంఘము ఆదాయం రావాల్సి ఉందని, వాటిపై శానిటరీ సెక్రెటరీలు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. శానిటేషన్ సెక్రటరీలను ఆయా సచివాలయ పరిధిలో పర్యటించేలా చూడాలని, ప్రతి దుకాణదారుడు, వ్యాపారస్తుడు ట్రేడ్ లైసెన్స్‌ను తీసుకునేలా, పునరుద్ధరణ చేసుకునేలా ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు. వ్యాపారుస్తులందరూ తప్పని సరిగా ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలని లేనట్లయితే చర్యలు తప్పవని హెచ్చరించారు. రానున్న వేసవి దృష్ట్యా పట్టణంలో నీటి ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ సిబ్బంది తెలిపారు. ఆర్థిక సంవత్సరం త్వరలో ముగుస్తున్నందున ఆస్తి పన్నులు మరియు నీటి పన్నుల వసూళ్ళు వేగవంతం చేయాలన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మార్చితో ముగుస్తున్నందున బకాయి ఉన్న మిగిలిన పన్నుల వసూళ్ళను వేగవంతం చేయాలని, డిమాండ్‌కు తగ్గట్టుగా లక్ష్యాన్ని చేరుకోవాలన్నారు. పట్టణ ప్రణాళికా సిబ్బంది అనధికార కట్టడాలను గుర్తించి సంబధిత యజమానులకు నోటీసులు ఇచ్చి బిపిఎస్, ఎల్.ఆర్.ఎస్ స్కీం ద్వారా చలనాలు కట్టించేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో మేనేజర్ ప్రసాద్, అసిస్టెంట్ ఇంజనీర్ కోటేశ్వరరావు, శానిటరి ఇన్స్పెక్టర్ నాయబ్ రసూల్, మునిసిపల్ సిబ్బంది పూర్ణిమ, చెన్నకేశవ, సాయి, సుబ్రహ్మణ్యం, పవన్, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ట్రాన్స్ఫార్మర్లను దొంగిలించిన వారిని అదుపులోకి తీసుకున్న పోలీసులు



**కనిగిరి జనవరి 29 ప్రజాజ్యోతి:** మార్కాపురం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కనిగిరి డిఎస్పి పి, సాయి ఈశ్వర యశ్వంత్, కనిగిరి సీఐ శ్రీనివాసులు ఆధ్వర్యంలో హెచ్ఎంపాడు ఎస్సై కే మాధవరావు, వారి సిబ్బందితో కలిసి స్పెషల్ టీం గా ఏర్పడి ఇటీవల కాలంలో కనిగిరి, హెచ్ఎం పాడు మరియు సిఎస్పురం మండలాల్లో వివిధ గ్రామాల్లో పొలంలో ఉన్న ట్రాన్స్ఫార్మర్లను పగులుగొట్టి అందులోని రాగి తీగను దొంగిలించుకుని పోయే దొంగలు అయినా నాగులూరి అంకబాబు, నాగులూరి దుర్గాప్రసాద్, నల్లగట్ల వెంకటనారాయణను గురువారం ఉదయం 11:30 గంటలకు కనిగిరి పాదిలి రోడ్ లోని పొగాకు బోర్డు వద్ద ముద్దాయిలను ముగ్గురు వ్యక్తులను అదుపులోనికి తీసుకుని వారి వద్ద నుండి 13 ట్రాన్స్ఫార్మర్ల నుండి దొంగిలించిన 155 కిలోల రాగి తీగ దాని విలువ: 1,51,600/- ను హెచ్ఎంపాడు ఎస్ఐ కే మాధవరావు, వారి సిబ్బందితో కలిసి ముద్దాయిల వద్ద నుండి స్వాధీనం చేసుకొని అనంతరం కనిగిరి కోర్టులో రిమాండ్ నిమిత్తం హాజరు పరచడమైనది. పై కేసులలో ప్రత్యేక శ్రద్ధ పెట్టి రికవరీ చేసినటువంటి హెచ్ఎంపాడు ఎస్ఐ కే.మాధవరావు ని మరియు సిబ్బందిని కనిగిరి డిఎస్పి పి.సాయి ఈశ్వర యశ్వంత్,అభినందించారు.

## డిప్యూటీ తహసీల్దార్ గా వెంకట భరత్



**శిరివెళ్ల ప్రజా జ్యోతి న్యూస్ జనవరి 29:** సిరివెళ్ల మండల పరిధిలోని కోటపాడు గ్రామ యువకుడు పాశం వెంకట భరత్ డిప్యూటీ తాసిల్దార్ ఉద్యోగం సాధించారు. ఏపీపీఎస్సీ గ్రూప్--2 ఫలితాల్లో విజయం సాధించి డిప్యూటీ తహశీల్దార్ ఉద్యోగం సాధించడం పట్ల బంధుమిత్రులు గ్రామస్తులు అభినందనలు తెలియజేశారు. కోటపాడు గ్రామానికి చెందిన పాశం రామగోపాల్ పాశం ప్రమీల దంపతులకు మారుడు గతంలో వీఆర్వోగా ఉద్యోగం సాధించి ఉద్యోగ విధులు నచ్చక రిజైన్ చేసి కృషి పట్టుదలతో గ్రూప్ 2 సాధించి డిప్యూటీ తాసిల్దారుగా ఎంపిక అయినట్లు పేర్కొన్నారు. డీటీగా ఎంపిక అయిన వెంకట భరత్ సోదరుడు చిత్తూరు జిల్లా కుప్పం రూరల్ సర్కిల్లో సబ్ ఇన్స్పెక్టర్గా విధులు నిర్వహిస్తున్నట్లు పాశం రామగోపాల్ పేర్కొన్నారు నేడు వెంకట భరత్ డిటిగా ఉద్యోగం సాధించడం వెనక తల్లి తండ్రి అన్న వెంకట మోహన్ వదిన మౌనిక ప్రోత్సాహం ఎంతగానో ఉన్నదని వెంకట భరత్ తెలియజేశారు. వీరారెడ్డిపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్లో పదవ తరగతి వరకు చదివి ఇంటర్ మరియు బీటెక్ నంద్యాలలో పూర్తి చేసినట్లు గ్రామీణ స్థాయి విద్యార్థి ఉన్నత ఉద్యోగాలు సాధించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఐఏఎస్ సాధించడమే తన లక్ష్యంగా పెట్టుకున్నట్లు డిప్యూటీ తాసిల్దార్ వెంకట భరత్ పేర్కొన్నారు.

## రామాపురం క్షేత్రం లో ఉత్తర ద్వారం ద్వారా దర్శనం





**జనవరి 29 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** భీష్మ ఏకాదశి సందర్భంగా గురువారం కమలాపురం మండలంలోని రామాపురం పుణ్యక్షేత్రంలో భక్తులు ఉత్తర ద్వార దర్శనం ద్వారా మోక్ష నారాయణ దర్శనం చేసుకున్నారు. శ్రీ వల్లి దేవసేన సమేత ద్వికందర షణ్ముఖ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కొలువైన శ్రీ రామాపురం మహా పుణ్యక్షేత్రంలో గురువారం ఉత్తర ద్వారం నుంచి దేవదేవులు దర్శనం ఇచ్చారు. ఈ ప్రపంచంలోనే అత్యంత పురాతన విగ్రహ మూర్తులైన శ్రీ మోక్ష నారాయణ స్వామి శ్రీ వల్లి దేవసేన సమేత ద్వికందర షణ్ముఖ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవతా మూర్తులు కు ప్రతిరోజు నిత్య కల్యాణాలు జరిగే ఈ ఆలయంలో ప్రతినెల శుక్లపక్ష ఏకాదశి రోజున ఉత్తర ద్వారం తెరుస్తారని అన్ని ఆలయాలలో సంవత్సరానికి ఒకసారి మాత్రమే ఉత్తర ద్వారం తెరుస్తారు, కానీ ఈ ఆలయంలో సంవత్సరానికి 12 సార్లు ఉత్తర ద్వారం తెరవడం ఒక విశిష్ట ప్రత్యేకత. శ్రీ మహావిష్ణువు మోక్ష అవతారంలో ఈ భువిలో ఎక్కడా లేనివిధంగా మోక్షమార్గం చూపుతూ వెలిసి ఉండడం ఈ ఆలయంలోని మూలవిరాట్ లోని ప్రత్యేకత. గత 15 సంవత్సరాలుగా ఆలయ పునః ప్రతిష్ఠ అనంతరం ప్రతినిత్యం హరిహర దేవత మూర్తులైన మహాలక్ష్మి మోక్ష నారాయణ స్వామికి శ్రీ వల్లి దేవసేన సుబ్రహ్మణ్య స్వామికీ ఒకే వేదికపైన కళ్యాణ్ నిర్వహిస్తుంటారు. భీష్మ ఏకాదశి సందర్భంగా ఆలయంలో అభిషేకాలు అర్చనలు, ప్రత్యేక అలంకరణ భక్తులకు అన్నప్రసాద వితరణ ఏర్పాట్లు చేశారు. సాయంత్రం మాడవీధుల్లో స్వామివారి ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ ప్రధాన సేవకులు కాశీభట్ల సత్య సాయినాథ్ శర్మ అన్ని ఏర్పాట్లు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకున్నారు. గోవింద ఆలయం మారుమోగింది. వేంపల్లి ఆర్యవైశ్య మహిళలు విష్ణు పారాయణం నిర్వహించారు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని ఉత్తర ద్వార దర్శనం ద్వారా సంఖ్యలో భక్తులు దర్శించుకోవడం జరిగింది.


## శ్రీ పార్వతీ కుండాలేశ్వరస్వామి వేణుగోపాల స్వామి కళ్యాణ మహోత్సవాలు





**కాట్రేనికోన ప్రజాజ్యోతి:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజ కవర్గం కాట్రేనికోన మండలం వైభవోపేతంగా గ్రామోత్సవంతో ప్రారంభమైన శ్రీ పార్వతీ కుండలేశ్వర స్వామి మరియు క్షేత్రపాలకుడు శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి వార్ల పాంచాహన్ని క దివ్య కళ్యాణ మహోత్సవాలు. భీష్మ ఏకాదశి మహా పర్వదినాన్ని పురస్కరించుకొని కుండలేశ్వర క్షేత్రంలో ఈ రోజు లగాయతు అనగా జనవరి 28 నుండి ఫిబ్రవరి 2వ తేదీ వరకు శ్రీ కుండలేశ్వర స్వామి వారికి టీటీడీ వార్షిక సత్కార పండితులు బ్రహ్మశ్రీ కాళ్ళకూరి సూరిపండు శివాచార్య వారి బ్రహ్మత్వం లో అర్చకులు డాక్టర్ కాళ్ళ కూరి కామేశ్వరరావు నేతృత్వంలో పార్వతీ కుండలేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్స వాలు మరియు క్షేత్రపాలకుడైన శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని నడవపల్లి వాస్తవ్యులు కీర్తిశేషులు గ్రంధి చిన సూర్యం కుటుంబీకుల యాజమాన్యంలో శ్రీమాన్ పెద్దింటి విజయ సారధి లక్ష్మీప్రసాదాచార్యులు వారి బ్రహ్మత్వంలో శ్రీమాన్ సుదర్శనం కృష్ణ ప్రసాదాచార్యులు వారి నేతృత్వంలో ఆలయ కార్య నిర్వహణాధికారి వారైన శ్రీమతి కొర్లపాటి సూర్య వెంకట దుర్గ వారి పర్యవేక్షణలో దేవాదాయ ధర్మాదాయ శాఖ తరపున కళ్యాణ ఏర్పాట్లు చేసి కళ్యాణాల అనంతరం భక్తులకు ప్రసాద వితరణ చేసిరి...

## శ్రీ జమ్ముల పరమేశ్వరి దేవి కి ప్రత్యేక పూజలు



**నందవరం జనవరి 29(ప్రజా జ్యోతి):** ముగతి గ్రామంలో ఆలయ ధర్మకర్త టిడిపి బిసి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఈరన్న గౌడ్ ఆధ్వర్యంలో శ్రీ జమ్ముల పరమేశ్వరి దేవి ఆలయం నిర్మించి మొదటి సంవత్సరం కావడంతో గురువారం అమ్మవారికి పూజలు నిర్వహించారు. ముందుగా గణపతి పూజ కుంకుమ అర్చన, ఆకు పూజ చేసిన గ్రామ ప్రజలు కొబ్బరికాయ కొట్టి నైవేద్యం, మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ ధర్మకర్త ఈరన్న గౌడ్ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ మాధవరావు దేశాయ్, రైస్ మిల్లు నారాయణ రెడ్డి, మండల సెక్రటరీ భార్గవ్ యాదవ్ హెచ్.పీ గ్యాస్ భాస్కర్ రెడ్డి, రాఘవేంద్ర రెడ్డి, గజేంద్ర రెడ్డి, బ్రహ్మానంద రెడ్డి, గ్రామ సర్పంచ్ వైసీపీ విరుపాక్షి రెడ్డి, టిడిపి గ్రామ అధ్యక్షులు గుగురి నరసింహులు, కొండారెడ్డి కాపు వీరారెడ్డి,ఫీల్డ్ అసిస్టెంట్ కదుబురి, శ్రీనివాసులు, మంత్రికి రాజు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పోరుమామిళ్ల మార్కెట్ యార్డ్ పనులపై చైర్మన్ సుప్రజ వినతి



**పోరుమామిళ్ల అర్బన్ జనవరి 29 (ప్రజా జ్యోతి ప్రతినిధి)**బద్వేల్ మార్కెట్ యార్డ్ చైర్మన్ సుప్రజ గారు, వ్యవసాయ ఉప మార్కెటింగ్ సంచాలకులు (జీశీఅఔ ఐఆఏఏవఏశీఏ) శ్రీమతి లావణ్య మేడం గారిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సమావేశంలో పోరుమామిళ్ల ప్రాంత రైతులకు ప్రయోజనం చేకూర్చే పలు కీలక అంశాలపై చర్చించారు.మార్కెట్ యార్డ్ పూర్తి పోరుమామిళ్లలో పెండింగ్‌లో ఉన్న ఉప మార్కెట్ యార్డ్ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి, రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని చైర్మన్ కోరారు.అధికారి స్పందన: దీనిపై లావణ్య మేడం సానుకూలంగా స్పందిస్తూ, పనులు వేగవంతం అయ్యేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.రైతు బజార్ ఏర్పాటు: పోరుమామిళ్ల కేంద్రంగా కొత్త రైతు బజార్ ఏర్పాటుకు ఉన్న సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని, తద్వారా స్థానిక రైతులకు, వినియోగదారులకు మేలు జరుగుతుందని సుప్రజ గారు విన్నవించారు.ఈ పనులు పూర్తయితే పోరుమామిళ్ల చుట్టుపక్కల ప్రాంతాల రైతులకు తమ పంటను అమ్ముకోవడానికి రవాణా భారం తగ్గి, మంచి ధర లభించే అవకాశం ఉంటుంది అని పేర్కొన్నారు

# పోరుమామిళ్ల లో భగవద్గీత ప్రచార రథం




**పోరుమామిళ్ల అర్బన్ జనవరి 29(ప్రజా జ్యోతి ప్రతినిధి):** అంతర్జాతీయ కృష్ణ చైతన్య సంఘం (ఇస్కాన్) పొద్దుటూరు వారి ఆధ్వర్యంలో భగవద్గీత భాగవతం గురించి ఎద్దుల రథంలో ప్రచారం చేస్తూ నేడు పోరుమామిళ్ల కు వచ్చింది. పట్టణంలో ఈ రథం పయనిస్తూ హిందువులకు భగవద్గీత గురించి భాగవతం గురించి వివరిస్తూ ప్రతి హిందు భగవద్గీతను చదివి ఆచరించాలని వారు పేర్కొన్నారు ఈ యాత్ర ఆంధ్రప్రదేశ్ మొత్తం పర్యటిస్తుందన్నారు పొద్దుటూరులోని ఇస్కాన్ టెంపుల్ నుండి ప్రారంభమైన యాత్ర ఎర్ర గుంట్ల, ముద్దనూరు, కమలాపురం, వేంపల్లి, పులివెందుల,కడప, మైదుకూరు మీదుగా పోరుమామీళ్ల కు చేరుకున్నది ఈ యాత్రలో ఎంతో ఆకర్షణనియమైన సింహాద్రిపురం ఎద్దులతో ఈ రథం నడుస్తుంది ఆ ఎద్దులకు అది పెద్ద బలమైన కొమ్ములు భారీ శరీరంతో ఎద్దులు ఎంతో ఆకర్షణంగా నిలిచాయి. వాటి సాయంతో ఈ రథయాత్ర కొనసాగుతుంది హరే కృష్ణ హరేకృష్ణ కృష్ణ కృష్ణ హరే, హరే రామ, హరేరామ, రామ రామ హరే, అంటూ ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో గీతా సారాంశం, ఆనంద నిధి శ్రీకృష్ణ భగవాన్, రాజవిద్య, అనేక పుస్తకాలను హిందువులకు ఉచితంగా పంపిణీ చేశారు కడప జిల్లాల ముగించుకుని ఆంధ్రప్రదేశ్ మొత్తం పర్యటిస్తామని భగవద్గీత, భాగవతం, ప్రచారం చేస్తూ తమ పర్యటన కొనసాగుతుందన్నారు.

# కోటపాడు లో దోమలపై దండయాత్ర



**శిరివెళ్ళ ప్రజా జ్యోతి న్యూస్ జనవరి 29 :** శిరివెళ్ల మండల పరిధిలోని కోటపాడు గ్రామంలో వాడవాడలా ఫాగింగ్ మిషన్ తో దోమలపై దండయాత్ర నిర్వహించినట్లు గ్రామపంచాయతీ కార్యదర్శి మనోహర్ పేర్కొన్నారు.గ్రామ సమీపంలో సాగునీరు ఉండడం గ్రామం చుట్టూ మాగాని పంటలు ఉండడం వల్ల దోమలు గ్రామంలోకి ప్రవేశిస్తున్నాయని గ్రామస్తులు తెలిపారు. వెంటనే స్పందించిన కార్యదర్శి దోమల నివారణకు ఫాగింగ్ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలియజేశారు. పెరుగుతున్న దోమల ఉధృతిని తగ్గించి, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా ఈ కార్యక్రమం చేపట్టామన్నారు.కోటపాడు గ్రామంలో జరుగుతున్న ఫాగింగ్ పనులను స్వయంగా పాల్గొని పర్యవేక్షించారు. గ్రామంలోని ప్రతి వీధిలో ప్రతి మురుగు నీటి కాలువల వద్ద ఫాగింగ్ చేపించినట్లు తెలిపారు.గ్రామంలోని ప్రజలు నివాస పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, పారిశుధ్య నిర్వహణలో సహకరించాలని కోరారు.కోటపాడు గ్రామ ప్రజలు తీసుకున్న ఫాగింగ్ చర్య పట్ల హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు.

# రేకలకుంట ఎస్సీ కాలనీ స్మశాన వాటిక నిర్మాణానికి భూమి పూజ



**జనవరి 29 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** మైదుకూరు నియోజకవర్గ ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్మశాన వాటికల అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా, రేకలకుంట పంచాయతీలోని ఎస్సీ కాలనీకి సంబంధించిన స్మశాన వాటిక నిర్మాణానికి ఈరోజు భూమి పూజ నిర్వహించారు. గ్రామీణ ప్రాంత ప్రజల కు మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ చేపట్టిన ఈ కార్యక్రమం ద్వారా, ఏళ్లుగా స్మశానానికి సరైన వసతులు లేక ఇబ్బందులు ఎదుర్కొం టున్న ఎస్సీ కాలనీ ప్రజలకు ఊరట కలగనుంది.ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు, మాజీ మండల అధ్యక్షులు మాలేపాటి సుబ్బారావు, కడప జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు కానాల మల్లికార్జునరెడ్డి, పెరుగు వీరయ్య, భూతప్ప నాయుడు పాల్గొన్నారు. అలాగే ఉపాధి హామీ సిబ్బంది ఏపీఓ టి.హరి కృష్ణ, ఈ.సి. జగన్, ఫీల్డ్ అసిస్టెంట్ మల్లికార్జున, టిడిపి కార్యకర్తలు, తదితరులు హాజరయ్యారు.స్మశాన వాటిక నిర్మాణం త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఈ సందర్భంగా నాయకులు సంబంధిత అధికారులను కోరారు.

# ఎవరి చేసిన పాపాలు వారే అనుభవించాలి..

## సాక్షాత్తు శ్రీ వెంకటేశ్వర స్వామి లడ్డు ప్రసాదాన్ని కల్తీ చేయటం సిగ్గుచేటు

## టిడిపి మండల కన్వీనర్ ఖాసింవలి..



**నందవరం జనవరి 29 (ప్రజా జ్యోతి) :** మండలంలోని టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టిడిపి మండల కన్వీనర్ ఖాసీంవలి మాట్లాడుతూ ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బి వి జయ నాగేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు వైసిపి ప్రభుత్వం లో మీరు చేసిన పాపాలు మీ చిన్నాన్నను ఇంట్లో మీరు చంపుకుంటే ఆరోజు మీ గత వైసిపి ప్రభుత్వంలో ఉన్న సాక్షాలు మీకు అంత తెలుసు కాబట్టి ఈరోజు ఎంతో పవిత్రంగా కొలిచే శ్రీ వెంకటేశ్వర స్వామి లడ్డును మీరు రసాయన కెమికల్స్ తో తయారు చేయించి వచ్చిన భక్తులకు లడ్డూలను అమ్ముకొని సొమ్మును చేసుకోవడం మీకు అలవాటేనని తెలియజేశారు. పవిత్రంగా కొలిచే దేవుని ప్రసాదంలో ఎక్కువ రసాయనాలు కలిపి వచ్చినటువంటి భక్తులకు రసాయనాలు కలిపిన కెమికల్స్ లడ్డును వచ్చినటువంటి భక్తులకు అమ్ముతుంటే దేవుడు చూసి ఊరుకనే ఉంటాడా అందుకోసమే మీకు గత ప్రభుత్వంలో 150 సీట్లు గెలుపు పొందిన మీరు మొన్న జరిగిన ఎలక్షన్లో మాత్రం 11 సీట్లకు పరిమితిమయ్యారని తెలియజేశారు. వైసీపీ గద్దెనెక్కిన టీటీడీ నిబంధనలకు తిలోదకాలు ఇచ్చారు, కల్తీకి రహదారి నిర్మించారు.తిరుమలను అక్రమాల పుట్టగా మార్చుకున్నారు. 'విచిత్ర కంపెనీలతో ఎటువంటి లోతు విచారణజరపకుండా టెండర్లు కట్టబెట్టారు. అర్హత లేకపోయినా భారీ ఎత్తున టెండర్ కట్టబెట్టారు. ఈ కుంభకోణంలో రూ.235 కోట్ల స్వామివారి నిధుల దుర్వినియోగం చేసారు. వైసీపీ ప్రభుత్వం టెండర్లలో పాల్గొనే డెయిరీ పాలు సేకరించాల్సిన పనిలేదని, వెన్న సేకరణ,నెయ్యి ఉత్పత్తి సామర్థ్యంతో సంబంధం లేదని, డెయిరీ మూడేళ్ల కార్యకలాపాలు చేయక్కర్లే దని,ఏడాది చాలని, రూ.250 కోట్ల టర్నోవర్ అవసరం లేదని, రూ.150 కోట్లు ఉంటే చాలని నిబంధనలు మార్చేసి ఒది ఐదేళ్లు హిందూమతంపై, హిందూ దేవుళ్లపై,పూజారులపై దాడులు చేశారు. చిన్న కేసు కదా.అని పరకామణిలో దొం గతనం చేసిన వాళ్లను వెనుకేసుకొస్తారు బంగారం తాపడం అని ఏకంగా స్వామి వారికి బురిడీ తొడుగు తొడిగారు పట్టు లేకుండా నకిలీ పట్టు వస్త్రాలు ఇచ్చి కోట్లు దోచుకున్నారు. టీటీడీలో అన్యమతస్థుల నియామకం, బస్సు టికెట్లపై అన్యమత ప్రచారం, తిరుమల కొండపై అన్యమత గుర్తు టీటీడీ వెబ్ సైట్లో అన్యమత బోధనలు, భక్తుడికి అశ్లీల వెబ్ సైట్ లింక్ పంపడం దర్శనం వసతి అద్దె, టోల్, ప్రసాదాల ధరలు పెంచడం వంటి అనేక ఘటనలు గత ప్రభుత్వంలోతిరుమల పవిత్రతను దెబ్బతీశాయి. బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని స్వామివారికి సతీసమేతంగా పట్టువస్త్రాలు సమర్పించాల్సి ఉన్నా జగన్మోహన్ రెడ్డి మాత్రమే పట్టు వస్త్రాలు ఇచ్చి హిందూ సంప్రదాయాలను జగన్ రెడ్డి కాలరాశాడు.రామతీర్థంలో రాముడి విగ్రహం ధ్వంసం, అంతర్వేది రథం దగ్ధం, సింహాచలం అపవిత్రత, దుర్గ గుడిలో వెండి సింహాల చోరీ వంటి వాటిని జగన్ రెడ్డి ప్రోత్సహించాడు కాబట్టే వైసీపీ పాలనలో,భారతదేశ చరిత్రలో ఎక్కడా ఎన్నడూ జరగని విధంగా ఆంధ్రప్రదేశ్లో దేవాలయాలు, హిందూమతంపై దాడులు జరిగాయి తెలియజేశారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నందవరం గ్రామ అధ్యక్షులు భీమన్న, వడ్డీ గోపాల్. మాచాపురం బడేసబ్, నది కైరవాడి బజారి, సత్తిరెడ్డి, తదితరులు గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

# గతంలో ఎన్నడూ లేనివిధంగా కేవలం 18 నెలలోనే ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం పాలనలో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసాం

## పక్క ఊరి చెత్త ఎక్కడికి వస్తుంది అన్నారు

## ఏళ్లుగా ఉన్న ఇక్కడి మురికి కాలువను 30 రోజుల్లో తొక్కి తుంగభద్రలో కలిపేసాము

## గుంతకల్లు మండల ఇన్చార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి



గుంతకల్లు జనవరి 29 (ప్రజా జ్యోతి): గురువారం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ క్యాంపు కార్యాలయంలో మండల టిడిపి ఇన్చార్జి గుమ్మనూరు నారాయణ స్వామి సమక్షంలో టిడిపి పట్టణ అధ్యక్షులు ముక్కనగారి గుణశేఖర్, మండల క్లస్టర్, యూనిట్, బూత్, కౌన్సిలర్లు, ఇన్చార్జిలు తో మై టిడిపి యాప్ అవగా హన సమావేశమే నిర్వహిం చడం జరిగింది. ఈ సందర్భంగా గుమ్మనూరు నారాయణస్వామి మాట్లాడు తూశగతంలో ఎన్నడూ లేనివిధంగా కేవలం 18 నెలలోనే ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం పాలనలో గుంతకల్లు నియోజకవర్గంలో ఎంతో అభివృద్ధి చేశామని,ఈ అభివృద్ధి పనులు అందరికీ తెలియాలి అంటే సోషల్ మీడియా ఒక్కటే మార్గం. అందుకే ఈరోజు ఐటీ మరియు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆదేశాలతో మీ అందరికీ సోషల్ మీడియాపై అవగాహన సమావేశం నిర్వహిస్తున్నాము. శరాజకీయంగా గుర్తింపు కానీ ఎదుగు దలగానే కావాలను కుంటే ఈ మై టిడిపి యాప్ ను కచ్చితం గా వాడాలి. కార్యకర్త కూడా పదోన్నతి పొందాలంటే మై టిడిపిలో చేసిన టిడిపి పార్టీ కార్యక్రమాలను ర్యాంకులు బట్టి గుర్తిస్తారు.మొన్న కూడా ధర్మవరం గేటు బ్రిడ్జి మేమేం చేసాము అని వైసిపి వారు ఆసత్యాన్ని ప్రచారం చేస్తు న్నారు. కేంద్ర ప్రభుత్వమే దేశ మంతా అండర్ బ్రిడ్జ్ నిర్మాణా లను చేస్తుంది, ఎన్నికలకు కేవలం రెండు నెలల ముందు ధర్మవరం బ్రిడ్జి నిర్మాణం చేస్తామని వైసిపి వారు డ్రామాలు చేశారు. ఉత్తుత్తి టెంకాయలు కొట్టారు. అందుకే ఓడిపోయి ఇంట్లో కూర్చున్నారు. వాస్తవానికి రైల్వే వారి వాటా 1 కోటి 80 లక్షల రూపాయలు కలవడానికి సిద్ధంగా ఉన్నారు కానీ మున్సిపాలిటీ వాటా 2 కోట్ల 30 లక్షలు డబ్బులు లేవు.మన ప్రభుత్వంలో వచ్చినప్పటి నుండి గుంతకల్లు పంచాయతీ మరియు మండలాల అభి వృద్ధిలతో పాటు ధర్మవరం గేట్ బ్రిడ్జి కావలసిన రెండు కోట్ల 30 లక్షల రూపాయలు సమకూర్చి మొన్ననే మనము భూమి పూజ చేశాము. ఇది నిజమైన అభివృద్ధి పని, ఎమ్మెల్యే గుమ్మ నూరు జయరాం చిత్తశుద్ధి.శ్రీ నెట్టికంటి ఆంజనేయ స్వామి దేవాలయం అభివృద్ధిలో కూడా అసత్యాలు పలుకుతు న్నారు అప్పట్లోనే అభివృద్ధి పనులు చేపట్టామని అంటు న్నారు, వారిని ఆ నెట్టికంటి ఆంజనేయ స్వామి చూసు కుంటారు. అసలు విషయం ఏమిటంటే పక్క రాష్ట్రాలలో కూడా మహా భక్తులు ఉన్నారు, ఏవో ని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తానని ఇచ్చిన హామీతో అనేకమంది దాతలు ముందుకు వచ్చి కోట్ల రూపా యలు విరాళాలు ఇవ్వడం జరుగుతుంది.తద్వారా శ్రీ నెట్టి కంటి ఆంజనేయస్వామి దేవాలయం అభివృద్ధి చెందుతుంది. అభివృద్ధిని నోచుకోలేక, విమర్శలు చేయ దానికి అవకాశం లేకపోవడం తో ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఈ ఒక్కసారికే ఇక్కడ ఎమ్మెల్యే ఆ తర్వాత ఉండరు అని నాయకులు కార్యకర్తలలో అభద్రతాభావాన్ని కలిగిస్తున్నారు. అలాంటి వారికి సమాధానంగా చెబుతున్నాము ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం గుంతకల్లులోనే శాశ్వతంగా ఉంటారు.ఇల్లు కూడా కట్టుకుంటున్నారు. వారు అనుకున్నదే నిజమైతే గెలిచిన తర్వాత ఇంత కష్ట పడి 24 గంటలు అందుబా టులో ఉంటూ అభివృద్ధి పనులు చేస్తూ ప్రతి ఒక్కరి కులాలు, మతాలను అతీతం గా అందరిని సమానం భావం తో కలుపుకుని పోయేవారు కాదు అని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. నియోజ కవర్గానికి సీటు కేటాయించి నప్పుడు ఇక్కడికి వస్తుంది అని అన్నారు కానీ కేవలం 30 రోజుల్లో వైసిపిని తొక్కి తుంగ భద్ర లో కలిపేశారు అది తెలుగుదేశం పార్టీ బలం, ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం పై నియోజకవర్గ ప్రజలకు ఉన్న నమ్మకం అని అన్నారు.

# తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారంపై ఎమ్మెల్యే బి.వి. జయ నాగేశ్వర రెడ్డి తీవ్ర విమర్శలు



**ఎమ్మిగనూరు జనవరి 29(ప్రజా జ్యోతి ):** వైకాపా ప్రభుత్వ హయాంలో తిరుమల శ్రీవారి లడ్డూ తయారీలో కల్తీ జరిగిందని సిట్ నివేదిక స్పష్టంగా నిర్ధారించడంతో, వైకాపా నాయకులు చేసిన మహా కుంభకోణం బట్టబయలైంది అని ఎమ్మిగనూరు ఎమ్మెల్యే డా. బి.వి. జయ నాగేశ్వర రెడ్డి తీవ్రంగా విమర్శించారు.ఈ సందర్భంగా ఎమ్మిగనూరు నియోజకవర్గ కేంద్రంలో అన్నమయ్య సర్కిల్‌లోని శ్రీ వెంకటసాయి దేవాలయానికి టీడీపీ నాయకులు, మహిళలతో కలిసి ర్యాలీగా వెళ్లి స్థానిక భక్తులు, పూజారులతో కలిసి ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించి ఈ కుంభకోణాన్ని తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగాఎమ్మెల్యే మాట్లాడుతూ, పాలు లేకుండా నెయ్యి తయారు చేయడం, నెయ్యిలో కల్తీ చేయడం, ఆ కల్తీ నెయ్యితోనే స్వామివారి ప్రసాదాలు తయారు చేసిన విషయం సిట్ దర్యాప్తు, చార్జిషీట్ల ద్వారా పూర్తిగా బట్టబయలైందన్నారు.వైసీపీ పాలనలో టీటీడీ నిబంధనలకు తిలోదకాలు ఇచ్చి, కల్తీకి రహదారి నిర్మించారని, విచిత్రమైన కంపెనీలకు ఎటువంటి సరైన విచారణ లేకుండా టెండర్లు కట్టబెట్టారని ఆరోపించారు.ఈ కుంభకోణంలో రూ.235 కోట్ల శ్రీవారి నిధులు దుర్వినియోగం అయ్యాయని, తప్పు లేదని చెప్పేవారు ఎందుకు అన్టిసిపేటరీ బెయిల్ కోసం కోర్టుకు వెళ్లారుకల్తీ నెయ్యి విషయమై ఎవరు మాట్లాడకూడదని కోర్టు ఆదేశాలు ఎందుకు తెచ్చుకున్నారుబ్యాంకు ఖాతాల వివరాలు ఇవ్వడానికి ఎందుకు నిరాకరించారు అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు.వైసీపీ పాలనలో మొత్తం 1.61 కోట్ల కిలోల నెయ్యి కొనుగోలు చేయగా, అందులో 60 లక్షల కిలోల కల్తీ నెయ్యితో 20.01 కోట్ల శ్రీవారి లడ్డూలు మరియు ఇతర ప్రసాదాలు తయారు చేయడం మహాపాపమని అన్నారు.ఈ విషయంలో వైసీపీ నాయకులు, మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఇప్పటికైనా కళ్లు తెరవాలని ప్రజలు అన్నీ గమనించి వారిని 11 సీట్లకే పరిమితం చేశారని విమర్శించారు.ఇప్పటికైనా కల్తీగాళ్లు తమ తప్పును గుర్తించి శ్రీవారిని క్షమాపణ కోరితే మంచిదని, లేకపోతే ఈ పాపానికి నిష్కృతి లేదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కర్నూలు పార్లమెంట్ నాయకులు, లో ఉపాధ్యక్షులు భాస్కర్ల చంద్రశేఖర్, పట్టణ అధ్యక్షులు మాచాని మహేష్, మార్కెట్ యార్డ్ చైర్మన్ కురవ మల్లయ్య, మూడు మండలాలు ఛ టౌన్ కమిటీ సభ్యులు, రాష్ట్ర కుర్నీ కార్పొరేషన్ చైర్మన్, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్, ఏఎంసీ చైర్మన్, ్రాజా సభ్యులు, క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు, గ్రామ ఛ వార్డు నాయకులు, మరియు పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శనగ పంట నందు తెగుళ్ళకు సూచనలు ఇస్తున్న వ్యవసాయ సిబ్బంది





**చాగలమర్రి ప్రజా జ్యోతి న్యూస్ జనవరి 29 :** చాగలమర్రి మండలంలోని మల్లెవేముల గ్రామంలో జిల్లా ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త సతీష్ కుమార్, మండల వ్యవసాయాధికారి రంగ నేతాజీ సంయుక్తంగా క్షేత్ర సందర్శనలో భాగంగా శనగ పంట నందు వేరు కుళ్ళు తెగులు మరియు ఎండు తెగులు వలన కలుగు నష్టం మరియు వాటికి తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి వివరించడం జరిగింది. ఎండు తెగులు నివారించడానికి పంట మార్పిడి చేయాలని సూచించారు. నంద్యాల 1, నంద్యాల-47 వంటి ఎండు తెగులును తట్టుకునే రకాలను ఎంచుకోవాలనీ తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు మరియు ఇతర రైతులు పాల్గొన్నారు.

# సమస్యల ప్రశ్నావళితో ముగిసిన కౌన్సిల్ సమావేశం

**జనవరి 29 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** స్థానిక మున్సిపల్ కౌన్సిల్ సమావేశ భవనంలో గురువారం మున్సిపల్ చైర్మన్ భీముని పల్లె లక్ష్మిదేవి నాగరాజు అధ్యక్షతన సాధారణ కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా తొలుత అజెండా లోని మొదటి అంశం డిసెంబర్ నెలకు సంబంధించిన ఆదాయ, వ్యయాలపై చర్చించారు. అనంతరం మున్సిపల్ వైస్ చైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి ప్రొద్దుటూరు మున్సిపాలిటీ వార్షిక ఆదాయ వ్యయాలు తెలపాలని కోరగా, మున్సిపల్ కమిషనర్ రవి చంద్రారెడ్డి సెలవులో వున్న కారణంగా అసిస్టెంట్ కమిషనర్ మంజునాథ గౌడ్ వార్షిక ఆదాయం, ఖర్చులు దాదాపు 40 కోట్ల రూపాయల వరకు వుంటాయని తెలపారు. ఈ విషయమై ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి మాట్లాడుతూ మున్సిపాలిటికి రావాల్సిన పన్ను బకాయిలను వెంటనే వసూలు చేయాలని, తద్వారా మున్సిపాలిటీలో పెండింగ్ అభివృద్ధి పనులను పూర్తి చేయవచ్చని తెలిపారు. కాగా 13వ వార్డు కౌన్సిలర్ ఇర్ఫాన్ బాష మాట్లాడుతూ ఇస్లాంపురం వీధి పరిధిలో పైప్లైన్ పాడై, మురుగు నీరు వస్తోందని, దీని వలన ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని వివరించారు. ఇప్పటికే పలుమార్లు అధికారులకు తెలిపితే వారు మరమ్మత్తులతో సరి పెట్టారని, కానీ శాశ్వత పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం పైప్లైన్ ఆధునీకరణ పనులు చేపడితే ఈ ప్రభుత్వం అధికారంలోకి రాగానే, ఆ పనులు రద్దయ్యా యని, పైప్లైన్ సమస్య కు శా శ్వత పరిష్కారం కావాలని తెలి పారు. తాను ఈ సమస్యను తెలిపినా అజెండా లో చేర్చలేద న్నారు. యుద్ద ప్రాతిపదికన పైప్లైన్ ఆధునీకరణ పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి మాట్లాడుతూ ఈ పైప్లైన్ మరమ్మత్తుల పనుల విషయంలో అధికారులు అలసత్వం వీడాలని ఆదేశించారు. ఎంఈ మాట్లాడుతూ ఈ పైప్లైన్ దాదాపు 50 సంవత్సరాల క్రితంది కావటంతో సమస్య ఏర్పడు తోందని, కాగా ప్రస్తుతం మురుగునీరు కలిసే పలు కనెక్షన్లను గుర్తించి తొలగించామని తెలిపారు. వారం రోజుల లోపు తాత్కాలిక పరిష్కారాన్ని ఏర్పాటు చేస్తామని, అవసరమైతే ట్యాంకు ద్వారా నీటిని సరఫరా చేసి సమస్య పరిష్కారం చేస్తా మని హామీ ఇచ్చారు. అదేవిధంగా పట్టణంలో జరుగుతున్న పలు రకాల అభివృద్ధి పనుల పట్ల మున్సిపల్ అధికారుల పర్యవేక్షణ లోపం వుందని పలువురు కౌన్సిలర్లు తెలపగా, ఎమ్మెల్యే కూడా అధికారులు ప్రతి ఒక్క అభివృద్ధి పనిని పర్యవేక్షించి, భవిష్యత్తులో ఇబ్బందులు తలెత్తకుండా నాణ్యతగా పనులు జరిగేలా చూడాలని సూచించారు. అదేవిధంగా కౌన్సిలర్లు రాచమల్లు రమాదేవి, సుబ్బారెడ్డి మాట్లాడుతూ తమ వార్డులలో పారిశుధ్య సిబ్బంది కొరత కారణంగా రోడ్లపై చెత్తను వదిలేస్తున్నారని తెలిపారు. పూడికతీత పనులు కూడా సమర్థవంతంగా నిర్వహించక పోవడం వలన దోమల బెడద ఏర్పడు తోందని వివరించారు. మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో చెప్పిన ఏ సమస్య కూడా అధికారులు పరిష్కరించక పోవడంతో ప్రతి కౌన్సిల్ సమావేశంలో తెలపాల్సి వస్తుం దన్నారు. ఎమ్మెల్యే స్పందిస్తూ కౌన్సిల్ సమావేశంలో సభ్యులు తెలిపే సమస్య తర్వాత వచ్చే కౌన్సిల్ సమావేశానికి పరిష్కరించి తీరాలని ఆదేశించారు. కౌన్సిలర్ కమాల్ బాష మాట్లాడుతూ తాము తెలిపే పనులను అజెండాలో చేర్చటం లేదని తెలిపారు. కాగా అజెండాలో పేర్కొన్న 25 అంశాలలో 2 అంశాలు రద్దు చేయగా, 4 అంశాలను టిడిపి కౌన్సిలర్లు డీసెంట్ తెలపగా, మిగిలినవి ఆమోదం పొందాయి. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, కో ఆప్షన్ మెంబర్లు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## విద్యార్థులు శ్రద్ధతో అంకితభావంతో విద్యనభ్యసించాలి



**బుట్టాయగూడెం జనవరి29(ప్రజాజ్యోతి):–**విద్యార్థులు శ్రద్ధతో అంకితభావంతో విద్యాభా ్యసాన్ని కొనసాగించాలని బుట్టాయగూడెం స్టేషన్ హౌస్ ఆఫీసర్ దుర్గా మల్లేశ్వరరావు అన్నారు.జంగారెడ్డిగూడెం పట్టణానికి చెందిన అయినాల వెంకటరమణమూర్తి (మానవతా మూర్తి) సుమారు 30 వేల రూపాయలతో 60 జతలు యూనిఫామ్ బుట్టాయిగూడెం ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు గురువారం అందజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బుట్టాయగూడెం స్టేషన్ హౌస్ ఆఫీసర్ దుర్గా మల్లేశ్వరరావు పాల్గొని మాట్లా డుతూ విద్యార్థులు శ్రద్ధతో అంకితభావంతో విద్యను కొనసాగించాలని అన్నారు.పేదరికం విద్యార్థులకు ఆటంకం కాబోదని ఆయన తెలియజేశారు.ఎంతోమంది ప్రముఖులు పేద కుటుంబాల నుంచి వచ్చి ఉన్నత శిఖరాలు అధిరోహించారని ఆయన అన్నారు.శ్రద్ధతో విద్యాభ్యాసాన్ని కొనసాగించినట్లయితే సమాజం నుంచి విద్యార్థులకు సహాయ సహకారాలు అందుతాయని తెలియజేశారు. విద్యార్థులు డ్రగ్స్,మత్తు పదార్థాలకు దూరంగా ఉండి విద్యాభ్యాసాన్ని కొనసాగించాలని సూచించారు.అనంతరం కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మనేంద్ర రావు మాట్లాడుతూ విద్యార్థులకు సహాయం అందించిన దాతలకు కృతజ్ఞతలు తెలియజేశారు.అనంతరం విద్యార్థులకు దుర్గా మల్లేశ్వర రావు, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మనేంద్ర రావు విద్యార్థులకు యూనిఫామ్ లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జగదీష్,మల్లవరపు సత్యనారాయణ, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ అక్కులన్న,సీనియర్ లెక్చరర్ మర్రి వెంకటేశ్వరరావు,అధ్యాపకులు సునీత, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## నిబంధనల ప్రకారం ఇసుక ర్యాంపుల నిర్వహణ జరగాలి

.ఆర్డీవో రాణి సుస్మిత




**తాళ్లపూడి ,జనవరి 29, ప్రజాజ్యోతి న్యూస్:** మండల కేంద్రమైన తాళ్లపూడి లోని ఉన్న పలు ఇసుక ర్యాంపులను ఆకస్మిక తనిఖీ చేసిన కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత ఇసుక తవ్వకాలపై చేపలవేటకు వచ్చిన మత్స్యకారులను ఆరా తీయగా ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇసుక తవ్వకాలు జరుగుతున్నాయని వారు ఆర్డీవో కి తెలపడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ ఎటువంటి అక్రమాలకు తావు లేకుండాప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇసుక తవ్వకం మరియు రవాణా జరగాలన్నారు. నిబంధనలు అతిక్రమించి కార్యకలాపాలు జరిపిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ తనిఖీలలో మైనింగ్ మరియు రెవెన్యూ శాఖ పాల్గొన్నారు

## జూదం ఆడుతున్న నలుగురు అరెస్ట్ భారీ నగదు స్వాధీనం ఎస్సై టి రామకృష్ణ



**తాళ్లపూడి, జనవరి 29,ప్రజాజ్యోతి న్యూస్:** తాళ్లపూడి మండలం ప్రక్కిలంక గ్రామ శివారులో తాడిపూడి కాలువగట్టు సమీపంలో కొంతమంది వ్యక్తులు కోత– బంతి అనే జూదం ఆడుతున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు తాళ్లపూడి ఎస్సై టి. రామకృష్ణ సిబ్బందితో కలిసి దాడి చేశారు. ఈ దాడిలో నలుగురు నిందితుల నుండి మొత్తం రూ. 81150/– నగదును మరియు 52 పేక ముక్కలను స్వాధీనం చేసుకుని ఆ వ్యక్తులను అరెస్టు చేసి కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. మండలంలో అసాంఘిక కార్యక్రమాలు, కోడిపందాలు, పేకాట వంటివి నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు మండలంలో ఎప్పటికప్పుడు డ్రోన్ నిఘాతో పర్యవేక్షించడం జరుగుతుందని ఎస్ఐ తెలిపారు

## అప్పుల బాధ తాళలేక వ్యక్తి ఆత్మహత్య



**తాళ్లపూడి ,జనవరి 29, ప్రజాజ్యోతి న్యూస్:** తాళ్లపూడి మండలం అన్నదేవరపేట గ్రామానికి చెందిన పులిదిండి వెంకట రావు ఉరి వేసుకుని మరణించినట్లు ఎస్సై టి రామకృష్ణ తెలిపారు. వివరాలు ప్రకారం వెంకటరావు బ్యాంక్ లో అటె ండర్ గా పనిచేస్తున్నారు.కొంత అప్పు చేసి ఇల్లు నిర్మిం చుకోవడం జరిగిందని ఇంటి నిర్మా ణం కోసం తెచ్చిన అప్పు ల బాధ తాళలేక మరియు అనారోగ్య కారణంగా గురువారం తన నివాసంలో ఉరి వేసుకుని చనిపోవడం జరిగిందన్నారు వెంకటరావు కుమారుడు రాహుల్ కార్తీక్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు


## అక్షరం గర్జిస్తే.. అన్యాయం వణికితే..

# అదే నిజమైన జర్నలిజం.

### కత్తి కంటే కలం గొప్పది..

### ఆ కలం పదును ప్రజాస్వామ్యానికి శ్రీరామరక్ష.”

### కొవ్వాసు జగదీశ్వరి.



వ్యవస్థలో పేరుకుపోయిన అవినీతిని, అన్యాయాలను తన అక్షర బలంతో కడిగివేసే శక్తి కేవలం పత్రికా రంగానికే ఉంది.

జనవరి..29( ప్రజాజ్యోతి పోలవరం ప్రతినిధి)

జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా రాష్ట్రంలోని పాత్రికేయ మిత్రులకు ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. సమాజ హితం కోసం, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం అహర్నిశలు శ్రమిస్తున్న జర్నలిస్టుల సేవలను ఆమె ఈ సందర్భంగా కొనియాడారు.

అక్షరం – అలుపెరగని ఆయుధం...?ఈ సందర్భంగా కొవ్వాసు జగదీశ్వరి గారు మాట్లాడుతూ.. “ప్రజాస్వామ్య వ్యవస్థ నిలబడాలంటే అది పత్రికా రంగం అనే వెన్నెముక వల్లే సాధ్యం. సమాజంలోని లోపాలను ఎండగడుతూ, సామాన్యుడి ఆశలకు, ఆకాంక్షలకు ప్రతినిధిగా నిలిచేది జర్నలిజమే. ఎదురుదెబ్బలు తగిలినా, ఒత్తిళ్లు ఎదురైనా వెనకడుగు వేయకుండా నిజాన్ని నిర్భయంగా చాటడం అభినందనీయం” అని పేర్కొన్నారు.

క్రీడా స్ఫూర్తితో జర్నలిజం../”ఒక క్రీడాకారుడు మైదానంలో ఎంతటి క్రమశిక్షణతో, పట్టుదలతో పోరాడుతాడో.. జర్నలిస్టులు కూడా అంతే పట్టుదలతో వార్తా సేకరణలో నిమగ్నమవుతారు ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారుల ప్రతిభను వెలుగులోకి తెచ్చి, వారికి గుర్తింపు తీసుకురావడంలో మీడియా పాత్ర ఎంతో కీలకమైనది అని ఆమె వివరించారు పాలనలో పారదర్శకతను పెంచేందుకు పత్రికలు అద్దంలా పనిచేస్తున్నాయి.

నిజాయితీకి నిలువుటద్దం....సత్యం వైపు నిలబడే ప్రతి కలం, సమాజ మార్పుకు ఒక గొప్ప నాందిప్రాణాలకు తెగించి, నిరంతరం ప్రజల కోసం పనిచేస్తున్న అక్షర యోధులందరికీ ఈ రోజు ఘన నివాళి.?సత్యం, ధర్మం లక్ష్యంగా సాగుతున్న పాత్రికేయ వృత్తి మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, సామాజిక చైతన్యంలో పత్రికలు ముందుండాలని ఆమె ఆకాంక్షించారు.

## అక్షర ఆంధ్రా యాప్ రిజిస్ట్రేషన్ త్వరగతిన పూర్తి చేయాలి

– శతశాతం లక్ష్యాన్ని సాధించాలి

– జిల్లా వయోజన విద్యా ఉపసంచాలకులు అల్లు సోమేశ్వర రావు




**పొందూరు ,ప్రజా జ్యోతి న్యూస్ :**ఉల్లాస్ ( అక్షర ఆంధ్రా ) యాప్ రిజిస్ట్రేషన్లను త్వరగతిన పూర్తి చేయాలని జిల్లా వయోజన విద్యా ఉప సంచాలకులు అల్లు సోమేశ్వర రావు అన్నారు. పొందూరు మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో స్వర్ణ గ్రామ పంచాయతీల వెల్ఫేర్ అసిస్టెంట్ లతో వాలంటీర్ టీచర్లు ,లేర్నర్స్ ను యాప్ లో రిజిస్ట్రేషన్ చేయుటలో సాధించిన ప్రగతి పై గూగుల్ మీట్ ద్వారా వెల్ఫేర్ అసిస్టెంట్ వారీగా సమీక్ష నిర్వహించారు. అనంతరం పొందూరు గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని సందర్శించి సంబంధిత వెల్ఫేర్ అసిస్టెంట్ లతో సమీక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దడమే అక్షర ఆంధ్రా కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో వయోజన విద్యా శాఖ పరిపాలనా అధికారి బాల చందర్ , డిప్యూటీ ఎంపిడిఓలు పొందూరు సింహాచలం , దుంపల అప్పన్న , ఏ.పి. ఓ పైల శ్రీనివాస్ రావు , ఏ.పి. ఎం రమణ మూర్తి , గురుగుబెల్లి శ్యామల రావు , ఈ. ఓ పొన్నాడ జగదీష్ ,సిబ్బంది పాల్గొన్నారు.

## మైదుకూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం

### – రఘురాం రెడ్డి వ్యాఖ్యలపై మండిపడ్డ టిడిపి నేతలు!




**జనవరి 29 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** టిడిపి పట్టణ అధ్యక్షుడు కనీస వేతనాల సలహా కమిటీ డైరెక్టర్ దాసరి బాబు కామెంట్స్. అభివృద్ధిపై చర్చకు సిద్ధమా? మా ఎమ్మెల్యే సిద్ధం! ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ అభివృద్ధి విషయంలో కలిసి నిధులు తీసుకొచ్చి కలిసి అభి వృద్ధి చేద్దామన్నారు. మా ఎమ్మెల్యే అభివృద్ధి గురించే మాట్లాడుతారు తప్ప విమర్శలు జోలికి వెళ్లరు. మిల్లు శీను ,పిఏలు రాజకీయం చేస్తున్నారంటున్నారు అవాస్తవం. స్థానిక లీడర్లకు ప్రజలు సమస్యలు చెప్పాలి వారు అందుబాటులో లేనప్పుడు పిఏలకు చెప్పండి అప్పుడు కూడా పని కాకపోతే నాకే ఫోన్ చేయండి అని చెప్పిన ఎమ్మెల్యే మా పుట్టా సుధాకర్ యాదవ్. మండల లీడర్లు మున్సిపాలిటీ లీడర్లు మాత్రమే రాజకీయం చేస్తున్నారు ప్రజా సమస్యలు అధికారులకు చెబుతున్నారు. నాలుగు మండలాల ఇన్చార్జిలు రెడ్డి సామాజిక వర్గం ఉన్నారు ఒకరు యాదవ్ మున్సిపాలిటీకి బలిజలు అధ్యక్షులుగా ఉన్నారు. ఎమ్మెల్యే కార్యాలయాలను సందర్శిస్తే అధికారులు జాగ్రత్తగా ఉంటారన్న ఉద్దేశంతోనే సందర్శిస్తున్నారు. నెలలో 14 నుండి 15 రోజులు ప్రజలకు అందుబాటులో ఉంటున్నారు మిగిలిన రోజుల్లో డెవలప్మెంట్ కోసం అధికారులను మంత్రులను కలుస్తున్నారు. ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ప్రజలకు అందుబాటులో ఉంటున్నారు ఫోన్ చేసిన సమస్యలు తీరుస్తున్నాను. మీరు 4 సార్లు ఎమ్మెల్యే అయినా మీరు చేసిన అభివృద్ధి రెండు సంవత్సరాల్లో మా ఎమ్మెల్యే చేశారు. ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ అభివృద్ధి చేస్తున్నారు మంచి పేరు వస్తుందని ఉద్దేశంతోనే మీరు మాట్లాడుతున్నారు.


## రాగులపాడు నుంచి పిల్ల కాలువలు నిర్మాణానికి భూ సేకరణకు తగిన నిధులను బడ్జెట్లో మంజూరు చేయాలని

ఆర్థిక శాఖ మంత్రి కి: సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జగదీష్ వినతి



**గుంతకల్లు జనవరి 29 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు మండలంలోని, ఉరవకొండ నియోజకవర్గం లోని చెరువులకు నీరు అందించేం దుకు ఇప్పుడు ప్రవేశపెట్టి బడ్జెట్లో భూ సేకరణ కోసం నిధులు మంజూరు చేయాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమ్యూనిస్ట్ పార్టీ (సీపీఐ) ఆధ్వర్యంలో సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ డి జగదీష్ గురువారం ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ని కలిసి విజయవాడలో వినతి పత్రం ఇవ్వడం జరిగిం ది. ఈ సందర్భంగా సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ డి జగదీష్ మాట్లాడు తూ గుంతకల్లు మండలం లోని – ఉరవకొండ నియోజక వర్గంలోని చెరువులకు నీరు అందించేందుకు కాలువ నిర్మా ణానికి సంబంధించిన సమ స్యల గురించి మాట్లాడుతూ రాగులపాడు ప్రధాన కాలువ నుండి పిల్ల కాలువలు నిర్మించు కోవడానికి గత 9 సంవత్సరాల క్రితం అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం అడ్మినిస్ట్రేషన్ అనుమతిని మంజూరు చేసిందని, అనంతరం జగన్మోహన్రెడ్డి ప్రభుత్వం కాలువ పనులు చేపట్టినప్పటికీ, నిధులు మంజూరు చేయకపోవడం వల్ల పనులు ప్రారం భించలేదు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి ఈ సమస్య ను తీసుకెళ్లి, నిధులు మంజూ రు చేసి పనులు పూర్తి చేయా లని కాలువ పనులకు నిధులు మంజూరు చేయాలని మరి యు భూ సేకరణకు తగిన నిధులు ఇప్పుడు బడ్జెట్లో ప్రవేశపెట్టాలని జగదీష్ మంత్రి పయ్యావుల కేశవను కోరడం జరిగింది.

## తహసిల్దార్ ను సన్మానిస్తున్న హమాలీ సంఘం నాయకులు



**చాగలమర్రి ప్రజా జ్యోతి న్యూస్ జనవరి 29:** చాగలమర్రి మండల తహసిల్దార్ విజయ్ కుమార్ రిపబ్లిక్ డే నాడు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ తహసిల్దార్ అవార్డును అందుకోవడంతో చాగలమర్రి టిఎన్టియుసి రాష్ట్ర కార్యదర్శి గుత్తి నరసింహులు మరియు జిల్లా బీసీ సెల్ స్పోకెన్ పర్సన్ సల్ల నాగరాజు ఆధ్వర్యంలో హమాలీ సంఘం నాయకులు అందరు గురువారం నాడు తహసిల్దార్ విజయ్ కుమార్ ను శాలువతో కప్పి సన్మానించడం జరిగింది. శాలువా తో సన్మానించిన హమాలీ సంఘం నాయకులకు తహసిల్దార్ విజయకుమార్ కృతజ్ఞతలు తెలియజేశారు.

## పేదలకు వైద్యం అందించడంలో కూటమి ప్రభుత్వం పెద్దపీట ఎమ్మెల్యే ముప్పిడి



**తాళ్లపూడి,జనవరి 29,ప్రజా జ్యోతి న్యూస్:** పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక వరం అని పేద కుటుంబాలు వైద్య ఖర్చుల కోసం దరఖాస్తు చేసిన వెంటనే ముఖ్యమంత్రి నిధులు మంజూరు చేస్తున్నారని కొవ్వూరు నియోజకవర్గ ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు తాళ్లపూడి మండలం లోని అన్నదేవరపేట, బల్లిపాడు, పెద్దేవం, తాడిపూడి , తాళ్లపూడి, తిరుగుడుమెట్ట, వేగేశ్వరపురం గ్రామాలకు చెందిన 14 మందికి రూ.513564 విలువచేసే చెక్కులను నేరుగా లబ్ధిదారు ఇంటికి వెళ్లి అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదలకు వైద్యం అందించడంలో కూటమి ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## మందాలమ్మ అమ్మవారికి రూ.25 వేలు విరాళం



**పెనుగొండ, (ప్రజాజ్యోతి) జనవరి –29:** పెనుగొండ మండలం వడలి గ్రామదేవత శ్రీ మందాలమ్మ అమ్మ వారి ఆలయ అభివృద్ధిలో భాగం గా హైదరాబాద్ నగరవాసులు రాచకొండ సిటీ ఎస్పీ గా విధులు నిర్వహిస్తున్న అయినపర్తి లక్ష్మి, ఉస్మానియా సిటీ డీస్పీ గా విధులు నిర్వహిస్తున్న జగన్ దంపతుల కుమారుడు వెంకట అశ్విత్ , కుమార్తె లీలా యశస్వి కుటుంబసభ్యులు గురువారం అమ్మవారిని దర్శించి ఆలయ కమిటీ సభ్యులకు రూ. 25 వేలు విరాళం అందించారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు దంపతులను శాలువాతో సత్కరించి వీరిని స్ఫూర్తిగా తీసుకుని ఆలయ అభివృద్ధికి భక్తులు సహకరించాలని కోరారు.

## బి.ఆర్ అంబేద్కర్ గురుకులాల్లో దరఖాస్తుల ఆహ్వానం

**బ్రహ్మంగారి మఠం– ప్రజా జ్యోతి జనవరి 29:** బ్రహ్మం గారి మఠం మండలం తోట్లపల్లి వద్ద ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మహా గురుకుల పాఠశాలలో ఐదోవ తరగతి,ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం మరియు 6,7,8,9,10వ తరగతుల్లో ప్రవేశం కొరకు దరఖాస్తు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఉమామహేశ్వరుడు పత్రికా ప్రకటనలో తెలిపారు పాఠశాలలో చేరదలిసిన విద్యార్థులు జనవరి 20 నుండి ఫిబ్రవరి 19 లోపు http:/apgpcet.apcfss.in అధికార వెబ్సైట్లోకి వెళ్లి వంద రూపాయలు చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని వారు తెలిపారు మరిన్ని వివరాలకు 8309399624,9703483884 ను సంప్రదించాలని తెలియజేశారు

## శ్రీ నెట్టికంటి ఆంజనేయ స్వామి కుండీ లెక్కింపు

**51 రోజులకు రూ.44,91,833 ఆదాయం**

**అన్నదాన శాల హుండీ రూ.1,46,732/-లు ఆదాయం**







**గుంతకల్లు జనవరి 29 (ప్రజా జ్యోతి):** ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన కసాపురం శ్రీ నెట్టికంటి ఆంజనేయ స్వామి దేవస్థానంలో గురువారం హుండీలు తెరిచి లెక్కింపు చేయగా, గడిచిన 51 రోజులకు గాను రూ: 44,91, 833/– లు మరియు అన్నదాన శాల హుండీ ద్వారా రూ 1,46,732/–లు ఆదాయం వచ్చియున్నది. ఆదేవిధముగా రెండు గ్రాముల బంగా రం, వెండి 0–450 గ్రాములు, విదేశ కరెన్సీ నేపాల్–1, యుఎస్ఎ డాలర్స్ –7, లీబ్రీయ దినామ్స్– 4(50) హుండీ ద్వారా వచ్చినవి.ఈ హుండీ లెక్కింపు కార్యక్రమంలో దేవస్థాన డిప్యూ టీ కమీషనరు మరియు కార్యనిర్వాహణధికారి మేడే పల్లి విజయరాజు,ఆలయ అనువంశిక ధర్మకర్త కె. సుగుణమ్మ, ఆలయ ప్రధాన అర్చకులు కె. రాఘవా చార్యు లు, ఆలయ సహాయ కార్య నిర్వహణాధికారి ఓ. వెంకటే శ్వరుడు, పర్యవేక్షకులు బి.రామ్మోహన్ రావు, పి.వెంకటేసులు, ఆలయ సిబ్బంది, ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్, మండి బజార్ బ్రాంచ్ సిబ్బంది, గుంతకల్లు పోలీసు లు, గ్రామ ప్రజలు, హనుమాన్ సేవాసమతి, గుంతకల్లు బాలాజి సేవా సమితి, కర్నూల్, శ్రీరామ సేవాసమితి, నంద్యాల మరియు శ్రీ వీరభద్ర సేవాసమితి, బళ్లారి వారు ఈ హుండీ లెక్కింపు కార్యక్రమం లో పాల్గొన్నారు.

## 108 వాహనంలోనే ప్రసవం




**చింతూరు జనవరి 29 ప్రజాజ్యోతి:** చింతూరు మండలంలోని చౌలూరు గ్రామానికి చెందిన పోడియం కన్నారావు భార్య అను (33)కు 108 వాహనంలోనే ప్రసవం అయింది. వివరాల్లోకి వెళితే పొడియం అను గర్భిణీ తోటి డెలివరీ కోసం చింతూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చేరింది. ఏడవ నెల గర్భిణీ తో వుంది. అధిక రక్తస్రావం అవడంతో 108 వాహనంలో చికిత్స కోసం భద్రాచలం తరలిస్తుండగా నెల్లిపాక వరకు చేరుకోగానే పురిటి నొప్పులు ఎక్కువ అవటంతో వాహనాన్నిరోడ్డు పక్కకు ఆపి ఈఎంటి ప్రతాప్ ఆశ వర్కర్ సుబ్బమ్మ సహాయం తీసుకొని డెలివరీ చేశారు. అను ఆడ శిశువుకు జన్మనిచ్చింది. శిశువు బరువు తక్కువగా ఉండడం తో అనుకు ప్రసవ నంతరం మెరుగైన వైద్యం కోసం భద్రాచలం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

## మార్కెట్ కమిటీ అభివృద్ధి పై ఎమ్మెల్యేతో చర్చించిన ఏఎంసి చైర్మన్ పొట్ల రామారావు.



**జనవరి.. 29.. ( ప్రజాజ్యోతి /జీలుగుమిల్లి ):** ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలం బర్రింకలపాడు క్యాంపు కార్యాలయంలో పోలవరం నియోజకవర్గం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు నీ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన పోలవరం మార్కెట్ యార్డ్ చైర్మన్ పొట్ల రామారావు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు అందుతున్నాయని ఆయన తెలియజేశారు. రాష్ట్రంలో సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, స్థానిక ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అభివృద్ధిలో దూసుకుపోతున్నారని ఆయన అన్నారు. నియోజకవర్గంలో 56 కోట్ల రూపాయలు వెచ్చించి అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని ఆయన అన్నారు. రైతులకు సకాలంలో అన్ని విధాల నా వంతు సహాయ సహకారాలు అందజేస్తానని ఆయన తెలియజేశారు. మార్కెట్ యాడ్ అభివృద్ధి చెందే విధంగా చర్యలు చేపడతామని ఆయన అన్నారు.సూపర్ సిక్స్ లో భాగంగా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు పోలవరం నియోజకవర్గంలో జరుగుతున్నాయని ఆయనే తెలియజేశారు. సిసి రోడ్లు, బీటీ రోడ్లు, డ్రైనేజీలు, మంచినీటి సమస్యలు, పరిష్కారం అవుతున్నాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు మొడియం ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# ఆమదాలవలస లో మరో ప్రతిష్టాత్మక విద్యుత్ ప్రాజెక్ట్





- నియోజకవర్గ అభివృద్దే ధ్యేయంగా ఎమ్మెల్యే కూన రవికుమార్
- రూ. 3.86 కోట్లతో కొత్త విద్యుత్ సబ్ స్టేషన్ మంజూరు
- ఎమ్మెల్యే కూన రవికుమార్ కృషికి విశేష ఫలితం
- నిరంతరాయంగా అందుబాటులోకి నాణ్యమైన విద్యుత్ సరఫరా
- యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు
- ఎమ్మెల్యే , రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్ కూన రవికుమార్




**ఆమదాలవలస , ప్రజాజ్యోతి న్యూస్:**ఆమదాలవలస ఎమ్మెల్యే ,రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్ కూన రవికుమార్ కృషికి విశేష ఫలితం లభించింది. నియోజకవర్గ అభివృద్దే ధ్యేయంగా అహర్నిశలు కృషి చేస్తున్న ఆయన పట్టుదలతో ఆమదాలవలస పట్టణంలో మరో ప్రతిష్టాత్మక విద్యుత్ ప్రాజెక్ట్ మంజూరు అయ్యేలా చర్యలు చేపట్టారు.నియోజకవర్గంలో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తూ ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తూ మాటల్లో కాకుండా అభివృద్ధిని చేతల్లో చూపిస్తూ రవికుమార్ ప్రజల మన్ననలను పొందుతున్నారు.జగ్గుశాస్త్రులు పేటలో రూ .3.86 కోట్లతో 33/11 కేవీ కొత్త ఎలక్ట్రికల్ సబ్ స్టేషన్ మంజూరు అయ్యేలా చొరవ తీసుకున్నారు.జగ్గుశాస్త్రులు పేట గ్రామంలో 33/11 కేవీ ఎలక్ట్రికల్ సబ్ స్టేషన్ నిర్మాణానికి ప్రభుత్వం రూ.3 కోట్ల 86 లక్షలు మంజూరు చేసింది. ఈ సబ్ స్టేషన్ నిర్మాణంతో పరిసర గ్రామాల ప్రజలకు నిరంతరాయంగా, ఆటంకం లేని నాణ్యమైన విద్యుత్ సరఫరా అందుబాటులోకి రానుంది.ఈ కీలకమైన సబ్ స్టేషన్ మంజూరుకు ఆముదాలవలస, శాసనసభ్యులు రాష్ట్ర పియుసి చైర్మన్ కూన రవికుమార్ నిరంతరం చేసిన కృషే కారణమని స్థానికులు పేర్కొంటున్నారు. గత కొంతకాలంగా విద్యుత్ లోపాల కారణంగా రైతులు, పరిశ్రమలు, గృహ వినియోగదారులు ఎదుర్కొంటున్న సమస్యలకు ఈ సబ్ స్టేషన్ శాశ్వత పరిష్కారంగా నిలవనుంది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూన రవికుమార్ మాట్లాడుతూ,"ఈ ప్రాంతంలో విస్తారంగా డ్రై ల్యాండ్స్ ఉండటం వల్ల పరిశ్రమలు ఏర్పాటు చేసుకునేందుకు అనుకూల వాతావరణం ఉందన్నారు. తక్కువ పెట్టుబడితోనే పరిశ్రమలకు అవసరమైన నాణ్యమైన విద్యుత్ లభించనుందని తెలిపారు. తద్వారా పారిశ్రామిక అభివృద్ధి వేగంగా జరుగుతుందన్నారు. ముఖ్యంగా స్థానిక యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు మెరుగవుతాయి అని తెలిపారు. సబ్ స్టేషన్ నిర్మాణంతో వ్యవసాయం, చిన్న పరిశ్రమలు, వాణిజ్య రంగం మరింత బలోపేతం కావడంతో పాటు గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ఊతం లభించనుందన్నారు.ఈ చారిత్రాత్మక నిర్ణయానికి కారణమైన ఎమ్మెల్యే కూన రవికుమార్ చేసిన కృషిని జగ్గుశాస్త్రులు పేటతో పాటు పరిసర గ్రామాల ప్రజలు హర్షాతిరేకాలతో అభినందిస్తూ కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.

## గుత్తి వర్కింగ్ జర్నలిస్టుల ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ వార్త పత్రిక దినోత్సవ కార్యక్రమం.



**గుత్తి జనవరి 29 ప్రజా జ్యోతి న్యూస్:** అనంతపురం, జిల్లా గుత్తి పట్టణంలోని ఆర్ అండ్ బి అతిథి గృహం నందు గురువారం గుత్తి వర్కింగ్ జర్నలిస్టుల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ముందుగా జాతీయ వార్తాపత్రిక దినోత్సవ కార్యక్రమం సందర్భంగా కేక్ కట్ చేసి ఒకరినొకరు తినిపించుకొని సంబరాలు జరిపారు.అనంతరం సీనియర్ జర్నలిస్టులు మస్తానప్ప, తన్నీరు శ్రీనివాసులు, గోవిందు,బాచి మరియు తదితర జర్నలిస్టులు మాట్లాడుతూ ముందుగా ప్రతి ఒక్క జర్నలిస్టులందరికీ జాతీయ వార్తాపత్రిక దినోత్సవ శుభాకాంక్షలు అని, ఈరోజు గుత్తి వర్కింగ్ జర్నలిస్టుల ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేసి ఈ కార్యక్రమం నిర్వహించడం శుభ పరిణామం అని, పెద్ద పేపర్, చిన్న పేపర్, యూట్యూబ్, పిడిఎఫ్ అని తేడా లేకుండా వర్కింగ్ జర్నలిస్టులు అందరూ రాబోయే రోజుల్లో కూడ మనమంతా ఇలాగే ఐక్యమత్యంగా ఉండాలని, గుత్తి జర్నలిస్టులకు ఏ సమస్య వచ్చిన మేము ముందు ఉంటామని జర్నలిస్టులు అందరికీ భరోసా ఇచ్చారు. అలాగే మన సమస్యలను పరిష్కరించేందుకు ఈ వేదిక ఎంతగానో ఉపయోగపడుతుందని ఇలాగే మున్ముందు మరెన్నో సమావేశాలు నిర్వహించి మన సమస్యలను మనం పరిష్కరించేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా ప్రభుత్వం అర్హులైన ప్రతి జర్నలిస్టుకు ఇంటి స్థలాలు మంజూరు చేయాలని వారు పేర్కొన్నారు.ఈకార్యక్రమంల ోమస్తానప్ప,తన్నీరు, శ్రీనివా సులు,గోవిందు,బాచి,రఫీ,పెద్దయ్య,నాగేంద్ర,బాషా,ఓబిలేసు,నిజాముద్దీన్, షెక్షావలి ,కెయస్కె, సునీల్,రాజు,భరత్,బాషా, మోహన్ బాబు ,నరసింహులు, ఆదినారాయణ, మరియు వర్కింగ్ జర్నలిస్టులందరూ పాల్గొన్నారు.

## స్కూల్ గేటు వద్ద విద్యుత్ ట్రాన్స్ఫార్మర్





**మైలవరం (ప్రజాజ్యోతి) :** మైలవరం మండలం దొడియం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల గేటు వద్ద ఏర్పాటు చేసిన విద్యుత్ స్తంభం, ట్రాన్స్ ఫార్మర్ చిన్న పిల్లలకు ప్రమాదకరంగా మారిందని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రోజూ పాఠశాలకు వచ్చే చిన్నారులు గేటు వద్ద గుమికూడే సమయంలో ఏ చిన్న అప్రమత్తత లోపించినా పెద్ద ప్రమాదం జరిగే అవకాశం ఉందని వారు చెబుతున్నారు.పాఠశాల ప్రవేశద్వారం సమీపంలోనే విద్యుత్ పరికరాలు ఉండటంతో పాటు పరిసరాల్లో అవ్యవస్థలు కనిపిస్తున్నాయని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఈ విషయంపై పలుమార్లు అధికారులకు తెలియజేసినా ఇప్పటివరకు స్పష్టమైన చర్యలు తీసుకోలేదని వాపోతున్నారు.చిన్నారుల భద్రతను దృష్టిలో పెట్టుకొని విద్యుత్ స్తంభాన్ని సురక్షిత ప్రాంతానికి మార్చి, పాఠశాల పరిసరాలను ప్రమాదరహితంగా మార్చాలని తల్లిదండ్రులు, గ్రామస్తులు సంబంధిత శాఖల అధికారులను కోరుతున్నారు.

## ట్రాఫిక్ నియమాలు పాటిస్తేనే సురక్షిత ప్రయాణం

**సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ వద్దు**

**హెల్మెట్ -- జీవన రక్షణ కవచం**





**బాపట్ల జనవరి 29 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి):** రోడ్డు భద్రత అనేది ఒక్క శాఖ బాధ్యత మాత్రమే కాకుండా ప్రతి పౌరుని సామాజిక కర్తవ్యమని మోటారు వాహనముల తనిఖీ అధికారిణి ఎన్. ప్రసన్న కుమారి స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలను క్రమశిక్షణతో పాటించినప్పుడే రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని ఆమె పేర్కొన్నారు.జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల సందర్భంగా జిల్లా రవాణా శాఖ అధికారి టి.కె. పరంధామ రెడ్డి ఆదేశాల మేరకు గురువారం బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులకు రహదారి భద్రతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రసన్న కుమారి మాట్లాడుతూ ---ప్రస్తుతం దేశవ్యాప్తంగా జరుగుతున్న రోడ్డు ప్రమాదాలలో అధిక శాతం యువతే బాధితులవుతున్నారని, దీనికి ప్రధాన కారణం నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం, హెల్మెట్ వినియోగాన్ని నిర్లక్ష్యం చేయడం, సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడమేనని వివరించారు.విద్యార్థి దశలో జరిగే ఒక్క ప్రమాదం జీవితాంతం ప్రభావం చూపుతుందని, చదువు--ఉద్యోగ భవిష్యత్తును పూర్తిగా దెబ్బతీయగలదని ఆమె హెచ్చరించారు. 18 సంవత్సరాలు నిండకముందు వాహనాలను నడపరాదని, చట్టబద్ధమైన డ్రైవింగ్ లైసెన్స్ పొందిన తర్వాతే వాహనాల వినియోగం చేయాలని విద్యార్థులకు స్పష్టంగా సూచించారు.కార్యక్రమంలో పాల్గొన్న సైకాలజిస్ట్ శ్రీమన్నారాయణ మాట్లాడుతూ ---మోటార్ సైకిల్ నడిపే ప్రతి వ్యక్తి తప్పనిసరిగా హెల్మెట్ ధరించాల్సిన అవసరం ఉందని తెలిపారు. సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనాలను నడపడం క్షణాల్లో ప్రాణాపాయం కలిగించే ప్రమాదకర చర్యగా మారుతుందని ఉదాహరణలతో విద్యార్థులకు వివరించారు.అనంతరం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎ. నరేంద్ర కుమార్ రోడ్డు ప్రమాదాల సమయంలో తీసుకోవాల్సిన ప్రాథమిక చికిత్స (ఫస్ట్ ఎయిడ్) అంశాలపై అవగాహన కల్పించారు. ప్రమాద సమయంలో తక్షణమే సరైన సహాయం అందితే ప్రాణ నష్టం నివారించవచ్చని తెలిపారు.ఈ అవగాహన కార్యక్రమంలో,అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ బి. కిషోర్ బాబు,బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ డి. నిరంజన్ బాబు,కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, అలాగే పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## చింతకొమ్మదిన్నె జడ్పీ హై స్కూల్‌లో స్మార్ట్ కిచెన్ పరిశీలన



**చింతకొమ్మ దిన్నె ప్రజాజ్యోతి జనవరి 29:** చింతకొమ్మదిన్నె మండలం పరిధిలోని జడ్పీ హై స్కూల్‌లో ఏర్పాటు చేసిన స్మార్ట్ కిచెన్‌ను బాపట్ల జిల్లా కలెక్టర్ డా. వినోద్ కుమార్ ఐఏఎస్, కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఐఏఎస్‌లు సందర్శించారు.ఈ సందర్భంగా స్మార్ట్ కిచెన్ నిర్వహణ విధానం, భోజన తయారీ ప్రక్రియ, నాణ్యత ప్రమాణాలు, విద్యార్థులకు అందుతున్న మధ్యాహ్న భోజనంపై వారు అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. స్మార్ట్ కిచెన్ ద్వారా పరిశుభ్రతతో పాటు భోజనంలో పోషక విలువలు మెరుగుపడుతున్నాయని అధికారులు కలెక్టర్లకు వివరించారు.ఈ కార్యక్రమంలో కడప రెవెన్యూ డివిజనల్ అధికారి జాన్ ఇర్విన్, స్మార్ట్ కిచెన్ నోడల్ అధికారి విజయకుమార్, జిల్లా విద్యాశాఖాధికారి (డీఈఓ), డీఆర్‌డీఏ ఏపీడీ ప్రసాద్, మండల తహసీల్దార్, మండల వెలుగు ఏపీఎం తదితర అధికారులు పాల్గొన్నారు.

# ఇష్ట రాజ్యాంగ ఉపాధ్యాయుల డిప్యూటేషన్ నియామకాలు.

### ఎం.ఈ.ఓ బాలాజీ తీరుపై డిప్యూటీ డి.ఈ.ఓ చెల్లయ్యకువిద్యార్థి సంఘం ప్రతినిధులు ఫిర్యాదు. ఆరోపణ.

**అనంతగిరి మండలం. జనవరి 29. ప్రజా జ్యోతి న్యూస్. రిపోర్టర్ శంకర్.** అనంతగిరి మండలం. పినకోట స్కూల్ కాంప్లెక్స్ పరిధి పెదకోట గ్రామపంచాయతీ పరిధి మద్రేబు గ్రామ ఎలిమెంటరీ పాఠశాలలో సుమారు 38. మంది విద్యార్థులు ఉన్నారు. 38.మంది విద్యార్థులకు గాను ఇద్దరు ఉపాధ్యాయులు విధులు నిర్వహిస్తున్నారు. ఈ పాఠశాల నుండి ఒక ఉపాధ్యాయుడిని చిలకలగేడ్డ స్కూల్ కాంప్లెక్స్ పరిధి వంతెనపాలెం గ్రామ ఎలిమెంటరీ పాఠశాలకు డిప్యూటేషన్ కింద నియమించారు.వంతెనపాలెం ఎలిమెంటరీ పాఠశాలలో 8.మంది విద్యార్థులు ఉన్నారు. మద్రైభ పాఠశాలలో 38.మంది పిల్లలు ఉన్నారు ఎక్కువ మంది విద్యార్థులు ఉన్నచోటఇద్దరు ఉపాధ్యాయులు అలా కాకుండా అనంతగిరి మండల విద్యాశాఖ అధికారి బాలాజీ నిబంధనలకు విరుద్ధంగా డిప్యూటేషన్లు చేపట్టి ఉన్నారని అల్లూరి సీతారామరాజు జిల్లా గిరిజన విద్యార్థి సంఘం నాయకులు చంటి.మాధవరావు. బాబ్జి. స్వామి తదితరులు పాడేరు విద్యాశాఖ డిప్యూటీ. డీ.ఈ.వో చెల్లయ్యకు సమాచారం తెలిపి ఫిర్యాదు చేశారు.ఎం.ఈ.ఓ బాలాజీ ఇష్టారాజంగా ఉపాధ్యాయులను మార్పులు చేర్పులు చేస్తూ విద్యా వ్యవస్థనునాశనం చేస్తున్నారని వారు తీవ్రంగా ఆరోపించారు. అదేవిధంగా వేంగడా గ్రామపంచాయతీ పరిధి గోమంగిపాడు గ్రామ పాఠశాలలో 35.మంది విద్యార్థులు ఇద్దరు టీచర్లు ఉండగా. బొర్రా గ్రామపంచాయతీ. బోర్ర స్కూల్ కాంప్లెక్స్ పరిధి సింగర్భ గ్రామ పాఠశాలలో 22.మంది విద్యార్థులు.ఒక టీచర్ ఉన్నారు. గోమంగి పాఠశాల నుండి ఒక ఉపాధ్యాయుడిని డిప్యూటేషన్ పేరుతో సింగర్భ పాఠశాలలో నియమించారు. ఈ విధంగా ఎక్కువ సంఖ్యలో విద్యార్థులు లేని పాఠశాలల్లో ఇద్దరు.ముగ్గురు ఉపాధ్యాయులను నియమించి విద్యా నిబంధనలకు వ్యతిరేకంగా ఎం.ఈ.ఓ చర్యలు చేపట్టి ఉన్నారని. ఈ విధంగా చేయడం వల్ల పూర్తిస్థాయిలో విద్యార్థులకు విద్య దూరమవుతుందని వారు ఆరోపించారు. విద్యార్థుల సంఖ్య ఎక్కువ ఉన్న పాఠశాలల కు ఇద్దరు లేక ముగ్గురు ఉపాధ్యాయులు ఉండి తీరాలి అలా కాకుండా తక్కువ సంఖ్యలో విద్యార్థులు ఉన్న పాఠశా లలకుడి ప్యూటే షన్ పేరుతో ఉపాధ్యా యుల ను మార్చడంఎంతవరకు సమంజ సమని ప్రశ్నిస్తున్నారు. గురువారం నాడు విద్యార్థి సంఘం నాయకులు అనంత గిరి లో విలేకరులను కలిసి తెలిపారు. విద్యార్థి సంఘం నాయకులుఆరోపణ. ఫిర్యాదు పై పాడేరు విద్యాశాఖ డిప్యూటీ డీఈవో చెల్లయ్యకు ప్రజాజ్యోతి దిన పత్రిక వివరణ కోరగా సమస్య తన దృష్టికి వచ్చిందని శాఖాపరమైన విచారణ చేపట్టి వాస్తవాలను తెలుసుకుని వాస్తవాలు రుజువైన అనంతరం తదుపరి చర్యలు ఉంటా యని ఆయన అన్నారు.ఇష్ట రాజ్యాంగ ఉపాధ్యాయుల డిప్యూటేషన్ నియామకాలు. ఎం.ఈ.ఓ బాలాజీ తీరుపై డిప్యూటీ డి.ఈ.ఓ చెల్లయ్యకువిద్యార్థి సంఘం ప్రతినిధులు ఫిర్యాదు. ఆరోపణ. అనంతగిరి మండలం. జనవరి 29. ప్రజా జ్యోతి న్యూస్. రిపోర్టర్ శంకర్. అనంతగిరి మండలం. పినకోట స్కూల్ కాంప్లెక్స్ పరిధి పెదకోట గ్రామపంచాయతీ పరిధి మద్రేబు గ్రామ ఎలిమెంటరీ పాఠశాలలో సుమారు 38. మంది విద్యార్థులు ఉన్నారు. 38.మంది విద్యార్థులకు గాను ఇద్దరు ఉపాధ్యాయులు విధులు నిర్వహిస్తున్నారు. ఈ పాఠశాల నుండి ఒక ఉపాధ్యాయుడిని చిలకలగేడ్డ స్కూల్ కాంప్లెక్స్ పరిధి వంతెనపాలెం గ్రామ ఎలిమెంటరీ పాఠశాలకు డిప్యూటేషన్ కింద నియమించారు.వంతెనపాలెం ఎలిమెంటరీ పాఠశాలలో 8.మంది విద్యార్థులు ఉన్నారు. మద్రైభ పాఠశాలలో 38.మంది పిల్లలు ఉన్నారు ఎక్కువ మంది విద్యార్థులు ఉన్నచోటఇద్దరు ఉపాధ్యాయులు అలా కాకుండా అనంతగిరి మండల విద్యాశాఖ అధికారి బాలాజీ నిబంధనలకు విరుద్ధంగా డిప్యూటేషన్లు చేపట్టి ఉన్నారని అల్లూరి సీతారామరాజు జిల్లా గిరిజన విద్యార్థి సంఘం నాయకులు చంటి.వ ాధవరావు. బాబ్జి. స్వామి తదితరులు పాడేరు విద్యాశాఖ డిప్యూటీ. డీ.ఈ.వో చెల్లయ్యకు సమాచారం తెలిపి ఫిర్యాదు



చేశారు.ఎం.ఈ.ఓ బాలాజీ ఇష్టారాజంగా ఉపాధ్యాయులను మార్పులు చేర్పులు చేస్తూ విద్యా వ్యవస్థనునాశనం చేస్తున్నారని వారు తీవ్రంగా ఆరోపించారు. అదేవిధంగా వేంగడా గ్రామపంచాయతీ పరిధి గోమంగిపాడు గ్రామ పాఠశాలలో 35.మంది విద్యా ర్థులు ఇద్దరు టీచర్లు ఉండగా. బొర్రా గ్రామపంచాయతీ. బోర్ర స్కూల్ కాంప్లెక్స్ పరిధి సింగర్భ గ్రామ పాఠశాలలో 22.మంది విద్యార్థులు.ఒక టీచర్ ఉన్నారు. గోమంగి పాఠశాల నుండి ఒక ఉపాధ్యాయుడిని డిప్యూటేషన్ పేరుతో సింగర్భ పాఠశాలలో నియమించారు. ఈ విధంగా ఎక్కువ సంఖ్యలో విద్యార్థులు లేని పాఠశాలల్లో ఇద్దరు. ముగ్గురు ఉపాధ్యాయులను నియమించి విద్యా నిబంధనలకు వ్యతిరేకంగా ఎం.ఈ.ఓ చర్యలు చేపట్టి ఉన్నారని. ఈ విధంగా చేయడం వల్ల పూర్తిస్థాయిలో విద్యార్థులకు విద్య దూరమవుతుందని వారు ఆరోపించారు. విద్యార్థుల సంఖ్య ఎక్కువ ఉన్న పాఠశాలల కు ఇద్దరు లేక ముగ్గురు ఉపాధ్యాయులు ఉండి తీరాలి అలా కాకుండా తక్కువ సంఖ్యలో విద్యార్థులు ఉన్న పాఠశాలలకుడిప్యూటేషన్ పేరుతో ఉపాధ్యాయులను మార్చడంఎంతవరకు సమంజసమని ప్రశ్నిస్తున్నారు. గురువారం నాడు విద్యార్థి సంఘం నాయకులు అనంతగిరిలో విలేకరులను కలిసి తెలిపారు. విద్యార్థి సంఘం నాయకులుఆరోపణ. ఫిర్యాదు పై పాడేరు విద్యాశాఖ డిప్యూటీ డీఈవో చెల్లయ్యకు ప్రజాజ్యోతి దినపత్రిక వివరణ కోరగా సమస్య తన దృష్టికి వచ్చిందని శాఖాపరమైన విచారణ చేపట్టి వాస్తవాలను తెలుసుకుని వాస్తవాలు రుజువైన అనంతరం తదుపరి చర్యలు ఉంటాయని ఆయన అన్నారు.

# న్యాయవాదుల హక్కుల కోసం రాజీలేని పోరాటం.

### ఫిబ్రవరి 13న రాష్ట్ర వ్యాప్తంగా జరిగే బార్ కౌన్సిల్ ఎన్నికల్లో తొలి ప్రాధాన్యత ఓటు మాకే వేయండి.

### బార్ కౌన్సిల్ ఎన్నికల్లో చలసాని అజయ్ కుమార్ పిలుపు.

### న్యాయవాదులకు భద్రత,రక్షణ కోసం ప్రత్యేక చట్టం డిమాండ్.



**కళ్యాణదుర్గం : జనవరి 29,(ప్రజా జ్యోతి),డివిజన్ ఇంఛార్జి శివశంకర్. :** నేడు కళ్యాణ దుర్గం బార్ అసోసియేషన్ పరిధిలో న్యాయవాదులతో కలిసి విస్తృత ప్రచారం నిర్వహించడం జరిగింది.న్యాయవాదుల సంక్షేమం,హక్కుల పరిరక్షణే ధ్యేయంగా పోరాడతామని బార్ కౌన్సిల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఎన్నికల అభ్యర్థి,ఐఏఎల్ జాతీయ ప్రధాన కార్యదర్శి,రాష్ట్ర అధ్యక్షులు చలసాని అజయ్ కుమార్ స్పష్టం చేశారు.ఫిబ్రవరి 13న రాష్ట్రవ్యాప్తంగా జరగనున్న బార్ కౌన్సిల్ ఎన్నికల్లో తనకు తొలి ప్రాధాన్యత ఓటు వేసి కౌన్సిల్ సభ్యుడిగా గెలిపించాలని ఆయన న్యాయవాదులను కోరారు.ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా సుమారు 40,000 మంది న్యాయవాదులు 27 మంది సభ్యులను ఎన్నుకోనున్నారని,అందులో ఏడుగురు మహిళా సభ్యులు ఉండనున్నట్లు తెలిపారు.మొత్తం 143 మంది అభ్యర్థులు బరిలో ఉన్న ఈ ఎన్నికల్లో న్యాయవాదుల హక్కుల కోసం నిజాయితీగా పోరాడే వారికే తొలి ప్రాధాన్యత ఓటు వేయాలని పిలుపునిచ్చారు.న్యాయవాదులపై జరుగుతున్న దాడులు ఆందోళనకరమని,వారి భద్రత,రక్షణ కోసం ప్రత్యేక చట్టం అవసరమని ఆయన డిమాండ్ చేశారు.లైబ్రరీ సదుపాయాల కొరత,గదుల సమస్య,న్యాయమూర్తుల కొరత,పెండింగ్ కేసుల భారం వంటి సమస్యలతో న్యాయవాదులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు.న్యాయవాదులకు హెల్త్ ఇన్సూరెన్స్,హౌసింగ్ స్కీమ్,కుటుంబ సభ్యుల పరిరక్షణ వంటి అంశాలపై గతంలో కార్యాచరణతో నిరూపించామని,భవిష్యత్తులో కూడా న్యాయవాదుల వెన్నంటే ఉంటామని అజయ్ కుమార్ భరోసా ఇచ్చారు.ఈ ప్రచార కార్యక్రమంలోఐఏఎల్ మాజీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఐ.రవీంద్రనాథ్,ఐఏఎల్ జిల్లా అధ్యక్షుడు రసూల్,జిల్లా కార్యదర్శి ఎం.వేణుగోపాల్,జిల్లా ఉపాధ్యక్షులు కరణం తిప్పేస్వామి,కార్యవర్గ సభ్యులు ఎం.డి.సంజీవప్ప,సభ్యులు మల్లికార్జున,రమేష్,న్యాయవాదులు హరి చక్రవర్తి,ఎర్రిస్వామి,పట్టాభి తదితరులు పాల్గొన్నారు.

# వైసిపి నాయకులు జగన్ రెడ్డి డైరెక్షన్లో సైకోలు. విధ్వంసకారులు .అరాచక శక్తులుగా తయారు

### అధికారం కోసం రాష్ట్రాన్ని నాశనం చేయాలని పూటకో అబద్ధంతో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దుష్ప్రచారం

### గాజుల ఖాదర్ బాషా తెలుగుదేశం పార్టీరాష్ట్ర కార్యదర్శి కుప్పం పరిశీలకులు



**రాయచోటి జనవరి 29 ప్రజాజ్యోతి :** చంద్రబాబు పంపిణీ చేస్తున్న పట్టాదారు పాసుపుస్తకాలపై రాజముద్రను చూసి వైసీపీ నాయకులు ఓర్వలేక భయపడుతున్నారని గాజుల ఖాదర్ భాష పేర్కొన్నారు.గురువారం నాడు ఆయన సమావేశంలో మాట్లాడుతూల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పేరుతో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వేల ఎకరాలు దోచుకున్నారని సర్వే రాళ్లపై మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బొమ్మ వేయడానికి 650 కోట్ల రూపాయలు ప్రజాధనం దుర్వినియోగం చేశారని పట్టాదారు పాస్ పుస్తకాల్లో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బొమ్మ వేసుకోవడానికి 20 కోట్ల రూపాయలు దుర్వినియోగం చేశారని ఇదంతా ప్రజల సొమ్మే అని ప్రజల సొమ్మును దోచేసి వైసిపి నాయకులు వారి తప్పును కప్పి పుచ్చుకునేందుకు నానా రకాలుగా కుటమి ప్రభుత్వంపై బురద చల్లుతున్నారని తీవ్రంగా దుయ్యబట్టారు.తిరుమలలో కల్తీ నెయ్యి ఘటనలో వైసీపీ నేతలు అడ్డంగా దొరికారని రసాయన పదార్థాన్ని నెయ్యిగా చెప్పి లడ్డులో వాడటం నిజం కాదా అనే సూటిగా ప్రశ్నిం చారు సిట్ నివేదిక చివరి పది పేజీల్లో కూడా కల్తీ వ్యవహారం బట్టబయలైందని తెలిపారు ప్రజలకు వాస్తవాలు తెలుస్తున్నాయని వైసిపి నాయకులు ఎన్ని బుడబుక్కలు ఆటలాడిన ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు టీటీడీ లడ్డులో కల్తీ నెయ్యి వాడినట్లు సిట్ చెప్పిందని వైసిపి నాయకులు చూస్తే కల్తీ నెయ్యి వినియోగించలేదని తీరా టిటిడి లడ్డులో అసలు నెయ్యి వాడలేదని సిబిఐ చెప్పిందని తెలిపారు 300 కోట్ల మేరకు అక్రమాలకు పాల్పడి ఎదురుదాడి చేయడం వైసిపి నాయకులకు తగదు అని హితవు పలికారుఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నాగా ర్జున రెడ్డి సాంబశివరెడ్డి రోఫా కొండారెడ్డి వెంకటరమరెడ్డి అబ్దుల్ రెహమాన్ శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అదృష్టం వరించిన ఓ రైతు బిడ్డ కు గ్రూప్ 2 ఉద్యోగం..

### కృషి, పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చు..

### సచివాలయం ఉద్యోగం వదిలి గ్రూప్--2 కి విజయం.

### విజయవాడలో చీఫ్ ఇంజనీర్ గా పోస్టింగ్ సాధించిన బోయలపల్లి గ్రామ వాసి వై.రాఘవేంద్ర.

### తల్లిదండ్రుల ప్రోత్సాహంతో ఘనసాధనకు కృషి.



**కళ్యాణదుర్గం ప్రతినిధి మంజునాథ్ : జనవరి 29 (ప్రజా జ్యోతి).** : కళ్యాణదుర్గం మండలం బోయలపల్లి గ్రామానికి చెందిన వై .రాఘవేంద్ర నిరంతర కృషి,పట్టుదల ఉంటే లక్ష్యం తప్పక సాధ్యమవుతుందనే విషయాన్ని నిరూపించాడు.వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చిన అతడు సచివాలయం లో వార్డ్ అడ్మిన్ గా పనిచేస్తూనే ఉన్నత లక్ష్యంతో ఆ ఉద్యోగాన్ని వదిలి పూర్తిస్థాయిలో ప్రభుత్వ ఉద్యోగాల సాధనకు అంకితమయ్యాడు.ఆరు సంవత్సరాల నిరంతర శ్రమకు ఫలితంగా గ్రూప్--2 ప్రభుత్వ ఉద్యోగాన్ని సాధిం చి,విజయవాడలో చీఫ్ ఇంజనీర్ కార్యాలయంలో పోస్టింగ్ పొందాడు.వై రాఘవేంద్ర మాట్లాడుతూ, ఓసి అభ్యర్థులకు ప్రభుత్వ ఉద్యోగాలు రావడం కష్టం అంటూ చాలామంది నిరుత్సాహపరిచారు.అయినా తల్లిదండ్రుల ప్రోత్సాహంతో నోటిఫికేషన్లు ఆలస్యమైనా ఆత్మవిశ్వాసం కోల్పోకుండా సిద్ధమయ్యాను. చివరకు విజయం దక్కిందని తెలిపుతూ.ఇకపై గ్రూప్--1,గ్రూప్--2 ఎగ్జిక్యూటివ్ ఉద్యోగాలే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు చెప్పారు.ఈ విజయానికి తల్లిదండ్రులు గోపాల్ చౌదరి,వై.సుశీలమ్మ ముఖ్య కారణమని ఆయన పేర్కొన్నారు.మా కుటుంబంలో ఎన్నో ఆర్థిక ఇబ్బందులు ఉన్న, నా చదువుకు ఎక్కడా తగ్గకుండా అండగా నిలిచానని భావోద్వేగంగా తెలిపారు.రాఘవేంద్ర సాధించిన విజయం ప్రాంత యువతకు స్ఫూర్తిగా నిలుస్తూ,ప్రభుత్వ ఉద్యోగాలపై ఆశ కోల్పోయిన అనేకమంది యువతలో ఈ ఘన విజయం కొత్త ఉత్సాహాన్ని నింపుతోంది.రాఘవేంద్ర విజయం పట్ల గ్రామస్థులు,తోటి మిత్రులు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# ఎన్నో ఏళ్ల నుంచి కోరిన కోరిక ఈరోజుకు ఫలించింది



**గాలివీడు జనవరి 29 ప్రజాజ్యోతి :** అన్నమయ్య జిల్లా గాలివీడు మండలంలోని వెలిగిల్లు ప్రాజెక్టుకు ఆంధ్ర నివా నీళ్లు రావడం జరుగుతోంది అని ఈరోజు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అన్నమయ్య జిల్లా బృందం ఈరోజు పరిశీలన చేయడం జరిగింది ఈ ప్రాజెక్టుకు ఆంధ్ర నీవా నీళ్లు రావడం అనేది రైతుల గాని మేము రైతు సంఘం గాని ఏకీభవిస్తున్నాం ఈ ప్రాజెక్టు పైన ఆలోచన పెట్టి రాయచోటి ఏరియా ఎమ్మెల్యే మరియు రాష్ట్ర రవాణా శాఖ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సర్వచూపి ఈ ప్రాజెక్టుకు నీళ్లు తెప్పించారు అయితే ఇంతటితో ఈ ఆలోచన ఆగకుండా మంత్రి ఈ ప్రాజెక్టు కింద ఉండబడిన టువంటి పెద్ద కాలువలు పిల్ల కాలవలు అన్నీ కూడా పెండింగ్ లేకుండా పూర్తి చేసి ప్రతి ఒక్క కాలవకు నీళ్లు వదలాలని ఇప్పటికే కొన్ని చెరువులకు నీళ్లు కూడా వదిలారు గా ఉండబడినటువంటి చెరువులకు వదలాలి.ఇవన్నీ పూ ర్తి చేస్తే కాలువలు కుంటలు చెరువులు అన్నీ సస్యమలంగా ఉంటే ఇక్కడ లోకల్ గా ఉండబడినటువంటి మండలాలన్నీ కూడా వేసు కున్న బోర్లు బావులు శేషశ్యామలంగా ఉంటాయని ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రైతు సం ఘం అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి ఉంది వంగిమల్ల రంగారెడ్డి తెలియజేస్తూ దేశములో రైతు బాగుంటే రాజ్యం బాగుంటుందని రైతు ఇబ్బందులు పడుతూ ఉంటే అది ఎలా బాగుంటుంది.దీనిపైన దీనికి సంబంధించిన అధికారులు కానీ లోపల గా ఉండబడినటువంటి మంత్రి రాంప్రసాద్ రెడ్డి గారు ఈ ప్రాజెక్టుకు నాలుగు టిఎంసిలు తక్కువ లేకుండా నీళ్లు నింపాలని మేము రైతు సంఘం గా మరొకసారి విజ్ఞప్తి చేస్తున్నాం ఈ కార్యక్రమంలో మరి కొంతమంది పాల్గొనడం జరిగింది.

# బాగున్నావా విజయ్ శిబ్యాల విజయభాస్కర్‌ను ఆప్యాయంగా పలకరించిన జగనన్న

### కష్టపడే ప్రతి కార్యకర్తకి భవిష్యత్తులో సముచిత స్థానం



**రాయచోటి జనవరి 29 ప్రజాజ్యోతి :** వాట్ విజయ్ బాగున్నావా? అంటూ మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్ సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారు ఆప్యాయంగా పలకరించారు.గురువారం తాడేపల్లిలో జగన్ గారిని, మాజీ ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి గారితో కలిసి వైఎస్ఆర్ సీపీ బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి శిబ్యాల విజయ భాస్కర్ మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా విజయభాస్కర్‌పై టీడీపీ నాయకులు జరిపిన దాడులు, నిరంతర వేధింపులపై జగన్ గారు సవివరంగా అడిగి తెలుసుకున్నారు. ప్రజాస్వామ్య స్వరం వినిపిస్తున్న నాయకులపై జరుగుతున్న దమనకాండను తీవ్రంగా ఖండించారు.ఇలాంటి దాడులు, బెదిరింపులకు భయపడాల్సిన అవసరం లేదని స్పష్టం చేసిన జగన్ గారు, న్యాయం కోసం పోరాడే ప్రతి కార్యకర్తకు వైఎస్ఆర్ సీపీ అండగా నిలుస్తుంది భవిష్యత్తులో మంచి సముషిత స్థానం కల్పిస్తానంటు అంటూ విజయభాస్కర్‌కు ధైర్యం, పూర్తి భరోసా ఇచ్చారు జగనన్న.

# రఘువీరారెడ్డి మహాత్మా గాంధీ సందేశ యాత్రకు మాజీ ఎంపీ రంగయ్య సంఘీభావం.

### అగ్రంపల్లి వద్ద మాజీ మంత్రిని కలిసి శ్రీశైలం మల్లన్న ప్రసాదాలు అందజేసిన తలారి రంగయ్య.





**కళ్యాణదుర్గం ప్రతినిధి మంజునాథ జనవరి 29( ప్రజా జ్యోతి ):** మాజీ మంత్రివర్యులు ఎన్.రఘువీరా రెడ్డి నీలకంఠాపురం నుండి హిందూపురం వరకు చేపట్టిన " మహాత్మా గాంధీ సందేశ యాత్ర "కు అనంతపురం మాజీ ఎంపీ ,కళ్యాణదుర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలారి రంగయ్య సంఘీభావం తెలిపారు.కళ్యాణదుర్గం నుంచి భారీ కాన్వాయ్‌తో పార్టీ ముఖ్య నాయకులు,కార్యకర్తలతో కలిసి బయలుదేరిన తలారి రంగయ్య.అగ్రంపల్లి వద్ద పాదయాత్రలో ఉన్న రఘువీరా రెడ్డిని కలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయనకు శ్రీశైలం భ్రమరాంబ మల్లికార్జున స్వామి తీర్థ ప్రసాదాలను అందజేసి,శాలువాతో సత్కరించారు.గాంధేయ మార్గంలో సాగుతున్న ఈ యాత్ర నిర్విఘ్నంగా సాగాలని,ప్రజల్లో శాంతి సందేశాన్ని నింపాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కళ్యాణదుర్గం నియోజకవర్గ వైసీపీ,కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## మునిసిపల్ కౌన్సిల్ సమావేశంలో ప్రొద్దుటూరు కాంగ్రేస్ పార్టీ ఇంచార్జ్ అధికారులపై ఆగ్రహం



**జనవరి 29 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** ప్రొద్దుటూరు ప్రజలకు సరఫరా అయ్యే మంచి నీటి పైప్ లైనుల్లో మురుగు నీరు చేరి మంచి నీళ్లు కలుషితముతున్నాయని తద్వారా ప్రజలు అనారోగ్య బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కలుషితమైన నీరు కౌన్సిల్ సమావేశానికి తీసుకొని వచ్చి అధికారులకు తాగండని మీకే తెలుస్తుందని అధికారులను నిలాదీశారు. ప్రొద్దుటూరు నియోజకవర్గంలో పైప్ లైనులు మార్చాలసిన అవసరం ఉందని తెలియచేసారు. నూతన పైప్ లైన్ ప్రాజెక్ట్ రద్దు పరచి ప్రొద్దుటూరు ప్రజలకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని టీడీపీ ప్రభుత్వంపై తీవ్రంగా విమర్శించారు.ప్రొద్దుటూరు మునిసిపాలిటీ 41 వార్డుల్లో ఈ సమస్య ఉందని తెలియచేసారు.ప్రధానంగా 10,11,12,13 వార్డుల్లో నీటి సమస్య తీవ్రంగా ఉందని ఈ వార్డుల్లో మెయిన్ లైన్స్ మార్చే పనులు యుద్ధప్రతిపదికన పూర్తి చేయాలని డిమాండ్ చేసారు ఇర్ఫాన్ బాషా.

## రామాయణం అంటే మనిషి జీవన విధానం

విశ్వహిందూ పరిషత్ అన్నమయ్య జిల్లా



**లక్కిరెడ్డిపల్లి జనవరి,29(ప్రజా జ్యోతి) :** అన్నమయ్య జిల్లా లక్కిరెడ్డిపల్లె మండలం లోని చౌటపల్లి గ్రామం, లక్కిరెడ్డి పల్లి నందు గల మోడల్ స్కూల్ లో విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో రామాయణ పోటీ పరీక్షలలో పాల్గొన్న వారికి విశ్వహిందూ పరిషత్ తరపున సర్టిఫికేట్ లు అందించటం జరిగింది.ఈ రామాయణ పోటీ పరీక్షలలో పాల్గొన్న విద్యార్థుల సంఖ్య : 41. విద్యార్థులు ఎంతో శ్రద్ధతో రామాయణ పఠనం చేశారు. అదే స్ఫూర్తితో పరీక్షలలో పాల్గొని ఉత్తీర్ణత సాధించారు. అందరు విద్యార్థులు చక్కగా చదువుకుని రామాయణ ఇతిహాసాన్ని అర్థం చేసుకొని, గుర్తుంచుకొని ఎంతో ఉత్సాహంతో పరీక్షలలో పాల్గొన్నారు.ఇందులో పాల్గొన్న ప్రతీ విద్యార్థికి విశ్వహిందూ పరిషత్ తరపున సర్టిఫికెట్ జారీచేసి ఒక చిన్న బహుమతి ఇవ్వటం జరిగింది.మొదటి 4 ర్యాంకులు తెచ్చుకున్న ఈ క్రింది విద్యార్థులకు విశ్వహిందూపరిషత్ తరపున సర్టిఫికెట్ తో పాటు ప్రైజులు ఇవ్వటం జరిగింది.మెదటి ర్యాంకు,సౌమ్యశ్రీ రెండవ ర్యాంకు, పూజిత మూడవ ర్యాంకు, నాజియానాల్గవ ర్యాంకు, వసంతఈ గొప్ప కార్యక్రమం సక్రమంగా నిర్వహించడానికి సహకరించిన స్కూల్ యాజమాన్యానికి మా కృతజ్ఞతలు. ఈ పోటీ పరీక్షలు నిర్వహించటంలో సహాయ సహకారాలు అందించిన తెలుగు ఉపాధ్యాయులు శ్రీనివాసులు ప్రత్యేక ధన్యవాదాలు. ఉపాధ్యాయులు శ్రీనివాస్ విశ్వహిందూ పరిషత్ తరపున సన్మానం చేసి జరిగింది.ఈ కార్యక్రమములో పాల్గొన్న వీరబల్లి వేణుగోపాల్, బజరంగ్ దళ్ సంయోజక్, అన్నమయ్య విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ సభ్యులు యనమల విశ్వనాథ్ విశ్వహిందూ పరిషత్ అన్నమయ్య జిల్లా ప్రచార ప్రసార ప్రముఖ్, లోకేష్ లక్కిరెడ్డిపల్లి మండల (ఖండ) బజరంగ్ దళ్ ప్రముఖ్, పృథ్వీరాజ్ విశ్వహిందూ పరిషత్ మండల అధ్యక్షుడు, పాల్గొన్న పాఠశాల యాజమాన్యం, తెలుగు ఉపాధ్యాయులు శ్రీనివాస్ విద్యార్థులు అందరికీ ప్రత్యేక అభినందనలు.మన పురాణ ఇతిహాసాలలైన రామాయణ, మహా భారతాలను మనం రేపటి తరాలకు నేర్పించగలిగితే చాలు మంచి వ్యక్తి నిర్మాణం జరుగుతుంది. వ్యక్తిత్వం బాగుంటుంది. జీవన విధానం ధర్మ బద్ధంగా ఉంటుంది. మంచి నడవడిక అలవరుచుకుంటుంది.

## లడ్డూ కల్తీపై మేము చెప్పిందే నిజమైంది.

### రసాయనాలతో లడ్డు తయారీ మహా పాపం

### టీటీడీలో నిబంధనల తుంగలో తొక్కి, స్వామివారి లడ్డూలతో చెలగాటం ఘోర పాపం మంత్రి రాంప్రసాద్ రెడ్డి



**విజయవాడ జనవరి 29 ప్రజాజ్యోతి :** తిరుపతిలో లడ్డూ ప్రసాదాల తయారీలో జరిగిన కల్తీ వ్యవహారంపై గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడే అనుమానం వ్యక్తం చేశామని రాష్ట్ర రవాణా, యువజన, క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. నాడు చెప్పినట్టే సుప్రీం కోర్టు ఆధ్వర్యంలోని SIT దర్యాప్తులో నెయ్యి కల్తీ జరిగిందని, ఆ కల్తీ నెయ్యితోనే శ్రీవారి లడ్డూలు, ప్రసాదాలు తయారు చేసినట్టు నిగ్గు తేలిందన్నారు.చుక్క పాలు కూడా లేకుండా రసాయనాలతో నెయ్యి తయారు చేసి కోట్లాది లడ్డూలు సరఫరా చేయడం మహాపాపమని మంత్రి మండిపడ్డారు. తప్పు చేయలేదని చెప్పేవారు ఎందుకు ముందస్తు బెయిల్ కోసం కోర్టుల చుట్టూ తిరిగారని ప్రశ్నించారు.వైసీపీ ఐదేళ్ల పాలనలో 1.61 కోట్ల కిలోల నెయ్యి కొనుగోలు చేయగా, అందులో 60 లక్షల కిలోలు కల్తీ నెయ్యితో ప్రసాదాలు తయారయ్యాయని, దీనివల్ల కోట్ల రూపాయల శ్రీవారి నిధులు దుర్వినియోగమయ్యాయని ఆరోపించారు.టీటీడీ నిబంధనలను నీరుగార్చి, అర్హత లేని కంపెనీలకు టెండర్లు కట్టబెట్టి తిరుమలను అక్రమాల పుట్టగా మార్చారని విమర్శించారు. ఇప్పటికైనా కల్తీ చేసిన వారు తప్పు తెలుసుకుని స్వామివారిని క్షమాపణ కోరాలని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సూచించారు.

## మడకశిరలో ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి తిప్పేస్వామి ఘన సత్కారం




**మడకశిర, (ప్రజా జ్యోతి) జనవరి 29: మడకశిర ఇన్చార్జ్:** శ్రీ సత్యసాయి జిల్లా మడకశిరలో రాష్ట్ర ఎస్సీ సెల్ నూతన కార్యదర్శిగా ఎన్నికైన నీలకంఠాపురం జె. తిప్పేస్వామిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన హిందూపురం సమన్వయకర్త దీపికని, రోళ్ల జడ్పిటిసి అనంతరాజుని కలిసి సన్మానించారు.తిప్పేస్వామి ఈ సందర్భంగా మాట్లాడుతూ, తనకు ఈ అవకాశం కల్పించిన మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి కి, జిల్లా అధ్యక్షులు ఉషశ్రీ చరణకి, మడకశిర సమన్వయకర్త ఈరలక్కప్పకి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీకి అన్ని విధాలుగా అండగా ఉండి కష్టపడతానని ఆయన స్పష్టం చేశారు.కార్యక్రమంలో తాలూకా క్రిస్టియన్ మైనార్టీ అధ్యక్షులు నరసింహ, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు లక్ష్మీనారాయణ, సోషల్ మీడియా కో కన్వీనర్ ధను, మడకశిర టౌన్ ఎస్సీ సెల్ నాయకులు ఎస్. బాబు, బుల్లసముద్రం వైఎస్ఆర్సిపి నాయకులు ఓబులేష్ తదితరులు పాల్గొన్నారు.

## వేదిక పై ప్రజలు కనిపించరు... ప్రచారమే కనిపిస్తుంది.

### ద్వామా పీడీ దుమ్మా..
### కీలక అధికారి పర్యవేక్షణే లేకపోవడంతో క్షేత్రస్థాయి సిబ్బందికి ఆడింది ఆట.. పాడింది పాటగా మారింది.
### జనం లేని జాతర పేరుకే 'ప్రజావేదిక'.. కానీ అక్కడ ప్రజల జాడ లేదు!
### అడిగే నాథుడు లేడని అధికారులే రిపోర్టులు చదువుకుని, వారే 'మమ' అనిపించుకున్న ప్రహసనం.



**జనవరి.. 29.. ( ప్రజాజ్యోతి /జీలుగుమిల్లి ):** జీలుగుమిల్లి మండల కేంద్రంలో ప్రజాపరిషత్ కార్యాలయంలో బుధవారం ఉపాధి హామీ చట్టం ప్రజా వేదిక కార్యక్రమం ప్రజలు లేకుండా తూతూ మంత్రంగా నిర్వహించారు. మండల వ్యాప్తంగా ఉన్న 12 పంచాయతీల్లో 2024 జనవరి 1 తేది నుంచి 2025 మర్చి 31 వ తేది వరకు జరిగిన ఉపాధి హామీ పనులకు సంబంధించిన వివరాలను తెలిపేందుకు ప్రజా వేదికకు ప్రజలు రాకపో వడంతో వచ్చిన కొంతమంది అధికారులు, సిబ్బంది మాత్రమే పాల్గొన్నారు. ప్రజలకు తెలియకపోవడమా, లేదా అధికారులు ప్రజలకు,తెలియజేయక పోవడమా, అనేది ప్రశ్నార్థకంగా మారింది. అడిగేవారు లేక వారికి వారే పనుల వివరాలను చెప్పుకోవాల్సిన పరిస్థితి జీలుగుమిల్లి మండలంలో ఏర్పడింది. ఈ వేదికలో భాగంగా 12 పంచాయతీల్లో 16.4 కోట్ల మేర పనులు జరగగా రూ. 8 కోట్లు ఉపాధి హామీ పనుల కూలీల వేతనాలు రూపంలో ఇచ్చామన్నారు. సీసీ రోడ్లు గ్రావెల్ రోడ్లు డ్రైనేజీ మెటీరియల్ కు సంబంధించి రూ. 8 కోట్ల వరకు నిధులు ఖర్చు చేసినట్లు చూపారు. అదేవిధంగా మండలంలో ఆర్డబ్ల్యూఎస్ పనులకు సంబంధించి చేసిన పనులకు రూ. 5.80 లక్షల రికవరీ చూపించారు. నిధులు దుర్వినియోగం సిబ్బందికి జరిమానా రూపంలో రూ. 32వేలు మాత్రమే చూపడం విడ్డూరంగా ఉంది. కాగా పలు పంచాయతీల్లో చేసిన పనినే మళ్లీ చేయడం, చేసి నట్లుగా చూపించడం, పనికిరాని వారికి మస్టర్లు వేయటం, పలు చోట్ల మొక్కలు లేకుండా ఉన్నట్లు చూపడం గుర్తించారు. అటువంటి వాటినే సుమారు రూ. 14.20 లక్షలు గుర్తించి పూర్తి విచారణ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నూజివీడు ప్రెసిడెంట్ అధికారి పి శ్రీనివాస్, డ్రామా విజిలెన్స్ అధికారిణి ఎం. అనుపమ, ఏపీడి దామోదర్, ఎంపీడీవో కె.వెంకటలక్ష్మి, ఎస్ ఆర్ పి సత్యనారాయణ, ఏపీఓ జాన్ వెస్లీ, డిఆర్ పిలు పాల్గొన్నారు

## సీఎం పర్యటన ఏర్పాట్లపై ఎస్పీ క్షేత్రస్థాయి తనిఖీ





**గుంటూరు జనవరి 29 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి):** గుంటూరు నగరంలో శుక్రవారం జరగనున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటనను దృష్టిలో ఉంచుకుని, చేపట్టిన భద్రతా మరియు బందోబస్తు ఏర్పాట్లను గురువారం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఐపీఎస్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.గుంటూరు ప్రభుత్వ సమగ్ర ఆసుపత్రి ఆవరణలో నూతనంగా నిర్మించిన కానూరు జింఖానా -- మాతా శిశు సంరక్షణ ఆసుపత్రి భవనం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యమంత్రి హాజరుకానున్న నేపథ్యంలో, పర్యటన పూర్తిస్థాయిలో సురక్షితంగా సాగేలా పోలీస్ శాఖ విస్తృత చర్యలు చేపట్టింది.ఈ సందర్భంగా జిల్లా పోలీస్ పరేడ్ మైదానంలోని హెలిప్యాడ్ ప్రాంతాన్ని పరిశీలించిన ఎస్పీ , పరిసర ప్రాంతాలను పూర్తిగా పోలీస్ నియంత్రణలోకి తీసుకొని, బలమైన భద్రతా వలయం ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.పరేడ్ మైదానం నుంచి ప్రభుత్వ సమగ్ర ఆసుపత్రి వరకు ముఖ్యమంత్రి ప్రయాణించే మార్గాన్ని స్వయంగా పరిశీలించిన ఆయన, ట్రాఫిక్ నియంత్రణ, రూట్ బందోబస్తు, డైవర్షన్ల అమలుపై అధికారులతో సమీక్షించారు. వీవీఐపీ ప్రవేశ--నిష్క్రమణ మార్గాల్లో ముందస్తు తనిఖీలు నిర్వహించి, అనుమానితులపై ప్రత్యేక నిఘా కొనసాగించాలని స్పష్టం చేశారు.ఆసుపత్రి ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగే ప్రాంతంలో కట్టుదిట్టమైన పోలీస్ గార్డు ఏర్పాటు చేసి, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా భద్రతా చర్యలు చేపట్టాలని ఎస్పీ సూచించారు. బందోబస్తు విధుల్లో పాల్గొనే అధికారులు, సిబ్బంది సమయపాలనతో సమన్వయంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు.ఈ పరిశీలన అదనపు ఎస్పీ ( ఎల్ అండ్ ఓ ) ఏటీవీ రవికుమార్, ఈస్ట్ డీఎస్పీ అబ్దుల్ అజీజ్, ట్రాఫిక్ డీఎస్పీ బెల్లం శ్రీనివాస్, వెస్ట్ డీఎస్పీ అరవింద్, ఎస్బీ డీఎస్పీ శ్రీనివాసులు, ఎస్బీ సీఐ అలహరి శ్రీనివాస్ పోలీస్ అధికారులు పాల్గొన్నారు.


## పోతులూరులో మాజీ సర్పంచ్ పంచాది వీరబాబు ఆధ్వర్యంలో అంజు ఆసుపత్రి వారిచే ఉచిత కంటి వైద్య శిబిరం




**కాకినాడ జిల్లా జనవరి 29(ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్) :** ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా ఆదేశాల మేరకు కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం పోతులూరు గ్రామంలో మాజీ సర్పంచ్ పంచాది వీరబాబు ఆధ్వర్యంలో కాకినాడ అంజు కంటి ఆసుపత్రి వారిచే ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో పలువురికి అంజు ఆసుపత్రి వైద్యులు ఉచిత కంటి వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ పంచాది వీరబాబు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కంటి విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.6 నెలలకొకసారి కంటి వైద్య పరీక్షలు చేసికుంటే కంటి లోపాలను గుర్తించి జాగ్రత్త పడవచ్చున్నారు.గ్రామంలో ఉచిత కంటి వైద్య శిశువును ఏర్పాటు చేసిన అంజు కంటి ఆసుపత్రి వారికి ఈ సందర్భంగా ఆయన ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వాకపల్లి సర్పంచ్ రొంగల నాగేశ్వరావు,ఉపసర్పంచ్ బర్ల చక్రం,నాయకులు నాగులాపల్లి రాంబాబు,శెట్టి అధికారి,చేనుబోయిన నాగార్జున,బొండు చంటబ్బాయి,ఎఎన్ఎం ఉమా మహేశ్వరీ,ఆశా వర్కర్లు,అంజు కంటి ఆసుపత్రి వైద్యులు,సిబ్బంది మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు,వార్డు మెంబర్లు,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## చత్తీస్గడ్ లో ఎదురు కాల్పులు ఇద్దరు మావోయిస్టుల మృతి రెండు ఆయుధాలు స్వాధీనం

### మృతుల్లో ఏరియా కమాండర్ ప్రదీప్ మృతి



**చింతూరు జనవరి 29 ప్రజాజ్యోతి:** చతిస్గడ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లా పామేడు పోలీస్ స్టేషన్ పరిధిలోని కౌరుగట్ట-గుండ్రాజ్ గూడెం గ్రామాల సరిహద్దుల్లో ఉన్న అటవీ ప్రాంతంలో గురువారం ఉదయం జరిగాయి. బీజాపూర్ జిల్లా ఎస్పీ జితేంద్రకుమార్ యాదవ్ కదనం ప్రకారం కవురు గట్ట - గుండ్రాజ్ గూడెం సమీపం లోని అడవుల్లో మావోయిస్టులు వున్నారని తెలుసుకున్న అనంతరం బుధవారం నుండే గాలింపు చర్యలు ముమ్మరంగా చేపట్టామని తెలిపారు. గురువారం కౌరుగట్ట- గుండ్రాజ్ గూడెం అటవీ ప్రాంతంలో భద్రతా దళాలు గాలింపు చర్యలు చేపడుతూ ఉండటంతో మావోయిస్టులు తారసపడటంతో పరస్పర ఎదురుకాల్పులు జరిగాయని ఈ ఎదురుకాల్పుల్లో 5 లక్షల రివార్డు కలిగిన పామేడు ఏరియా కమిటీ కమాండర్ ప్రదీప్ ఎలియాస్ జోగా, మరో రెండు లక్షల రివార్డుగలిగిన ఏరియా కమిటీ మెంబర్ భీమ మృతి చెందినట్లు తెలిపారు. వీరి వద్దనున్న ఏకే 47, నైన్ ఎం ఎం పిస్టల్ స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ ఎన్కౌంటర్ గురించి బస్తర్ ఐజి సుందర్ రాజ్ మాట్లాడుతూ మృతి చెందిన మావోయిస్టులకు వివిధ హింసాత్మక సంఘటనలతో సంబంధం ఉందని, ఇటీవల కవురుగట్ట మాజీ సర్పంచ్ మడకం బీమా ను హత్య చేసింది వీరేనని తెలిపారు. ఇప్పటికైనా లొంగిపోయే మావోయిస్టులకు ప్రభుత్వం పునరావాసచర్యలు చేపడుతుందని, లొంగిపోయిన వారికి ప్రభుత్వం నుంచి రావలసిన అన్ని సౌకర్యాలు అందజేయబడతాయని, నిరంతరం మావోయిస్టుల కోసం గాలింపు చర్యలు చేపడుతూనే ఉంటామని తెలిపారు.

## ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి చేతులమీదుగా 'జగన్నాధుని జనయాత్ర' పుస్తకావిష్కరణ



**జనవరి 29 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** కడప ఎంపీ వై.యస్.అవినాష్ రెడ్డి చేతుల మీదుగా రాచమల్లు రవిశంకర్ రెడ్డి రచించిన 'జగన్నాథుని జన యాత్ర" పుస్తకాన్ని అలాగే 2026 డైరీల ఆవిష్కరణ, మాజీ ముఖ్యమంత్రి వర్యులు వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి 14 నెలల పాటు అయన చేసిన ప్రజాసంకల్పయాత్ర విశేషాలతో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి రాచమల్లు రవిశంకర్ రెడ్డి రాసిన "జగన్నాథుని జనయాత్ర" పుస్తకాన్ని మరియు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ "2026" డైరీలు కడప ఎంపీ వై.యస్.అవినాష్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఇడుపులపాయ నుండి ఇచ్ఛాపురం వరకు దాదాపు 341 రోజులపాటు 3648 కి.మీ. సాగిన "ప్రజాసంకల్ప యాత్ర"లో అప్పటి 13 జిల్లాల లోని దాదాపు కొన్ని లక్షల మంది ప్రజానీకంతో వయో,వర్గ, వర్ణ బేధం లేకుండా సాగిన ఆనాటి జగనన్న పాదయాత్రకు సచిత్ర రూపమే ఈ "జగన్నాథుని జనయాత్ర". జగనన్న పాదయాత్ర, ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ ప్రాంతాల్లో ప్రజల సమస్యలను అర్థం చేసుకోవడానికీ, వారి ఆకాంక్షలను తెలుసుకోవడానికి జగనన్న చేపట్టిన ఒక ప్రధాన కార్యక్రమం. ఈ పాదయాత్ర ద్వారా జగనన్న రాష్ట్రంలోని యువత, సామాన్య ప్రజలతో సంబంధాలను పెంచుకున్నారు. ఈ "జగన్నాథుని జనయాత్ర" పుస్తకం ఆ పాదయాత్రలోని ముఖ్య ఘట్టాలను, అనుభవాలను దృశ్య రూపంలో మరియు పాదయాత్ర లోని ప్రతి అంశం రోజూ వారీగా రచయిత రాచమల్లు రవిశంకర్ రెడ్డి పొందుపరచటం జరిగింది. ఇది రాష్ట్ర రాజకీయ చరిత్రలో ఒక మైలురాయిగా నిలుస్తోంది. ఎంతో విలువైన సమయాన్ని వెచ్చించి, జగనన్న పాదయాత్రకు అమూల్యమైన పుస్తక రూపం ఇచ్చిన రాచమల్లు రవిశంకర్ రెడ్డి ని కడప ఎంపీ వై.యస్.అవినాష్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# తిరుమల లడ్డూలో జంతుకొవ్వు అవాస్తవం

భక్తుల మనోభావాలతో కూటమి నేతల చెలగాటం
పాలనలో పూర్తిగా విఫలమైన కూటమి ప్రభుత్వం
డైవర్షన్ కోసం దేవుడిని రాజకీయాల్లోకి లాగారు
అలా ప్రజల దృష్టి మళ్లించేందుకు చంద్రబాబు యత్నం
టీడీపీ కూటమి ప్రభుత్వంలో రాష్ట్రం అప్పుల కుప్ప
20 నెలల్లోనే రూ.3.10 లక్షల కోట్ల అప్పు చేశారు
ఒక్కటైనా సంక్షేమ, అభివృద్ధి పథకం అమలు లేదు
మరి అప్పు మొత్తం ఏమవుతోంది? ఎక్కడికెళ్తోంది?
తాడేపల్లి లోని వైఎస్ఆర్ సిపి కేంద్ర కార్యాలయంలో
జరిగిన మీడియా సమావేశంలో సూటిగా ప్రశ్నించిన
వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్‌రెడ్డి
అభివృద్ధి కంటే పబ్లిసిటీకే చంద్రబాబు ప్రాధాన్యం
టీడీపీ కూటమి ప్రభుత్వంలో అన్ని వ్యవస్థలు నిర్వీర్యం
ఎప్పటికప్పుడు డైవర్షన్ పాలిటిక్స్‌తో కాలం వెళ్లదీత
అదే పనిగా గత జగన్‌గారి ప్రభుత్వంపై నిందల పర్వం
ధ్వజమెత్తిన శ్రీకాంత్‌రెడ్డి



**విజయవాడ జనవరి 29 ప్రజాజ్యోతి :** పాలనలో వైఫల్యాలు బయటపడుతున్న వేళ ప్రజల దృష్టి మళ్లించేందుకే దేవదేవుడిని కూడా చంద్రబాబునాయుడు రాజకీయాల్లోకి లాగారని వైయస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి ఆక్షేపించారు. ఆ దిశలోనే గత వైయస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని నిందిస్తూ, తిరుమల శ్రీవారి ప్రసాదమైన లడ్డూ తయారీలో జంతు కొవ్వు కలిపిన నెయ్యి వాడారని ఆరోపణలు, విష ప్రచారం చేశారని.. కానీ, అదంతా అవాస్తవమని ఇప్పుడు తేలిపోయిందని ఆయన వెల్లడించారు. స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం కూటమి నేతలు భక్తుల మనోభావాలతో చెలగాటం ఆడారని గుర్తు చేశారు. టీడీపీ కూటమి ప్రభుత్వంలో రాష్ట్రం అప్పుల కుప్పగా మారిందని, 20 నెలల్లోనే రూ.3.10 లక్షల కోట్ల అప్పు చేశారని, అయినా ఒక్కటైనా సంక్షేమ, అభివృద్ధి పథకం అమలు లేదని చెప్పారు. మరి తెచ్చిన అప్పంతా ఏమవుతోందని? ఎక్కడికెళ్తోంది? అని నిలదీశారు. అభివృద్ధి కంటే పబ్లిసిటీకే చంద్రబాబు ప్రాధాన్యం ఇస్తారన్న ఆయన, కూటమి ప్రభుత్వంలో అన్ని వ్యవస్థలు నిర్వీర్యం అయ్యాయని, దీంతో ఎప్పటికప్పుడు డైవర్షన్ పాలిటిక్స్‌తో కాలం వెళ్లదీస్తున్నారని, ఆ దిశలోనే అదే పనిగా జగన్‌గారి ప్రభుత్వంపై నిందలు వేస్తున్నారని పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన జి.శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు.ప్రెస్‌మీట్‌లో జి.శ్రీకాంత్‌రెడ్డి ఇంకా ఏమన్నారంటే దేవుడిని రాజకీయాల్లోకి లాగడం అత్యంత దుర్మార్గం: రాజకీయ లబ్ధి కోసం చివరకు దేవదేవుడిని కూడా రాజకీయాల్లోకి లాగడం అత్యంత దుర్మార్గమైన చర్య. ప్రపంచవ్యాప్తంగా కోట్లాది భక్తుల ఆరాధ్య దైవమైన తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామిని రాజకీయాలకు వాడుకోవడం ఎంతవరకు సమంజసం అనే విషయాన్ని రాష్ట్ర ప్రజలు ఆలోచించాలి. తమ పాలన వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు, విజయవాడ వరదల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకు చంద్రబాబునాయుడు తిరుమల లడ్డూలో జంతు కొవ్వు ఉందని అవాస్తవ ఆరోపణలు చేశారు. పవిత్రంగా భావించే లడ్డూకు కల్తీ ముద్ర వేయడం ద్వారా హిందువుల మనోభావాలను తీవ్రంగా దెబ్బ తీశారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు జరిగిన సీబీఐ ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) జరిపిన విచారణలో తిరుమలలో వాడిన నెయ్యిలో జంతువుల కొవ్వు కలవలేదని తేలింది. అదే విషయాన్ని సిట్ తన ఛార్జ్‌షీట్‌లో పొందుపర్చింది.అయినా ఎదురుదాడి. విష ప్రచారం: తిరుమల వాడిన నెయ్యిలో జంతువుల కొవ్వు లేదని స్పష్టంగా తేలినా, టీడీపీ కూటమి నిస్సిగ్గుగా, నిర్లజ్జగా వ్యవహరిస్తోంది. ఎదురుదాడి చేస్తూ, మళ్లీ దుష్ప్రచారం చేస్తోంది. అందుకే పలు చోట్ల ఫ్లెక్సీలు పెడుతోంది. చివరకు సుప్రీంకోర్టు ఆదేశాలను సైతం బేఖాతరు చేస్తూ, ఆ నెయ్యిలో జంతు కొవ్వు లేదని సీబీఐ సిట్ ఛార్జ్‌షీట్‌లో స్పష్టంగా ప్రస్తావించినా, మళ్లీ అదే విషయాన్ని ఆ ఫ్లెక్సీలో రాసి, గత వైయస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని, జగన్‌గారిని నిందిస్తున్నారు. ఇంకా ర్యాలీలు కూడా నిర్వహించమని పిలుపునివ్వడం సిగ్గుచేటు. లేనివి సృష్టించి, మీడియాను నమ్ముకొని దుష్ప్రచారం చేయడం దుర్మార్గం. మీడియా కూడా తన అంతరాత్మను అనుసరించి కనీస బాధ్యతగా వ్యవహరించాలి.పాలనలో దారుణ వైఫల్యం: కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో కూడా వైయస్ఆర్‌సీపీ పాలనలో రూ.2.73 లక్షల కోట్లు డీబీటీ ద్వారా ప్రజలకు వైయస్ జగన్ నేరుగా అందించారు. మొత్తం అప్పులు రూ.3.32 లక్షల కోట్లు మాత్రమే. కానీ కూటమి ప్రభుత్వం కేవలం 18 నెలల్లోనే రూ.3.10 లక్షల కోట్లు అప్పు చేసింది. మరి ఆ డబ్బంతా ఏమవుతోంది? ఎక్కడికెళ్తోంది? ఎందుకంటే రాష్ట్రంలో ఒక్కటంటే ఒక్క సంక్షేమ, అభివృద్ధి పథకం, కార్యక్రమం అమలు కావడం లేదు. వ్యవస్థలన్నీ నిర్వీర్యం అయ్యాయి. గత ప్రభుత్వం పక్కాగా అమలు చేసిన ఆసరా, చేయూత, కాపు నేస్తం, ఈబీసీ నేస్తంతో సహా, ఏ పథకాలు ఇప్పుడు లేవు. డ్వాక్రా సంఘాలను దెబ్బతీశారు. సున్నా వడ్డీ రుణాలు నిలిపేశారు. రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ లేదు. అన్నదాత సుఖీభవను చాలా అరకొరగా అమలు చేశారు. రూ.40 వేలకు బదులు రూ.10 వేలతో సరిపెట్టారు. ఆడబిడ్డ నిధి, నిరుద్యోగ భృతి ఊసే లేదు. చివరకు ఆరోగ్యశ్రీని కూడా నిర్వీర్యం చేసి పేదల ఆరోగ్య హక్కును కాలరాశారని జి.శ్రీకాంత్‌రెడ్డి ఆక్షేపించారు.

## పోలీసుల సంక్షేమమే మా ప్రాధాన్యత: ఏఆర్ సిబ్బందికి ఆరోగ్య పరీక్షల శిబిరం

శాంతిభద్రతల రక్షణలో అలసట వద్దు, ఆరోగ్యంపై నిర్లక్ష్యం వద్దు
జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్



**అన్నమయ్య, జనవరి 29 ప్రజాజ్యోతి :** అన్నమయ్య జిల్లా పోలీస్ యంత్రాంగం సిబ్బంది సంక్షేమం దిశగా మరో ముందడుగు వేసింది. అహోరాత్రులు ప్రజల రక్షణ కోసం, శాంతిభద్రతల పరిరక్షణ కోసం శ్రమిస్తున్న పోలీసుల ఆరోగ్యంపై జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ ప్రత్యేక శ్రద్ధ వహించారు. ఎస్పీ గారి ఆదేశాల మేరకు, ఏఆర్ మొబిలైజేషన్ సందర్భంగా ఈరోజు రాయచోటి ఏరియా ఆసుపత్రిలో ఏఆర్ పోలీసులకు సమగ్ర ఆరోగ్య పరీక్షల శిబిరాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు సిబ్బందికి భరోసానిస్తూ కీలక సూచనలు చేశారు. “పోలీసు వృత్తి ఎంతో ఒత్తిడితో కూడుకున్నది. నిరంతరం ప్రజల మధ్య ఉంటూ విధి నిర్వహణలో నిమగ్నమయ్యే సిబ్బందికి శారీరక దృఢత్వం చాలా ముఖ్యం. ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా మెడికల్ చెకప్ చేయించుకోవాలి. మీ ఆరోగ్యం బాగున్నప్పుడే మీరు మీ కుటుంబానికి, సమాజానికి మెరుగైన సేవలు అందించగలరు. చిన్నపాటి అనారోగ్య సమస్యలను ప్రారంభంలోనే గుర్తిస్తేనే పెను ముప్పుల నుండి తప్పించుకోవచ్చు” అని ఎస్పీ గారు పిలుపునిచ్చారు.ఈ వైద్య శిబిరాన్ని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ డి. లక్ష్మీప్రసాద్ గారితో కలిసి ఏఆర్ డీఎస్పీ శ్రీ డి. ఏడుకొండల రెడ్డి గారు దగ్గరుండి పర్యవేక్షించారు. ఎస్పీ గారి సంకల్పం మేరకు ప్రతి పోలీస్ అధికారి ‘హెల్త్ ప్రొఫైల్’ను ట్రాక్ చేస్తున్నామని, విధి నిర్వహణలో అలసత్వానికి తావులేకుండా సిబ్బందిని మానసికంగా, శారీరకముగా సిద్ధం చేస్తున్నామని డీఎస్పీ గారు తెలిపారు.ఈ శిబిరంలో నిపుణులైన వైద్యులు పోలీసులకు, ఎక్స్-రే, ఈసీజీ, రక్త మరియు మూత్ర పరీక్షలు, సాధారణ ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. పరీక్షలు పూర్తయిన తర్వాత ప్రతి సిబ్బందికి వారి ఆరోగ్య స్థితిగతులపై పూర్తి స్థాయి నివేదికను అందజేసి, తగిన జాగ్రత్తలు సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీ రామరాజు, రిజర్వ్ ఇన్స్పెక్టర్ వి.జె. రామకృష్ణ, ఆర్ఎస్ఐ జి.రవి, వైద్య సిబ్బంది మరియు రాయచోటి హెడ్ క్వార్టర్స్‌కు చెందిన ఏఆర్ పోలీస్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బాలుగారిపల్లిలో సీతారాముల కళ్యాణోత్సవం వైభవం

రోడ్డు సమస్యపై హామీ - అధికారులకు ఆదేశాలు
గ్రామ ప్రజల ఆహ్వానంతో ప్రథమ వార్షికోత్సవంలో-పుత్తా



**జనవరి 29 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** వల్లూరు మండల పరిధిలోని బాలుగారిపల్లి గ్రామంలో రాముల వారి గుడి ప్రథమ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని సీతారాములవారి కళ్యాణోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహిఒచారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజల ఆహ్వానం మేరకు రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా బాలుగారి పల్లిలో పర్యటించిన పుత్తా నరసింహారెడ్డికి గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారు. గురువారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముందుగా ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న పుత్తా నరసింహారెడ్డి. రాముల వారి మహత్యాన్ని, సీతారాములవారి ఆదర్శాలను పూజారులు వివరించారు. ఈ సందర్భంగా పుత్తా నరసింహారెడ్డి మాట్లాడుతూ రాముల వారి ఆశీస్సులతో గ్రామం సుభిక్షంగా, ఐక్యతతో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. దేవాలయాలు గ్రామ సంస్కృతికి, సంప్రదాయాలకు కేంద్రబిందువులని పేర్కొంటూ, ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు యువతకు మంచి మార్గదర్శకంగా నిలుస్తాయని తెలిపారు.ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం గ్రామ ప్రజలు పుత్తా నరసింహారెడ్డి వద్దకు వచ్చి తమ గ్రామ సమస్యలను వివరించారు. ఈ కార్యక్రమంలో వల్లూరి ఎస్ఐ శివ నాగిరెడ్డి, మండల టిడిపి అధ్యక్షుడు సొసైటీ చైర్మన్ లేబాగా నాగేశ్వరరెడ్డి, గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## రఘువీరారెడ్డి పాదయాత్రకు మాజీ ఎంపి రంగయ్య సంఘీభావం.

నాలుగు సార్లు ఎమ్మెల్యే,మచ్చ లేని చరిత్ర ఘనత.
వారసురాలి కోసం వ్యూహాత్మక అడుగులు.







**కళ్యాణదుర్గం : జనవరి 29,(ప్రజా జ్యోతి),డివిజన్ ఇంఛార్జి శివశంకర్.:** నేడు రాజకీయాల్లో నిలకడ నిరాడంబరతకు మారుపేరుగా నిలిచిన ఏపీపీసీసీ మాజీ అధ్యక్షులు ఎన్.రఘు వీరా రెడ్డి మళ్లీ జనంలోకి వస్తున్నారు.కొంతకాలంగా ప్రత్యక్ష రాజకీయాలకు దూరంగా ఉంటూ,తన స్వగ్రామమైన నీలకంఠాపురం గ్రామంలో అద్భుతమైన ఆలయ నిర్మాణాన్ని చేపట్టి టెంపుల్ మ్యాన్ గా పేదల ఆరోగ్య విషయంలో ఆసుపత్రి నిర్మాణంతో,పేదల మనిషిగా పేరు తెచ్చుకున్న,ఆయన ఇప్పుడు గాంధీ సందేశ యాత్రతో నేడు రాజకీయాల్లోకి రీయంట్రీ ఇస్తున్నారు.ఈ యాత్ర వెనుక ఒక ఆసక్తికరమైన నేపథ్యం ఉన్నది.ఇటీవల రఘువీరా రెడ్డి తన కుటుంబ సభ్యులతో కలిసి శ్రీలంక వెళ్లారు.అక్కడ ట్రింకోమలి వంటి ప్రాంతంలో పర్యటిస్తున్నప్పుడు,జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహాలను పూజిస్తుండడం అక్కడి స్థానికులు గాంధీ గారి గురించి గొప్పగా మాట్లాడుకోవడం ఆయన గమనించారు.సరిగ్గా అదే సమయంలో భారతదేశంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నుంచి గాంధీ గారి పేరును తొలగించడం జరుగుతుందన్న వార్తను ఆయనను తీవ్రంగా కలవరపరిచింది.ప్రపంచవ్యాప్తంగా గాంధీ గారిని ఆరాధిస్తుంటే సొంత దేశంలోనే,ఆయన పేరు లేకుండా అవమానిస్తారా..?అనే ఆవేదనతోనే ఈ పాదయాత్రకు శ్రీకారం చుట్టారని తెలియజేశారు.జనవరి 28 నుంచి 30 వరకు మూడు రోజులపాటు నీలకంఠాపురం నుంచి హిందూపురం వరకు సాగే యాత్రలో అనేక విశేషాలు ఉన్నాయి.1930దండి యాత్ర స్ఫూర్తితో సరిగ్గా 78 మంది అనుచరులతో,ఏ రాజకీయ పార్టీ జెండా లేకుండా,కేవలం జాతీయ జెండాతోనే పాదయాత్ర సాగుతుంది.ఈ సందేశ యాత్రకు,కళ్యాణదుర్గం అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్త,మాజీ పార్లమెంట్ సభ్యులు,డాక్టర్ తలారి రంగయ్య గారు,ముఖ్య అతిథులుగా విచ్చేసి,నీలకంఠాపురం నుండి హిందూపురం వరకు చేపట్టిన “ మహాత్మా గాంధీ సందేశ యాత్ర “కు అనంతపురం మాజీ ఎంపీ,కళ్యాణదుర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలారి రంగయ్య సంఘీభావం తెలిపారు.కళ్యాణదుర్గం నుంచి భారీ కాన్వాయ్‌తో పార్టీ ముఖ్య నాయకులు,కార్యకర్తలతో కలిసి బయలుదేరిన తలారి రంగయ్య.అగ్రంపల్లి వద్ద పాదయాత్రలో ఉన్న రఘువీరా రెడ్డిని కలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయనకు శ్రీశైలం భ్రమరాంబ మల్లికార్జున స్వామి తీర్థ ప్రసాదాలను అందజేసి,శాలువాతో సత్కరించారు.గాంధేయ మార్గంలో సాగుతున్న ఈ యాత్ర నిర్విఘ్నంగా సాగాలని, ప్రజల్లో శాంతి సందేశాన్ని నింపాలని ఆయన ఆకాంక్షించారు.రఘువీరా రెడ్డి గారి,పాదయాత్రలో అడుగులో అడుగు వేస్తూ,గాంధీ గారి సందేశాలను,మరొక్కసారి ప్రజలకు తెలియజేస్తూ,ముందుకు సాగారు.ఈ కార్యక్రమంలో,కుందుర్పి మండలానికి సంబంధించిన, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కూడా,సందేశ యాత్రలో భాగస్వామ్యులై, రఘువీరా రెడ్డి గారి అడుగులు అడుగులేస్తూ,ప్రభుత్వాలు చేస్తున్న,నీచమైన విష సంస్కృతికి ముగింపు పలకాలని తెలియజేస్తూ, యాత్రను కొనసాగించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు, దొడగట్ట నారాయణ,రాయదుర్గం చామలూరు రాజగోపాల్, ఎనుముల దొడ్డి సర్పంచ్ విజయ్ కుమార్, కుందీర్పి మండల కన్వీనర్ హనుమంత రాయుడు,మాజీ సింగల్ విండో అధ్యక్షుడు, ఎ.ఆర్.వన్నూరు రెడ్డి,మాజీ వాల్మీకి స్టేట్ డైరెక్టర్,కే.పాలాక్షి, మండల కన్వీనర్,కే. హనుమంతరాయుడు,ఉపాధ్యక్షులు,మఠం,భీమప్ప,సర్పంచులు గంగాధర,మాజీ సర్పంచ్ తెనగాళ్లు లింగప్ప,ఎస్సీ సెల్,తాలూకా అధ్యక్షులు,తిప్పేస్వామి,జిల్లా ఐటీ వింగ్ కార్యదర్శి,నిజవల్లి బాబు,శెట్టూరు మండల కన్వీనర్,ఎమ్మెస్ హనుమంతరాయుడు,కళ్యాణదుర్గం పట్టణ యూత్ వింగ్ అధ్యక్షులు,దొడగట్ట మురళి,శెట్టూరు మండలం,దొడ్ల తిప్పేస్వామి,ఎనుముల దొడ్డి నాగరాజు,అప్పచ్చిపాళ్యం రఘు,తదితరులు పాల్గొన్నారు.

## రాళ్లపల్లి గ్రామంలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

**మడకశిర, (ప్రజా జ్యోతి) జనవరి 29: మడకశిర ఇంచార్జ్:** గుడిబండ మండలంలో రాళ్లపల్లి గ్రామ పంచాయతీ లో ఎస్సీ కాలనీలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించింది. గ్రామ సర్పంచ్ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో కొత్త మోటార్లు ఏర్పాటు చేసి సకాలంలో నీటి సరఫరా అందేలా చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ లక్ష్మీనారాయణ విలేకరులతో మాట్లాడుతూ “గ్రామ ప్రజల సమస్యలు పరిష్కరించడం మా బాధ్యత. ఎస్సీ కాలనీలో తాగునీటి ఇబ్బందులు తొలగించేందుకు కొత్త మోటార్లు ఏర్పాటు చేశాం. ఇకపై నీటి సరఫరా అంతరాయం లేకుండా నిరంతరంగా కొనసాగుతుంది. అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజల సహకారం అత్యవసరం” అని తెలిపారు.గ్రామస్థులు ఈ చర్యను స్వాగతిస్తూ, సర్పంచ్ ముందడుగు వల్ల తాగునీటి సమస్య తొలగిందని సంతోషం వ్యక్తం చేశారు.

## పశు ఆరోగ్య శిబిరంలో రైతులకు విస్తృత సేవలు



**బాపట్ల జనవరి 29 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి):** బాపట్ల జిల్లా పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 19వ తేదీ నుంచి 31వ తేదీ వరకు నిర్వహిస్తున్న పశు ఆరోగ్య శిబిరాల కార్యక్రమంలో భాగంగా గురువారం తూర్పు పిన్నిబోయినవారిపాలెం గ్రామంలో పశు ఆరోగ్య శిబిరం నిర్వహించారు.ఈ శిబిరంలో గ్రామానికి చెందిన రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ పశువులకు వైద్య సేవలు పొందారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డా.బి.వేణుగోపాల్, బాపట్ల ఏడీ ఏవిహెచ్ డా.వి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా డా.శ్రీనివాసరావు మాట్లాడుతూ పశుసంవర్ధక శాఖ ద్వారా అమలవుతున్న పశుకిసాన్ క్రెడిట్ కార్డు, పశు భీమా పథకం, లింగ నిర్ధారణ వీర్యం ద్వారా ఆడ దూడల జననంపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. డా.వేణుగోపాల్ మాట్లాడుతూ ఉచిత నట్టల నివారణ కార్యక్రమం ప్రాధాన్యతను వివరించారు. పశుగ్రాసాల పెంపకం వల్ల పశువుల ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు రైతుల ఆదాయం కూడా పెరుగుతుందని తెలిపారు. పశు భీమా పథకం రైతులకు ఎంతో భద్రతనిచ్చే పథకమని పేర్కొన్నారు.ఈ శిబిరంలో మొత్తం 120కు పైగా గేదెలు, దూడలకు నట్టల నివారణ చికిత్సలు అందించగా, 35కిపైగా పశువులకు పునరుత్పత్తి సంబంధిత పరీక్షలు నిర్వహించారు. అదేవిధంగా 15కిపైగా గర్భ నిర్ధారణ పరీక్షలు చేపట్టారు. అనంతరం అవగాహన పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ గ్రామ ఉపాధ్యక్షులు ఎం.రమేష్, మాజీ సర్పంచ్ జి.వెంకట నారాయణ, జమ్ములపాలెం పశు వైద్యాధికారి డా.సాహిత్య, జేవీవో కె.కుమారి (కెబిపాలెం), ఎల్.ఎ చి.బెనర్జీ, ఏహెచ్ఏలు సంధ్యారాణి, కృష్ణకాంత్, గోపాల మిత్ర ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## నిజాన్ని నిర్భయంగా చాటండి.. వ్యవస్థను పారదర్శకంగా మార్చండి

- ఆర్టీఐ అధ్యక్షులు దుర్గారావు

ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభం.. సమాజ చైతన్యానికి నిలువుటద్దం పత్రికారంగం.”
మా లక్ష్యం పారదర్శకమైన పాలన ...మీ ఆయుధం అక్షరాయుధం.
కలం పట్టి నిజాన్ని కాపాడే ప్రతి పాత్రికేయుడు సమాజానికి దిక్సూచి మీ స్వేచ్ఛ - మన దేశ సౌభాగ్యం.



**జనవరి..29 (ప్రజాజ్యోతి/ జీలుగుమిల్లి):** వైఎస్సార్సీపీ జీలుగుమిల్లి మండల ఆర్టీఐ అధ్యక్షులు దుర్గారావు గుమ్మల్ల గారు జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా జాతీయ పత్రికా దినోత్సవ శుభాకాంక్షలు. ”ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభం.. సమాజ చైతన్యానికి నిలువుటద్దం పత్రికారంగం.?జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా నిరంతరం ప్రజల పక్షాన నిలుస్తూ, నిజాలను నిర్భయంగా చాటిచెప్పే పాత్రికేయ మిత్రులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు.”సమాజంలోని అట్టడుగు వర్గాల గొంతుకను వినిపిస్తూ, పారదర్శకమైన సమాజాన్ని నిర్మించడంలో పాత్రికేయుల కృషి అనన్య సామాన్యం.?సమాచార హక్కు ( ఆర్టీఐ) మరియు పత్రికా స్వేచ్ఛ రెండూ పారదర్శక పాలనకు రెండు కళ్ల వంటివని, విలేకరులు తమ వృత్తి ధర్మాన్ని పాటిస్తూ సమాజ హితం కోసం పాటుపడాలని ఆకాంక్షిస్తున్నాను.

## వైభవంగా లంకా దహనం..





**హోళగుంద,జనవరి 29,ప్రజా జ్యోతి న్యూస్:-** మండల కేంద్రంలోని వెలిసిన శ్రీ సిద్దేశ్వర స్వామి రథోత్సవ ఉత్సవాలలో భాగంగా గురువారం నిర్వహిం చిన లంకా దహన కార్యక్రమం కన్నుల పండుగగా సాగింది.శ్రీ సిద్దేశ్వర రథోత్సవ ఉత్సవాలలో భాగంగా గురువారం రాత్రి ఆలయ ఆవరణ నందు సిద్దేశ్వర ఏర్పాటు చేసిన లంకాదహన కార్యక్రమంలో భాగంగా రకరకాల,రంగురంగుల బాణాసంచా కాలుస్తుండడంతో భక్తులకు ఎంతో కనువిందు చేశాయి .ముఖ్యంగా పాము ఆకారంలో చేసిన ప్రత్యేక బాణాసంచా ప్రజలను విశిష్టంగా ఆకట్టుకుంది.లంకాదహన కార్యక్రమాన్ని తిలకించడానికి ఆంధ్ర,కర్ణాటక రాష్ట్ర భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ దిలీప్ కుమార్, సిబ్బంది గట్టి బందోబస్తు నిర్వహించారు.భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# తిరుపతి లడ్డులో కల్తీ జరిగిందని టిడిపి విష ప్రచారం

వైకాపా ఎమ్మెల్సీ పొన్నపురెడ్డి రామసుబ్బారెడ్డి



**జమ్మలమడుగు టౌన్ ( వీసీ పుల్లయ్య ప్రజా జ్యోతి న్యూస్):** భక్తుల మనోభావాలను దెబ్బతీసిన సరే రాజకీయంగా లబ్ధి పొందాలని దుర్మార్గమైన ఆలోచనతో కూటమి ప్రభుత్వం ఆలోచించిందని ఎమ్మెల్సీ రామ సుబ్బారెడ్డి మండిపడ్డారు. జమ్మలమడుగు వైసిపి కార్యాలయంలో గురువారం నాడు ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అసమర్థత పాలన చేస్తూ దాన్ని కప్పిపుచ్చుకోవడానికి జగన్మోహన్ రెడ్డి పై లేనిపోని నిందలు వేయిస్తున్నారని చెప్పుకొచ్చారు. తిరుపతి లడ్డులో జంతువుల కొవ్వు కలిసిందని టిడిపి ఓవరాక్షన్ చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే రైల్వే కోడూరు ఎమ్మెల్యే ఆరవ శ్రీధర్ ఒక మహిళను వేధిస్తే డిప్యూటీ సీఎం స్పందించడం లేదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి స్టేట్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ పొన్నపురెడ్డి గిరిధర్ రెడ్డి, మోహన్ రెడ్డి వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

# సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో నిత్య నారాయణులకు దుస్తుల పంపిణీ





**పొందూరు ,ప్రజాజ్యోతి న్యూస్:**పొందూరు మండల కేంద్రంలో అగ్రహారం వీధిలో వెలసియున్న శ్రీ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో నిత్యనారా యణలకు గురువారం నాడు బట్టలు పంపిణీ కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పోలిశెట్టి అప్పలరాజు జ్ఞాపకార్థం తన భార్య గంగారత్నం , కుమారులు పి.వి ప్రసాద్ దంపతులు ,పి కిషోర్ దంపతులు ,కుమార్తె కోరుకొండ జయలక్ష్మి సౌజ న్యంతో నిత్య నారాయణులకు 45 మందికి చీరలు , పంచెలు ,తువ్వాలు ,నూతన వస్త్రాలను సేవాదళ్ సభ్యులు ద్వారా పంపిణీ చేశారు. వీరితో పాటు గుంటుకు సత్యారావు కుటుంబ సభ్యులు 108 మంది పేదవారికి సేవా దళ్ సభ్యులు ద్వారా నూతన వస్త్రాలు అందజేశారు.

# కార్యకర్తల కోసం రాత్రి పగలు కష్టపడేవాడు మా ఎమ్మెల్యే

– తెదేపా అధ్యక్షులు బోరెడ్డి వెంకట రమణా రెడ్డి



**మైదుకూరు/దువ్వూరు, జనవరి 29 ( ప్రజా జ్యోతి )** టీడీపీ నాయకులకు విలువ ఇవ్వలేదు యాదవులను పెట్టుకొని రాజకీయం చేస్తున్నారని బుధవారం మీడియా సమావేశంలో చెప్పిన మాజీ ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘు రామి రెడ్డి వ్యాఖ్యలపై దువ్వూరు తెదేపా అధ్యక్షులు బోరెడ్డి వెంకట రమణారెడ్డి మండిపడ్డారు.మైదుకూరు తెదేపా పార్టీ కార్యాలయం లో దువ్వూరు మండల టిడిపి అధ్యక్షుడు బొరెడ్డి వెంకట రమణారెడ్డి గురువారం మీడియా సమావేశంలో మాట్లాడుతు మాకు విలువ ఇవ్వకుంటే మేమే మా నాయకునికి చెప్పుకుంటా మీకేంటి బాధ,మాకు విలువ ఇవ్వడం లేదని ఎవరైనా మీకు చెప్పారా.దేవాలయాలకు చందాలు ఇవ్వడం లేదని అన్నారు.. మీరు ఎంత ఇచ్చారో మా నాయకుడు ఎంత ఇచ్చారు అన్నది లిస్టు రాద్దామా.పేద పిల్లలు ప్రతిభ చూపిస్తే కూడా వారికి సహాయం చేయడానికి మా నాయకుడు ఎప్పుడు ముందుంటాడు..మా నాయకుడు వీకెండ్ అయిన మంత్ ఎండ్ అయినా కార్యకర్తల కోసం రాత్రి పగలు కష్టపడేవాడు,మా ఎమ్మెల్యే కమీషన్లు తీసుకుంటాడు అంటే ప్రజలు నవ్వుతారు.మండలంలో ఏజెంట్లను పెట్టుకొని తీసుకుంటాడు అన్నది మీరు మాట్లాడటం సమంజసం కాదు. అభివృద్ధి గురించి మాట్లాడండి మేము కూడా ఆహ్వానిస్తామని అన్నారు.

# రూరల్ సీఐ.నీలకంఠేశ్వర్ సేవలు అభినందనీయం.

పోలీస్ శాఖ విధి నిర్వహణలో అత్యధిక అవార్డులు.

రికార్డు స్థాయిలో 12వ సారి ఉత్తమ సేవా అవార్డు.

ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్ చేతుల మీదుగా రూరల్ సీఐ నీలకంఠేశ్వర్ కు ఘన సత్కారం.



**కళ్యాణదుర్గం : జనవరి 29,(ప్రజా జ్యోతి),డివిజన్ ఇంఛార్జి శివశంకర్. :** నేడు కళ్యాణదుర్గం పట్టణ పోలీస్ వ్యవస్థలో అంకితభావంతో పనిచేస్తూ,శాంతిభద్రతల పరిరక్షణలో తనదైన ముద్ర వేసుకున్న కళ్యాణదుర్గం రూరల్ సీఐ నీలకంఠేశ్వర్ గారు మరో అరుదైన మైలురాయిని చేరుకున్నారు. గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా పోలీస్ శాఖలో ఆయన అందించిన అత్యుత్తమ సేవలను గుర్తిస్తూ,గౌరవ జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎస్పీ గారి చేతుల మీదుగా ఆయన 12వ సారి ఉత్తమ ఉద్యోగ సేవా అవార్డును అందుకున్నారు .ఇందులో భాగంగా ఇన్ఫినిటీ ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్ మరియు సభ్యుల ఆధ్వర్యంలో మరోసారి సన్మానం ?వరుసగా అవార్డులు సాధిస్తూ పోలీస్ శాఖకు గర్వకారణంగా నిలుస్తున్న సీఐ నీలకంఠేశ్వర్ గారిని ఇన్ఫినిటీ ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్ మరియు సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా గురువారం సర్కిల్ కార్యాలయంలో ఆయనకు శాలువా కప్పి,జ్ఞాపికను అందజేసి తమ అభినందనలు తెలియజేశారు.విధి నిర్వహణే కర్తవ్యంగా సీఐ నీలకంఠశ్వర్ సేవలు అభినదనీయమని ట్రస్ట్ సభ్యులు కొనియాడారు.?ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్ మరియు సభ్యులు మాట్లాడుతూ,ఒకే అధికారి 12 సార్లు ఉత్తమ సేవా అవార్డులు అందుకోవడం ఆయన నిబద్ధతకు నిదర్శనమని కొనియాడారు.నీలకంఠేశ్వర్ విధి నిర్వహణలో కఠినంగా ఉంటూనే,సామాన్య ప్రజలకు అందుబాటులో ఉంటూ పోలీస్ శాఖలో ప్రజలకు సేవలందించడంపై హర్షం వ్యక్తం చేసి సీఐ గారికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఇన్ఫినిటీ ఛారిటబుల్ ట్రస్ట్ సభ్యులు మరియు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

# మున్సిపల్ చైర్ పర్సన్ టి.గౌతమి సోమశేఖర్ ఆధ్వర్యంలో డ్రైనేజీ పనులకు భూమి పూజ కార్యక్రమం.

ఎమ్మెల్యే అమిలినేని సహకారంతో 15వ వార్డులో అభివృద్ధి పనుల జోరు.

ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ ఎమ్మెల్యే సహకారంతో ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడమే లక్ష్యం.

15వ వార్డును ఆదర్శంగా తీర్చిదిద్దుతా...మున్సిపల్ చైర్ పర్సన్ తలారి గౌతమి సోముశేఖర్.



**కళ్యాణదుర్గం : జనవరి 29,(ప్రజా జ్యోతి),డివిజన్ ఇంఛార్జి శివశంకర్.:** కళ్యాణదుర్గంలో నన్ను గెలిపించిన 15వ వార్డు ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా,వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శంగా తీర్చిదిద్దుతానని మున్సిపల్ ఛైర్ పర్సన్ తలారి గౌతమి సోముశేఖర్ స్పష్టం చేశారు.అయితే గురువారం రోజున 15వ వార్డు పరిధిలో నూతనంగా చేపట్టనున్న డ్రైనేజీ నిర్మాణ పనులకు ఆమె భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు.ముఖ్యంగా నన్ను నమ్మి గెలిపించిన ప్రజల రుణం తీర్చుకుంటానంటూ ?ఈ సందర్భంగా ఛైర్ పర్సన్ మాట్లాడుతూ,ఎన్నికల సమయంలో వార్డు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడమే తన ప్రథమ కర్తవ్యమని పేర్కొన్నారు.వార్డులో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేస్తున్నామని,డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచడం ద్వారా పారిశుధ్య సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.తనపై నమ్మకంతో గెలిపించిన ప్రజల రుణం అభివృద్ధి పనుల ద్వారా తీర్చుకుంటానని ఆమె భావోద్వేగంతో పలికారు.ఈ క్రమంలో ముఖ్య అతిథులగా ఈ సమక్షంలో భూమి పూజలో పాల్గొన్న వారు? రాష్ట్ర వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ వై.పి.రమేష్,జిల్లా పార్లమెంట్ కార్యదర్శి కొలిమి షామీర్ గారు మాట్లాడుతూ,శాసన సభ్యులు అమిలినేని సురేంద్ర బాబువారి సహకారంతో మున్సిపల్ ఛైర్ పర్సన్ తలారి గౌతమి సోముశేఖర్ ఆధ్వర్యంలో పట్టణం వేగంగా అభివృద్ధి చెందుతోందని కొనియాడారు.స్థానిక ప్రజలుఈ సందర్భంగా వార్డు ప్రజలు డ్రైనేజీ పనులను ప్రారంభించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఛైర్ పర్సన్ గౌతమి సోముశేఖర్ గారికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వంశీకృష్ణ గారు,?వార్డు ప్రముఖులు మరియు నాయకులుసచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాలు ను తగ్గించడంలో యువత పాత్ర ఎంతో కీలకం

రూరల్ సిఐ ప్రవీణ్ కుమార్

ఎస్ కె పి డిగ్రీ కళాశాలలో రోడ్డు భద్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించిన రూరల్ పోలీసులు




**గుంతకల్లు జనవరి 29 (ప్రజా జ్యోతి):** ప్రయాణాలసమయం లో రోడ్డు భద్రతపై వాహనదారులు, ప్రజలు, విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని, రోడ్డు ప్రమాదాలును తగ్గించ డంలో యువత పాత్ర ఎంతో కీలకమని గుంతకల్లు రూరల్ సిఐ ప్రవీణ్ కుమార్, రూరల్ ఎస్సై బాలముని పేర్కొన్నారు. అనంతపురం జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా చేపట్టిన రోడ్డు భద్రత మిషన్ కార్యక్రమంలో భాగంగా గురు వారం గుంతకల్లు రూరల్ సిఐ ప్రవీణ్ కుమార్, ఎస్సై బాలముని స్థానిక శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి (ఎస్ కే పి) ప్రభుత్వ డిగ్రీ (ఏ) కళాశాలలో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ద్విచక్ర వాహనాలలో ప్రయాణించేట ప్పుడు హెల్మెట్ లేకుండా ప్రయాణించడం, ఫోర్ వీలర్ వాహనాలలో ప్రయాణించేట ప్పుడు సీటు బెల్ట్ ఉపయో గించకుండా డ్రైవింగ్ చేయ డం, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపటం, మద్యం సేవించి వాహనాలు నడపటం, మొబైల్ ఫోన్ వినియోగిస్తూ డ్రైవింగ్ చేయడం వంటి చర్యలు ప్రమాదాలకు దారి తీస్తాయని, ఈ విషయాలు విద్యార్థులు తమ తల్లిదండ్రు లతోపాటు, ప్రజలకు కూడా అర్థమయ్యేలా చెప్పాలని సూచించారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్రమాదాలను తగ్గించడంలో యువత పాత్ర ఎంతో కీలకమని తెలిపారు. అనంతరం విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని ట్రాఫిక్ నియమాలను పాటించి రోడ్డు భద్రతను ప్రోత్సహిస్తామని ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమం లో ఇన్స్పెక్టర్ (విధులు నిర్వహణ) డా. కె. గోపీనాథ్ వర్మతో పాటు కళాశాల అధ్యాపకులు డా. ఆర్. నాగరాజు, డా. పి. బాలకృష్ణ, డా. రామచంద్ర ప్రసాద్ మరియు శ్రీ నారాయణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# గంజాయి మహమ్మారి నుంచి భావి భారత పౌరులను కాపాడుకుందాం

## గుంతకల్లు యుటిఎఫ్

**గుంతకల్లు జనవరి 29 (ప్రజా జ్యోతి):** గంజాయ్ మహమ్మారి మరియు మత్తుపదార్థాలకు విద్యార్థులు,యువత బానిస లు కాకుండా యువతకు, విద్యార్థులకు,వారి తల్లిదండ్రు లకు, అవగాహన కల్పించే విధంగా గుంతకల్లు యుటిఎఫ్ అర్బన్/ రూరల్ శాఖల ఆధ్వర్యంలో స్థానిక గుంతకల్లు డిఎస్పి కార్యాలయంలో గురువారం నాడు వన్ టౌన్ సిఐ బి.మనోహర్ మరియు మండల విద్యాశాఖ అధికారు లు ఎంఈఓ 1 మస్తాన్ రావు, ఎంఈఓ.2 సుబ్బరాయుడు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవిబాబు, రవికుమార్, శంకరయ్య మరియు పోలీస్ ఉద్యోగులు యుటిఎఫ్ కార్యకర్తలు నాయకులు చేతుల మీదుగా గంజాయి కరపత్రాలను విడుదల చేశారు.ఈ సందర్భంగా సిఐ బి.మనోహర్ మాట్లాడుతూ యుటిఎఫ్ సంఘం ఒక మంచి సామాజిక బాధ్యతతో గంజాయి మత్తు పదార్థాల నుండి విద్యార్థు లను,యువతను, కాపాడుకుం దాం అనే మంచి సామాజిక అవగాహన కార్యక్రమం చేప ట్టడం అభినందనీయం, విద్యార్థులు గంజాయికి అల వాటు పడితే వారి జీవితం నాశనం అవుతుందని, విద్యా ర్థులు కొన్ని సమస్యల్ని, ఒత్తిడిని జయించకపోవడం, ఆన్లైన్ గేమ్స్, సోషల్ మీడియా వ్యసనాల ప్రభావం వల్ల కొంద రు విద్యార్థులు గంజాయికి మత్తు పదార్థాలు అలవాటు పడుతున్నారని దీనివల్ల విద్యార్థులు,యువత అనా రోగ్యానికి గురై వారి జీవితాన్ని నాశనం చేసుకుంటారని విద్యా ర్థులు యువత చెడు మార్గాల వైపు మలుపుతున్నారని యువత మేల్కొని వాటి నుంచి దూరం కావాలని యువత వీటినీ మానుకోవాల న్నారు. గంజాయి మత్తు పదా ర్థాలు అమ్ముతున్న వారి సమా చారం మా పోలీస్ వారికి అందిస్తే వారి పేరు గోప్యంగా ఉంచి గంజాయి అమ్ముతున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వారి ఈ సందర్భంగా గంజాయి అమ్మేవారికి హెచ్చరించడం జరిగింది.ఉపాధ్యాయులు తల్లిదండ్రులు యువత సమాజ శ్రేయోభిలాషిగా గంజాయి మత్తు పదార్థాలు అమ్మేవారిని గుర్తించి పోలీసు లకు సమాచారం ఇవ్వాలని వారి సందర్భంగా ప్రజల్ని కోరారు. మండల విద్యాశాఖ అధికారులు ఎం.మస్తాన్



రావు, సుబ్బరాయుడు మా ట్లాడుతూ యుటిఎఫ్ సంఘం విద్యారంగాన్ని విద్యార్థుల్ని పరిం క్షించుకోవా లని ఒక సామాజిక సంకల్పం తో ఒక సామాజిక బాధ్యతతో చేపట్టిన ఈ కార్యక్రమం విద్యార్థుకు, తల్లిదండ్రులు ఒక మంచి అవగాహన కల్పిస్తుం దని, తల్లిదండ్రులు ఉపాధ్యా యులు పాఠశాలలో పిల్లల అలవాట్ల పట్ల, వారి ప్రవర్తన పట్ల జాగ్రత్త వహించాలని, చెడు మార్గంలో వెళ్లే విద్యా ర్థులకు కౌన్సిలింగ్ కల్పించి సన్మార్గంలో నడిపించే ఒక బాధ్యతను ఉపాధ్యాయులు పిల్లల తల్లిదండ్రులు బాధ్యత వహించాలని వారి సందర్భంగా పేర్కొన్నారు. అనంతరం గుంతకల్లు యుట ీఎఫ్ జిల్లా కోశాధికారి, రాఘవేంద్ర,జిల్లా కార్యదర్శి రామాం జనేయులు, మాట్లాడుతూ యుటిఎఫ్ చేపట్టిన గంజాయి మత్తు పదార్థాల నుంచి విద్యార్థుల్ని కాపాడుకుందాం అనే ఈ కరపత్రాల కార్యక్రమం మండ లంలో పోలీస్ వారి సహాయ సహకారాలతో పాఠశాలల్లో విద్యార్థులకు, తల్లిదండ్రులకు, అవగాహన కార్యక్రమం చేపడ తామని అందుకు పోలీసు అధికారుల సహాయ సహకారా లతో యూటీఎఫ్ సంఘం మండలంలోని పాఠశాలలో అవగాహన కార్యక్రమాలు చేపడతామని ఖచ్చితంగా గంజాయి మహమ్మారి నుంచి విద్యార్థులను కాపాడుకునే ఒక సామాజిక బాధ్యత యూటీఎఫ్ సంఘం తీసుకుం టుందని వారి ఈ సందర్భంగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ మండల అర్బన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎల్లన్న, రమేష్ ,రూరల్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గిరిబాబు రామాంజనేయులు జిల్లా కౌన్సిలర్స్ రవి ప్రసాద్, శంకర్ నాయక్, కోశాధికారులు, పెన్నయ్య, చంద్రశేఖర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవికుమార్,రవిబాబు, పట్టణ గౌరవాధ్యక్షులు శంకరయ్య, మహిళా విభాగ కన్వీనర్ కల్పన,మరియు లావణ్య, విశాలాక్షి, లీలావతి, నారాయణమ్మ ,జయదుర్గ భాగ్యవతి, మల్లీశ్వరి, నాయకులు సుధాకర్, రఫీ , సిద్దయ్య పైడపు నాయుడు తమ్మారెడ్డి వెంకటేశులు రామ్మోహన్ రాజు చంద్ర రావు చరణ్ చిరంజీవి మోహన్ రాజు మురళీకృష్ణ కృపామయుడు మొదలైన వారు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో రౌడీషీటర్లకు కౌన్సిలింగ్

**- మహబూబ్ నగర్ టూ టౌన్ పోలీస్**

**మహబూబ్నగర్ :** మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల నేపథ్యంలో శాంతి భద్రతలకు ఎలాంటి భంగం కలగకుండా ముందస్తు చర్యలలో భాగంగా మహబూబ్నగర్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించినట్లు టూ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ యజాజుద్దీన్ తెలిపారు. టూ టౌన్ పోలీస్ స్టేషన్కు రౌడీషీటర్లను పిలిపించి, ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు పాల్పడకుండా స్పష్టమైన సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ యజాజుద్దీన్ మాట్లాడుతూ, మున్సిపల్ ఎన్నికల ప్రక్రియలో రౌడీషీటర్లు గానీ, ఇతర వ్యక్తులు గానీ శాంతి భద్రతలకు భంగం కలిగించే చర్యలకు పాల్పడితే వారి మీద కఠిన చర్యలు తీసుకుంటామని, అవసరమైతే కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. అలాగే ప్రజల ప్రశాంతతకు విఘాతం కలిగించే ఎవరికైనా ఇదే విధమైన చట్టపరమైన చర్యలు అమలు చేయబడతాయని తెలిపారు. ముందస్తు భద్రతా చర్యలలో భాగంగా సంబంధిత రౌడీషీటర్ల నుంచి ప్రతి ఒక్కరి వద్ద నుంచి రూ.1,00,000 (లక్ష రూపాయలు) విలువైన బాండ్ను సంబంధిత అధికారుల ఎదుట బంధపత్రంగా తీసుకోవడం జరిగిందని ఇన్స్పెక్టర్ యజాజుద్దీన్ వెల్లడించారు. మహబూబ్నగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలు శాంతియుతంగా, సజావుగా నిర్వహించడమే పోలీసు శాఖ లక్ష్యమని, అందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని టూ టౌన్ ఇన్స్పెక్టర్ యజాజుద్దీన్ ప్రజలను కోరారు..

## కేసీఆర్‌కు నోటీసులు ఇవ్వడం అంటే..

**హైదరాబాద్ :** బీఆర్ఎస్వీ కార్యకర్తలు గురువారం నాడు ఓయూ లో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కు సిట్ నోటీసులు ఇవ్వడంపై మండిపడ్డారు. తెలంగాణ కోసం తన ప్రాణాలను సైతం లెక్క చేయని వ్యక్తి కేసీఆర్. అలాంటి వ్యక్తిని మీ రాజకీయ లబ్ధి కోసం, చిల్లర ప్రయోజనాల కోసం ఆయన వ్యక్తిత్వాన్ని ఆయన స్థాయిని పలుచన చేస్తాం అంటే మీ తరం కాదు.. ఆయన పేరు, ఆయన కీర్తి, ఆయన చేసిన అభివృద్ధి తెలంగాణ ప్రజల గుండెల్లో చెరగని ముద్రలా ఉంటదని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కడారి స్వామి యాదవ్, పడాల సతీష్, చటారి దశరత్, జంగయ్య, నాగారం ప్రశాంత్, మిథున్ ప్రసాద్, శ్రీకాంత్ ముదిరాజ్, నాగేందర్, అవినాష్,సాయి గౌడ్,బోయపల్లి నాగరాజు, మేడి పవన్, రాకేష్, తదితర విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్‌పై కేసులు నమోదు

**కోదాడ :** కోదాడ బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ పై పోలీసులు పలు సెక్షన్ లలో కేసు నమోదు చేసారు. సూర్యాపేట జిల్లా కోదాడలో దళిత యువకుడు కర్ల రాజేష్ లాకప్ డెత్ ఘటనపై ఈనెల 24న నిరసనకు మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. దాంతో, పోలీస్ యాక్ట్ అమలులో ఉందని బొల్లం మల్లయ్య యాదవ్ పై కోదాడ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసారు. ఈ నేపథ్యంలో బొల్లం బీఆర్ఎస్ కార్యకర్తలతో కలిసి ర్యాలీగా పోలీస్ స్టేషన్కు చేరుకున్నారు. అక్రమంగా నాయకులపై, కార్యకర్తలపై కేసులు నమోదు చేస్తున్నారంటూ బీఆర్ఎస్ శ్రేణులు ఆందోళనకు దిగారు.

## బైక్‌పై ప్రయాణించి ఏర్పాట్లను పరిశీలించిన మంత్రులు

**ధర్మపురి :** వనదేవతలు కొలువైన మేడారంలో సమ్మక్క-సారలమ్మ జాతర ఏర్పాట్లను పరిశీలించేందుకు మంత్రులు సరికొత్త పంథాను ఎంచుకున్నారు. కారు దిగి బైక్ ఎక్కారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్,మంత్రి పొంగులేటి శ్రీనివాస్ జిల్లా కలెక్టర్ లతో కలిసి స్వయంగా బైక్ నడుపుతూ గల్లీ గల్లీని చుట్టేశారు.

నిజాలను నిర్భయంగా స్వేచ్ఛగా ప్రచురిస్తున్న

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

దినపత్రిక కు శుభాకాంక్షలు

కృష్ణ H.W.O

చింతపల్లి

నిజాలను నిర్భయంగా స్వేచ్ఛగా ప్రచురిస్తున్న

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

దినపత్రిక కు శుభాకాంక్షలు

కృష్ణ H.W.O

చింతపల్లి

# భద్రతా నిబంధనల ఉల్లంఘనలపై హైడ్రా ఉక్కుపాదం

**హైదరాబాద్ :** హైదరాబాద్ నగరంలో అగ్నిమాపక భద్రతా నిబంధనల ఉల్లంఘనలపై హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ (హైడ్రా) ఉక్కుపాదం మోపింది. ఇటీవల నాంపల్లిలో జరిగిన ఘోర అగ్నిప్రమాదం నేపథ్యంలో తనిఖీలు ముమ్మరం చేసిన అధికారులు.. గురువారం జూబ్లీహిల్స్లోని ప్రముఖ వస్త్ర దుకాణం 'నీరూస్' తో పాటు నాంపల్లిలోని మరో ఫర్నిచర్ షోరూంను సీజ్ చేశారు. హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ నేతృత్వంలో హైడ్రా, జీహెచ్ఎంసీ, ఫైర్, విద్యుత్ శాఖల అధికారులు సంయుక్తంగా ఈ తనిఖీలు చేపట్టారు. జూబ్లీహిల్స్ రోడ్ నంబర్ 36లోని నీరూస్ షోరూంలో తనిఖీ చేయగా తీవ్రమైన ఉల్లంఘనలు బయటపడ్డాయి. మూడు సెల్లార్లు, నాలుగు అంతస్తులతో పాటు, అనుమతి లేకుండా ఏర్పాటు చేసిన రూఫ్ షెడ్లో కూడా భారీగా వస్త్రాలను నిల్వ ఉంచడాన్ని అధికారులు గుర్తించారు. ఫైర్ సేఫ్టీ ఎన్వోసీ లేకపోవడం, మంటలను ఆర్పే పరికరాలు సరిగా లేకపోవడంతో కమిషనర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. భవనం పై అంతస్తులను గోదాముగా, వస్త్రాల తయారీ కేంద్రంగా మార్చడంపై తీవ్ర అభ్యంతరం తెలిపారు. వెంటనే షోరూంను సీజ్ చేయాలని ఆదేశించారు. తరువాత అధికారులు నాంపల్లి స్టేషన్ రోడ్డులోని రహీమ్, మన్నన్ ఎస్టేట్స్ స్టాండర్డ్ ఫర్నిచర్ దుకాణాన్ని తనిఖీ చేశారు. ఇటీవల ఐదుగురి మృతికి కారణమైన ప్రమాదం జరిగిన రోడ్డులోనే ఉన్నప్పటికీ ఈ షోరూంలో ఎలాంటి భద్రతా చర్యలు తీసుకోకపోవడాన్ని కమిషనర్ తీవ్రంగా పరిగణించారు. ఆరు అంతస్తుల భవనంలో మెట్ల మార్గాన్ని కూడా మూసివేసి ఫర్నిచర్ నిల్వ ఉంచడం, కనీసం ఫైర్ ఎక్స్టింగ్విషర్లు కూడా లేకపోవడంతో ఈ షోరూంను కూడా సీజ్ చేయాలని ఆదేశించారు. ఈ రెండు షోరూంల వద్ద 'ఫైర్ అన్ సేఫ్' బోర్డులను ఏర్పాటు చేసి, హైడ్రా ఫెన్సింగ్ వేశారు. విద్యుత్ శాఖ అధికారులు వెంటనే విద్యుత్ సరఫరాను నిలిపివేశారు. నగరంలో ఎక్కడైనా ఫైర్ సేఫ్టీ నిబంధనలను ఉల్లంఘిస్తే, తమ దృష్టికి తీసుకురావాలని కమిషనర్ ఏవీ రంగనాథ్ ప్రజలను కోరారు. హైడ్రా కంట్రోల్ రూమ్ నంబర్ 9000113667 లేదా తన వాట్సాప్ నంబర్ 7207923085కు ఫొటోలు, వీడియోలతో సహా ఫిర్యాదు చేయవచ్చని సూచించారు.



# నిబంధనల ప్రకారం నామినేషన్ ప్రక్రియ

## జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్ :** ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలు తూచా తప్పకుండా పాటిస్తూ నామినేషన్ ప్రక్రియ పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఎన్నికల అధికారులను ఆదేశించారు. మున్సిపల్ ఎన్నికల ప్రక్రియలో భాగంగా కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయితో కలిసి పరిశీలించారు. కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ స్వీకరణ కేంద్రాలలో సదుపాయాలు పరిశీలించారు. నామినేషన్ పత్రాల స్వీకరణకు సంబంధించి పలు సూచనలు చేశారు. హెల్ప్ డెస్క్, పోలీస్ బందోబస్తు తదితర అంశాలను పరిశీలిస్తూ, సపోర్టింగ్ స్టాఫ్ వివరాలు ఆరా తీశారు. ఎలాంటి పొరపాట్లు జరగకుండా నామినేషన్ల ప్రక్రియను నిర్వహించాలని, నామినేషన్ దరఖాస్తు ఫారాలు తీసుకున్న వారి వివరాలను రిజిస్టర్ లో నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. ఆయా డివిజన్ స్థానాలకు దాఖలైన నామినేషన్ల వివరాలు అడిగి తెలుసుకున్నారు. నామినేషన్ వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి టీ పోల్ యాప్ లో అప్లోడ్ చేయాలని ఆదేశించారు. మున్సిపల్ ఎన్నికల్లో ఎలాంటి పొరపాట్లు లేకుండా పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించేం దుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. ఎన్నికల సిబ్బంది పనితీరును పర్యవేక్షించాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు.కమాండ్ కంట్రోల్ సెంటర్ పరిశీలన: కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పరిశీలించారు. నామినేషన్ కేంద్రాలు, హెల్ప్ డెస్క్, మున్సిపల్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు ద్వారా ఎన్నికల సిబ్బంది విధులను పర్యవేక్షించారు. కమాండ్ కంట్రోల్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, షిఫ్టుల వారీగా 24 గంటలు విధులు నిర్వహించాలని ఆదేశించారు. ముఖ్యమైన సమాచారాన్ని ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులకు తెలియజేయాలని అన్నారు.చొప్పదండి నామినేషన్ కేంద్రాల పరిశీలన:చొప్పదండి మున్సిపాలిటీ ఎన్నికల్లో భాగంగా చొప్పదండి మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పరిశీలించారు. హెల్ప్ డెస్క్ సిబ్బంది అభ్యర్థుల సందేహాలను నివృత్తి చేయాలని, ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలు స్పష్టంగా వివరించాలని తెలిపారు. చొప్పదండి వార్డు స్థానాలకు అప్పటివరకు దాఖలైన నామినేషన్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. పలు నామినేషన్ పత్రాలను పరిశీలించారు. దాఖలైన నామినేషన్లకు సంబంధించి జిల్లా కేంద్రానికి సకాలంలో రిపోర్టులు పంపించాలని అన్నారు. నామినేషన్ సెంటర్ వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని, విధుల్లో ఉన్న ప్రభుత్వ సిబ్బంది నామపత్రాలు దాఖలు చేసే విషయంలో అభ్యర్థులకు అవసరమైన సహకారం అందిం చాలని సూచించారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను తు.చ తప్పకుండా పాటిస్తూ, ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియను నిర్వహించాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి పక్కాగా అమలయ్యేలా చూడాలన్నారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎలాంటి సందేహాలు ఉన్నా, ఉన్నతాధికారులను సంప్రదించాలని సూచించారు. కలెక్టర్ వెంట చొప్పదండి మున్సిపల్ కమిషనర్ మనోహర్ ఉన్నారు.



# ఎన్నికల నియమావళి పక్కాగా అమలు చేయాలి

## కోరుట్ల,మెట్ పెల్లి నామినేషన్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థల) బి. రాజ గౌడ్

**కోరుట్ల :** ఎన్నికల నియమావళి పక్కాగా అమలు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థల) బి. రాజ గౌడ్ అన్నారు.కోరుట్ల,మెట్పల్లి మున్సిపాలిటీల్లో జరుగుతున్న నామినేషన్ల ప్రక్రియను జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థల) బి. రాజ గౌడ్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ సజావుగా, పారదర్శకంగా జరుగుతున్న నామినేషన్ ప్రక్రియను స్వయంగా పరిశీలించారు. నామినేషన్లు దాఖలు చేసేందుకు వచ్చిన అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. నామినేషన్ కేంద్రాల వద్ద అన్నిరకాల ఫామ్స్ అందుబాటులో ఉండేల చూసుకోవాలని ప్రతి నామినేషన్ కేంద్రం వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే ఎన్నికల నిబంధనలను ఖచ్చితంగా అమలు చేయాలని, శాంతియుత వాతావరణంలో నామినేషన్ల ప్రక్రియ సజావుగా జరిగేలా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల మున్సిపల్ కమిషనర్ రవీందర్, మెట్పల్లి మున్సిపల్ కమిషనర్ మోహన్,కోరుట్ల ఎమ్మార్వో కృష్ణ చైతన్య , రిటర్నింగ్ అధికారులు, ఎన్నికల సిబ్బంది, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# నామినేషన్ ప్రక్రియ పగడ్బంధీగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్**

**నామినేషన్ల కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్**

**జగిత్యాల :** నామినేషన్ ప్రక్రియ పగడ్బంధీ గా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అన్నారు.మున్సిపల్ ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో గురువారం జగిత్యాల మున్సిపల్ పరిధిలో ఎన్నికల నామినేషన్ కేంద్రాన్ని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పరిశీలించారు.ఈ సందర్భనీగా నామినేషన్ స్వీకరణకు చేసిన ఏర్పాట్లు గమనించి పలు సూచనలు చేశారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నామినేషన్ ప్రక్రియ సజావుగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఎలాంటి పొరపాట్లు జరగకుండా నామినేషన్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. నోటిఫికేషన్ ప్రక్రియలో భాగంగా నోటిస్ బోర్డుపై ప్రదర్శించిన విధానాన్ని పరిశీలించారు. నామినేషన్ స్వీకరణ సమయంలో ఆర్వో, ఏఆర్వో ల విధులను క్షుణ్ణంగా వివరించారు. అభ్యర్థులకు అవసరమైన సహకారం అందించాలని సూచించారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను తు.చ తప్పకుండా పాటిస్తూ, ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియను నిర్వహించాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి పక్కాగా అమలయ్యేలా చూడాలన్నారు.ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎలాంటి సందేహాలు ఉన్నా పై అధికారులను సంప్రదించాలని సూచించారు. అధికారులు అందరిని సమన్వయం చేసుకుంటూ తమ విధులు జాగ్రత్తగా నిర్వహించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో మధుసూదన్, డిపివో మదన్ మోహన్, మున్సిపల్ కమిషనర్ స్పందన, తహసీల్దార్ రాం మోహన్ రావు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,